ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 131, పేజీలు : 10+4 వెల : 8.00

ఎన్సీపికి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు 5లో

ఎంపి పదవికి బోరిస్ జాన్సన్ రాజీనామా

## పారదర్శక పాలనకు పెద్దపీట



ఓటు రాజకీయాలకు స్వస్తి చెప్పిన ప్రధాని

గావ్ బచావ్, బేటీ బచావ్ వంటి వినూత్న పథకాలతో ముందుకు

స్వచ్ఛభారత్‌లో 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం

కాళహస్తి బహిరంగ సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త:** భారత దేశంలో 9 సంవత్సరాల 'ఓట్ల రాజకీయాలకు ప్రధాని నరేంద్రమోడీ స్వస్తి పలికారని,పారదర్శక, జవాబుదారి, నిరుపేదల సంక్షేమ పాలనకు పెద్ద పీట వేసారని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. శనివారం పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద బహిరంగసభను రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి కోలా ఆనంద్ సారథ్యంలో ఏర్పాటు చేసారు.ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన 9 సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సాధించిన ప్రగతిని,అలాగే సంక్షేమ పథకాలను, వివరించారు. రాష్ట్రంలో సాగుతున్న పాలనకు సంబంధించి శివమెత్తారు. 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో సమాజ సంక్షేమానికి పెద్ద పీట వేసారని వివరించారు. ఓటు రాజకీయాలతో సమాజానికి మేలు జరగదని భావించిన నరేంద్రమోడీ ఆ విధానాలకు స్వస్తి చెప్పి జవాబుదారి పాలనకు శ్రీకారం చుట్టారని జెపి నడ్డా వివరించారు.

నిరుపేదల సేవ,సంక్షేమం,గావ్ బచావ్, గరీబిహఠావ్,బేటి బచావ్ బేటి పడావ్ లాంటి పథకాలతో అభివృద్ధి దిశగా అడుగులేసారన్నారు. పేదల పక్షపాతిగా నరేంద్రమోడీ పరిపాలన సాగిస్తున్నారని వివరించారు.2014నాటికి ముందు 59 గ్రామాల్లో ఫైబర్ నెట్ ఉంటే 9సంవత్సరాల పాలనలో 2లక్షల గ్రామాలకు అందించామన్నారు.నేడు 19వేల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసామన్నారు. అన్ని గ్రామాలకు రహదారి సదుపాయాల్ని 3.28లక్షల కిలోమీటర్లరోడ్లును వేసామన్నారు. 2.44 లక్షల గ్రామాలకు మహిళలకు బహిర్భూమి సదుపాయం ≫2

## కర్నూలు జిల్లాలో ఉర్దూ వర్సిటీ



కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులు తిరిగి స్వాధీనం

మైనార్టీకోసం ప్రత్యేక ఆర్థిక ఉప ప్రణాళిక: సిఎం జగన్

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వక్ఫ్‌బోర్డు ఆస్తులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తోంది.ప్రత్యేకంగా అమలులోకి తీసుకుని వస్తున్న సబ్‌ప్లాన్ ద్వారా మైనార్టీ సంక్షేమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు,నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యాచరణ సత్వరంజరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చర్యలు ముమ్మర చేయాలని ఆ పనులపై అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని విశ్వవిద్యాలయం నిర్మాణం పనులు జరగాలన్నారు. నాడు,నేడు తరహాలో ఈ పనులు చేపట్టాలన్నారు.

కర్నూలులో వక్ఫ్ ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతం చేసామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ తీసుకున్న నిర్ణయాలపై సమాచార, పౌరసంబంధాల శాఖ కీలక వివరాలు తెలిపింది. ఈ అంశంపై సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు.వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్య పరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.రాష్ట్రం వక్ఫ్ ఆస్తులను కాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహరించిందన్నారు. మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు. అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు. భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోం గార్డులను వాటి రక్షణ కోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.

ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. షాదీ ఖానాల నిర్వాహణను మైనార్టీశాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సిఎం జగన్మోహన రెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల ≫2

## ఆ నాలుగు కోట్ల మాటేమిటి?




అవినాష్‌పై ప్రశ్నల బాణాలు సంధించిన సిబిఐ

వివేకా హత్యకేసుపై ఏడుగంటలపాటు సాగిన విచారణ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం నాడు ఏడు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం ఇది రెండవసారి. అంతకు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా దుమ్మా కొట్టడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు సిద్దం అయ్యారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 31వ తేదీన ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం విదితమే.

కాగా అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డి రెండవసారి ఉదయం పది గంటలకు కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఇదే సమయంలో విచారణ నిర్వహించేందుకు సిద్దంగా వున్న ఐదుగురు సిబిఐ అధికారుల బృందం అవినాష్ రెడ్డిని విచారించింది. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డికి వచ్చిన ఫోన్ కాల్స్ గురించి సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారని సమాచారం.

దీంతో పాటు నాలుగు కోట్ల రూపాయల ఫండింగ్ గురించి, అప్రూవర్‌గా మారిన దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు వచ్చిన వార్తలపైనా సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని ప్రశ్నించినట్లు తెలిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు అవినాష్ రెడ్డిని సుధీర్ఘంగా విచారించిన సిబిఐ అధికారులు ఈ సందర్భంగా వీటితో పాటు మరిన్ని ప్రశ్నలు సంధించి నట్లు తెలిసింది. వివేకా హత్య నాడు జరిగిన ఘటనల గురించి ఆరా తీసినట్లు సమాచారం.



చించినాడ ఘటన

## బాధ్యులను వెంటనే కఠినంగా శిక్షించండి

సిఎం జగన్‌కు చంద్రబాబు లేఖ

**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ దళితుల భూముల్లో అక్రమమట్టి తవ్వకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి అసెంబ్లీ విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాసారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం ఈ లేఖను మీడియాకు విడుదల చేసింది.వైకాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిరసనలు తెలుపుతున్న దళి తులపై దాడి చేసి ≫2

## కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం!

పద్మావతి ఏరియాలో గదులకోసం ఒత్తిళ్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వాలి కదా"అనే చందంగా దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా తరలివచ్చే సామాన్యభక్తులకు సంతృప్తికరంగా సేవలందించే దిశగా స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాచరణ అమలుచేయిస్తున్నా కొందరు ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతినిత్యం తిరుమలలోని పద్మావతి విచారణ కార్యాలయం వద్ద ఈ ప్రైవేట్ పిఆర్‌ఒలు ఏకంగా వసతి కల్పనవిభాగంలో ఓఎస్‌డి అధికారి నుండి విధుల్లో ఉండే సూపరింటెండెంట్‌లు,క్రిందిస్థాయి ఉద్యోగులను కూడా శాసించే స్థాయికి ఎదిగారంటే వారి ఆగడాలు ఏమేరకు సాగుతున్నాయనేది అర్థమవుతుంది. కొందరు పిఆర్‌ఒలు అడిగిన గదులను పద్మావతిలో ఇవ్వకపోతే వారిస్థాయిలో నోటిదురుసుగా వ్యవహరిస్తుండటం కొసమెరుపు. ఇప్పటికే గత మూడుసంవత్సరాల కాలంలో తిరుమలలో దళారీవ్యవస్థను పూర్తిగా రూపుమాపే దిశగా ఇఒ ధర్మారెడ్డి కఠినంగా చర్యలు తీసుకున్నారు. పలు రకాలుగా భక్తులను నమ్మించి దర్శనాలు, వసతి సౌకర్యం పేరుతో చలామణి అవుతున్న వారికిచెక్‌పెట్టారు. ఏకంగా దళారులను కొండదించేశారంటే అందులో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, బోర్డు సభ్యుల వద్ద పిఆర్‌ఒల పేరుతో చలామణి అవుతున్న వ్యక్తుల ఆగడాలు మితిమీరాయి. ఒకటేమిటి గదులకోసం సిఫార్సులు తీసుకు ≫2

జనసేన వారాహియాత్ర పోస్టర్ విడుదల 6లో

ఎమ్మెల్యేలు ఆనం, మేకపాటి, కోటంరెడ్డి

## త్వరలో టిడిపిలోకి

వైఎస్సార్సీ కంచుకోటకు బీటలు?

**నెల్లూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైఎస్సార్సీ బహిష్కృత ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి త్వరలో మాకుమ్మడిగా టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు మాజీమంత్రి, శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి బహిరంగంగా ప్రకటించారు. తనతో పాటు ఉదయగిరి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. దీంతో నెల్లూరు రాజకీయం రసవత్తరంగా మారింది. నేతల్లో కలకలం రేగింది. సుమారు 4నెలల నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు తెరచాటు ప్రయత్నాలు చేశారు. టిడిపి నేతలతో చర్చల అనంతరం ఆ పార్టీలోకి వెళ్లేందుకు మూకుమ్మడిగా సిద్ధమయ్యారు. రెండు రోజుల క్రితం మాజీమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. గంటసేపు ఏకాంతంగా చర్చించారు. నెల్లూరు జిల్లా రాజకీయంతోపాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.

రాజకీయ భవిష్యత్తుపై చంద్రబాబు గట్టి హామీ ఇవ్వడంతో ముగ్గురు ఎమ్మెల్యేలు టిడిపిలోకి వెళ్లేందుకు మార్గం సుగమమైంది. మాజీ మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. అనంతరం ఆనం రామనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు. నేతల బేటీ అనంతరం నేతలందరూ కలిసి టిడిపి కార్యాలయానికి చేరుకోవడం విశేషం. త్వరలో టిడిపిలో ముగ్గురు ఎమ్మెల్యేలు చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ ముగ్గురు శాసనసభ్యులకు రాబోయే రోజుల్లో మంచి రాజకీయ భవిష్యత్తు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు మూక్కుమ్మడిగా లోకేష్ పాదయాత్ర సమయంలో టిడిపి కండువా కప్పుకునేందుకు ముందుకు వచ్చారు. ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కడపజిల్లా బద్వేల్ పర్యటనలో ఉన్న నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఒకేరోజు ఈ సంఘటనలు చోటుచేసుకోవడంతో ≫2



సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్
ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి
వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.
*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.
**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శనివారం శ్రీకాళహస్తి ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

# పారదర్శక పాలనకు పెద్దపీట

≫ కల్పించామన్నారు.

**కరోనా కష్టకాలంలో మహిళలకు అండగా . . .**

కరోనా కష్ట కాలంలో ప్రపంచ దేశాలు వణికిపోగా భారత దేశ ప్రధాని ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. మహిళలను ఆదుకొనుకుకు కుటుంబాలను రక్షించుటకు 20కోట్ల మంది మహిళలకు మూడు నెలల పాటు రూ.500లు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినారన్నారు. మహిళలతోనే కుటుంబాల అభివృద్ధి అని గుర్తించిన ప్రధాని 84.49కోట్ల మంది మహిళా ఖాతాల్లో రూ.22లక్షల కోట్లు సొమ్ములు సరాసరి జమచేస్తున్నామని నడ్డా వివరించారు. గతంలో భారత దేశంలోని 3.5కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లుండగా 9లక్షల ఇళ్లకు అందించామన్నారు. స్వచ్ఛభారత్‌లో 11కోట్ల మరుగుదొడ్లు నిర్మించామన్నారు. ప్రధాని కిసాన్ పథకంలో 11.78కోట్ల మంది రైతులకు ఆరునెలలకు క్రమం తప్పకుండా రూ.2వేలు అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 47లక్షల మందికి మంజూరు చేసామని వివరించారు. ఇక ఆర్థికాభివృద్ధి గణనీయంగా పెరిగిందన్నారు. ఒకప్పుడు 10స్థానంలో ఉన్న మన దేశం నేడు 5వస్థానానికి వచ్చి ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచామని వివరించారు. నేడు వృద్ధి రేటు 7.5శాతంగా ఉందన్నారు.

**రాజధాని లేని ఆంధ్ర రాష్ట్రం:**

భారత దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా సమృద్ధిగా నిధులుమంజూరు చేస్తున్నామని వివరించారు. కానీ రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా మారింది. విశాఖ అభివృద్ధికి రూ.10500కోట్లు మంజూరు చేసామన్నారు. విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.450కోట్లు,పోర్టు అభివృద్ధికి 150కోట్లు మంజూరు చేసామన్నారు. నరేంద్రమోదీ శంకుస్థాపనలు చేసారన్నారు. విశాఖ కారిడార్‌కు రూ.3750కోట్లు మంజూరు చేసామన్నారు. రోడ్ల అభివృద్ధికి సంబంధించి 70ప్రాజెక్టులు 2014కిలోమీటర్ల రోడ్లు రూ.33,500 కోట్లు లాజిస్టిక్ పార్కులకు రూ.1750కోట్లు మంజూరు చేసామన్నారు. జాతీయ రహదారులు గతంలో 4123కిలోమీటర్లుంటే నేడు 8744కిలో మీటర్లకు పెంచామన్నారు. విభజన రాష్ట్రం అభివృద్ధికి విభజన సమయంలో ఇచ్చిన భరోసా మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు, హామీలు అమలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అరాచక పాలనతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని వివరించారు. అమరావతి రాజధానికి ప్రధాని కట్టుబడి ఉన్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు మచ్చుకు అయినా లేదన్నారు. నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని దుస్థితి చోటు చేసుకుందని జెపి నడ్డా ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్య మంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, జాతీయ కార్యదర్శులు పురంధేశ్వరి, సునీల్‌దేవదర్, సత్యకుమార్, జివిఎల్ నరసింహారావు, సుజనాచౌదరి, సిఎం రమేష్, టిజి వెంకటేష్, విష్ణువర్ధన్, వెంకట రమణ,సోమూ వీర్రాజు పాల్గొని ప్రసంగించారు. మీడియాప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసాయి.

# కర్నూలు జిల్లాలో ఉర్దూ వర్సిటీ

≫న్నారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలంతో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు. ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.వాక్ఫ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అందజేయాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించిన అర్హులను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్థాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. విజయవాడలో ఇటీవలే క్రిస్టియన్ పాస్టర్లకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు,ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం,ఇతరఅంశాలపై మైనార్టీలకు సీఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు. ఆ మేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాలన్నారు.మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశాన వాటికలు లేకపోవడమన్నారు.మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు,మౌజమ్‌లు,పాస్టర్లకు నెలలో గౌరవ వేతనాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు సమాచారం అందిస్తున్నార న్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపిన సమాచారానికి సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.రూ.75కోట్లతో ఐదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలు ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల న్నారు. మైనార్టీ శాఖలో పెండింగ్ సమస్యలన్నీ పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు.మైనార్టీ యువకుల్లో,విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.వారిలోని నిపుణతను గుర్తించడం జరుగుతుందన్నారు..ఆ రంగంలో వారు మరింతగా రాణించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. వైద్యం.సంక్షేమంలో మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.మైనార్టీలకు స్థానిక సంస్థల్లోను, నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.ప్రభుత్వ ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా సమకూరతాయని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు.ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు.

# కఠినంగా శిక్షించండి

≫గాయపరిచారని ఆరోపించారు. దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిఎం జగన్‌కు రాసిన లేఖలో చంద్రబాబు డిమాండ్ చేసారు. యలమంచిలి మండలం చించినాడ గ్రామానికి చెందిన దళితులు ఏనుగువాని లంక గ్రామంలో వారికి కేటాయించిన అసైన్డ్ భూముల్లో 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని చంద్రబాబు తన లేఖలో సిఎం జగన్‌కు గుర్తు చేసారు. వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్‌రాజు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ తమ అనుచరుల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా దళితుల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ తవ్వకాలను నిరసిస్తూ ఈ నెల 6వ తేదిన చించినాడ దళితులు నిరసనలకు దిగితే పోలీసులు వారిపై లాఠీ చార్జి చేసారని మండిపడ్డారు.తీవ్ర గాయాలైన వారిని పోలీసులు సమీపంలోని పాలకొల్లు ఆసుపత్రికి తరించకుండా, 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారని విమరి ్శంచారు.ఈ ఘటనలో నిందితులను రక్షించడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పోలీసులు అధికార పార్టీ గూండాల్లో ప్రవర్తిస్తున్న తీరు విస్మయం కలిగిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.చించినాడ దళితులకు న్యాయం చేయాలని సీఎం జగన్‌ను కోరారు.పోలీసులు దళితులపై చేస్తున్న దౌర్జన్యకాండను నియంత్రించాలని కోరారు.



శనివారం భోపాల్‌లో బిజెపి సీనియర్ నేత ఉమాభారతి ఆశీస్సులందుకొంటున్న మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్

# మాజీ మంత్రి కొలసు పార్థసారధికి తీవ్ర అస్వస్థత



**విజయవాడ,జూన్10, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, పెనమలూరు వైఎస్సార్సీ ఎంఎల్‌ఏ కొలుసు పార్థసారధి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నేడు ఇంట్లోనే కుటుంబసభ్యులతో ఉండగా పార్థసారధి ఉన్నట్లుండి అస్వస్థతకు గురయ్యారు. చెమటలు పడుతున్న స్థితిలో కుప్పకూలే స్థితిలో ఆయనను కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే అశోక్‌నగర్ లోని టాప్ స్టార్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే పార్థసారధి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే ఆయన హృద్రోగానికి గురైనట్లు గుర్తించారు. ఆయనకు హుటాహుటిన యాంజియోగ్రామ్ చేసి స్టంట్ వేసారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని టాప్ స్టార్ వైద్యులు తెలిపారు. పార్థసారధి ఇంకా ఐసియూలో ఉన్నారు. ఆయన ఆరోగ్యపరిస్థితిపై సిఎం జగన్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, తాజా పరిస్థితి గురించి తెలుసుకున్నట్లు సమాచారం.

పార్థసారధి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకుని, రాష్ట్రమంత్రులు, ఎమ్మె ల్యేలు, వైఎస్సార్సీ కార్యకర్తలు పార్థసారధిని చూసేందుకు టాప్‌స్టార్ ఆస్పత్రికి తరలివస్తున్నారు. అయితే ఎవ్వరిని ఆస్పత్రి వర్గాలు ఆయన వద్దకు అనుమతించక పోవడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి వెళ్లిపోతున్నారు.

# తీవ్ర రూపం దాల్చుతున్న బిపర్జోయ్ తుపాన్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** బిపర్జోయ్ తుపాను మరింత తీవ్ర రూపం దాల్చుతోందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మరో 12 గంటల్లో ఈ తుపాను మరింత బలపడి ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతుందని తెలిపింది. ప్రస్తుతం బిపర్జోయ్ తుపాను గోవాకు పశ్చిమాన 690 కిలోమీటర్లు, ముంబైకి పశ్చిమ నైరుతి దిశలో 640 కిలోమీటర్లు, పోర్‌బందర్‌కు నైరుతి దిశలో 640 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ ఉపాను కారణంగా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో కర్నాటక, గోవా మహారాష్ట్ర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మరికొన్ని గంటల్లో బిపర్జోయ్ తుపాను తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో కేరళ, కర్నాటక, లక్షద్వీప్, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర సహా తర ప్రాంతాలోలన తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకావం ఉందని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కేరళలోని తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, కోజికోడ్, కన్నూల్‌జిల్లాలకు ఎల్లో అలెర్ట్ సాజీ చేసింది.

# త్వరలో టిడిపిలోకి

≫ జిల్లాలోని రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగించింది. మరో 8 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఏకకాలంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం రాబోయే ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఈ ప్రభావం ఆయా పార్టీల్లో చూపనుంది. వైసిపికి గట్టి ఎదురుదెబ్బేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.. అదే క్రమంలో టిడిపికి గట్టి అభ్యర్థులు చిక్కడం పార్టీ బలోపేతానికి ఉపయోగంగా ఉంటుందని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు.ఈ నెల 13నుంచి జిల్లాలో లోకేష్ పాదయాత్ర జరగనున్నది. ఇందుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:10/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 287294
2nd Prize Rs.7000/- 40984
3rd Prize Rs.3500/-
01570 07864 15242 19742 73148
73887 76805 78003 79556 87622
4th Prize Rs.200/-
0129 0838 1535 1775 4615 5000 6328
7332 8097 9145
5th Prize Rs.100/-
0671 1485 1633 1729 2006 5627 6716
8211 8782 9685
6th Prize Rs.50/-
0019 1514 2968 4408 6065 7429 9002
0400 1871 3007 4494 6143 7492 9035
0517 2065 3144 4519 6289 7552 9263
0793 2120 3149 4605 6336 7601 9272
0811 2236 3193 4751 6473 7760 9312
0881 2237 3214 4853 6592 7853 9608
0895 2248 3367 5076 6607 8002 9629
1018 2279 3411 5183 6610 8121 9655
1025 2292 3487 5239 6686 8413 9730
1034 2357 3708 5322 6780 8470 9823
1216 2409 3761 5352 6878 8611
1280 2473 3895 5384 6891 8624
1341 2585 4002 5407 6928 8637
1382 2691 4154 5431 7143 8786
1486 2936 4156 5646 7343 8869

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 712685
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
12107 20888 24456 30111 49739
73110 74372 91996 92322 94747
4th Prize Rs.200/-
0860 0928 0949 1521 1960 3003 4739
5758 6765 8038
5th Prize Rs.100/-
0232 0430 2272 3025 5072 5484 5816
6941 8018 8589
6th Prize Rs.50/-
0039 1515 2540 4374 5905 7891 9292
0205 1526 2641 4517 6309 7932 9294
0209 1544 2660 4559 6408 7984 9317
0227 1583 3016 4621 6473 8003 9502
0329 1678 3352 4643 6709 8085 9531
0465 1742 3455 4664 6733 8094 9689
0502 1826 3520 4686 6847 8120 9762
0526 1865 3523 4738 6849 8370 9787
0665 1937 3543 4791 7048 8398 9910
0712 2102 3563 4968 7141 8399 9940
0815 2142 3645 5204 7178 8782
0906 2217 3799 5270 7371 8848
0951 2391 3908 5315 7406 8867
1073 2429 4038 5658 7634 8996
1275 2503 4246 5799 7862 9147

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:10/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 676839
2nd Prize Rs.7000/- 81767
3rd Prize Rs.3500/-
02767 07472 12506 17209 23335
54802 69203 78318 83812 84920
4th Prize Rs.200/-
1624 2083 2484 2616 3359 4748 5022
5504 7512 8224
5th Prize Rs.100/-
0777 0969 2424 2534 3854 4017 4262
4640 6804 9432
6th Prize Rs.50/-
0010 1716 3333 5178 7251 8173 8933
0058 1717 3353 5188 7258 8327 8968
0162 1902 3435 5211 7282 8333 9165
0184 1907 3542 5823 7324 8352 9285
0338 1912 3668 6094 7334 8454 9536
0581 2104 3861 6252 7408 8505 9569
1016 2166 4042 6371 7525 8542 9578
1130 2185 4265 6392 7660 8551 9601
1149 2322 4388 6482 7758 8590 9855
1342 2367 4397 6612 7766 8598 9949
1349 2372 4478 6751 7958 8606
1410 2491 4523 6772 8020 8619
1440 2703 4668 6961 8037 8668
1528 2727 5008 7110 8067 8855
1681 3080 5099 7130 8090 8914

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 875158
2nd Prize Rs.7000/- 13206
3rd Prize Rs.3500/-
01988 07356 10753 27107 41360
74129 79826 81540 81750 88704
4th Prize Rs.200/-
1439 1799 2433 4378 4757 5900 6124
7571 8487 8931
5th Prize Rs.100/-
1177 1642 2349 3458 4386 4952 5415
6400 7771 9337
6th Prize Rs.50/-
0022 1104 2580 4833 6420 7787 9176
0211 1144 2700 4874 6549 7912 9217
0230 1203 3073 4950 6769 7946 9379
0384 1343 3103 4994 6773 8032 9401
0394 1632 3115 5053 6783 8127 9475
0395 1882 3328 5499 6800 8200 9775
0409 1920 3410 5521 6820 8268 9810
0413 1927 3500 5593 6881 8376 9816
0427 1994 3745 5674 6911 8558 9872
0720 2004 3901 5721 6927 8674 9883
0897 2239 3933 5730 7002 8738
0989 2284 4586 5821 7100 8783
1006 2372 4712 6234 7253 8952
1011 2448 4809 6260 7431 8982
1097 2543 4814 6301 7557 9159

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:10/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 356441
2nd Prize Rs.7000/- 41874
3rd Prize Rs.3500/-
25002 49253 62054 63418 75057
76361 79333 83604 87994 93781
4th Prize Rs.200/-
1854 3582 3960 4579 5770 6588 7263
7779 8764 8832
5th Prize Rs.100/-
1560 1724 1878 3023 3767 4346 5361
5444 5579 6359
6th Prize Rs.50/-
0090 1475 2496 3595 5953 7056 9056
0264 1484 2499 3689 5960 7118 9074
0281 1564 2515 3708 6073 7186 9079
0350 1770 2630 3755 6170 7489 9208
0465 1782 2660 3791 6326 7543 9494
0624 1839 2939 4263 6385 7574 9556
0648 1961 3090 4651 6468 7808 9809
0722 2102 3146 4660 6539 7854 9852
0914 2133 3164 4865 6591 7855 9885
0971 2161 3184 4913 6593 7895 9999
1031 2219 3199 4944 6662 7995
1274 2275 3204 5067 6730 8107
1300 2281 3232 5190 6894 8508
1389 2475 3291 5826 6959 8539
1400 2488 3493 5831 7025 9009

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 928972
2nd Prize Rs.7000/- 15671
3rd Prize Rs.3500/-
07036 27248 44638 73171 78869
83312 85712 86932 87562 90666
4th Prize Rs.200/-
0389 0479 0568 3076 3709 3964 4288
5960 7051 7067
5th Prize Rs.100/-
1481 2201 3808 5018 6866 7513 8402
8741 9188 9563
6th Prize Rs.50/-
0181 1373 2947 4235 5709 7664 9342
0243 1410 3026 4287 5737 7821 9438
0271 1578 3044 4494 5879 8118 9490
0377 1590 3093 4662 5994 8179 9518
0408 1653 3211 4735 6130 8223 9668
0451 2076 3389 4816 6205 8336 9717
0698 2116 3464 4854 6541 8380 9819
0837 2261 3468 4861 6631 8594 9845
0879 2307 3634 4881 6697 8813 9878
0903 2442 3785 4889 6775 8843 9907
0935 2469 3819 4965 6937 8933
0998 2604 3914 4981 7016 8939
1080 2790 3926 4997 7215 8940
1096 2807 4000 5424 7523 9318
1344 2862 4015 5425 7578 9328

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:10/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 831498
2nd Prize Rs.7000/- 53661
3rd Prize Rs.3500/-
08506 29743 31235 47939 62006
64357 68170 81246 94766 96003
4th Prize Rs.200/-
0093 2110 3182 4345 4913 5187 5522
7017 7389 9839
5th Prize Rs.100/-
2442 2456 2583 2727 5005 5493 7553
8911 9094 9874
6th Prize Rs.50/-
0104 1565 3441 4778 6218 7809 9201
0134 1589 3467 4846 6267 7923 9358
0188 2056 3510 4855 6304 8000 9471
0428 2106 3646 4981 6477 8147 9518
0517 2126 3713 5016 6556 8180 9541
0558 2387 3744 5037 6620 8265 9779
0860 2396 3831 5072 6983 8559 9785
0903 2530 3869 5109 7016 8586 9787
0909 2678 4152 5281 7029 8628 9804
0952 2887 4187 5689 7132 8727 9945
1051 2969 4311 5781 7208 8769
1129 3153 4478 5794 7232 8801
1179 3380 4480 5876 7320 8944
1198 3434 4669 5898 7395 8993
1263 3440 4719 5943 7772 9023

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 846610
2nd Prize Rs.7000/- 44980
3rd Prize Rs.3500/-
10729 18241 23437 23795 31175
36156 59312 67303 85570 92539
4th Prize Rs.200/-
0546 1562 1771 3329 3835 5331 5884
5945 7161 7480
5th Prize Rs.100/-
0137 1321 1911 2030 2155 4279 4634
5955 8147 9409
6th Prize Rs.50/-
0154 1610 3305 4771 6237 8069 9262
0155 1743 3428 4951 6386 8102 9286
0242 1839 3446 4967 6388 8173 9466
0379 2243 3601 5202 6397 8194 9561
0484 2380 3679 5618 6561 8227 9653
0579 2513 3833 5799 6656 8236 9824
0669 2576 3938 5853 6664 8277 9935
0704 2715 3943 5996 6800 8283 9948
0791 2754 4134 6053 6816 8357 9958
0883 2851 4236 6060 6914 8675 9999
1097 2881 4297 6061 7082 8767
1181 2911 4397 6070 7272 8768
1186 2953 4565 6078 7338 8886
1214 3008 4568 6169 7807 8948
1479 3285 4629 6173 7975 9052

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:10/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 637692
2nd Prize Rs.7000/- 27669
3rd Prize Rs.3500/-
15692 18359 22491 23769 41940
47405 51820 56482 59877 76638
4th Prize Rs.200/-
1093 1429 2091 2205 3708 5534 6097
8270 8322 8906
5th Prize Rs.100/-
1702 1741 2498 2518 2651 3950 4184
5630 5728 8124
6th Prize Rs.50/-
0220 1400 2765 4109 5200 6789 9061
0431 1402 2768 4140 5627 7019 9259
0542 1424 2867 4166 5701 7079 9262
0700 1427 2920 4226 5754 7180 9343
0715 1531 2947 4228 5832 7258 9364
0719 1616 3284 4280 5842 7617 9497
0853 1683 3337 4281 5851 7716 9548
0902 1784 3341 4425 5852 7767 9643
0959 2021 3434 4541 5972 7886 9766
0977 2291 3609 4596 6054 7977 9791
1117 2320 3654 4685 6139 8328
1144 2428 3813 4737 6207 8710
1230 2607 4030 5054 6284 8816
1261 2638 4047 5117 6424 8938
1301 2745 4102 5138 6702 8953

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 962129
2nd Prize Rs.7000/- 84425
3rd Prize Rs.3500/-
10062 13085 13662 24604 31824
33848 54752 60620 65360 74767
4th Prize Rs.200/-
0162 0367 0543 1100 1356 1369 2690
8868 9025 9241
5th Prize Rs.100/-
1189 1575 1871 2094 5468 5712 7130
8033 8779 9470
6th Prize Rs.50/-
0009 2105 3612 5049 5999 7692 8968
0066 2199 3660 5058 6022 7905 8996
0227 2271 3671 5272 6140 8003 9044
0388 2297 3692 5296 6312 8046 9063
0495 2359 3828 5330 6538 8080 9183
0613 2444 3952 5440 6548 8159 9226
0669 2461 3995 5453 6947 8166 9359
0743 2465 4007 5574 6962 8175 9532
0765 2549 4343 5638 7104 8188 9553
0980 3196 4466 5726 7208 8212 9669
1302 3328 4624 5735 7225 8305
1403 3374 4645 5787 7264 8494
1642 3459 4740 5883 7346 8693
2063 3479 4958 5896 7398 8742
2082 3595 4986 5981 7587 8899

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:10/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 929959
2nd Prize Rs.7000/- 42163
3rd Prize Rs.3500/-
18503 29281 31446 42597 53130
64172 64908 75639 86934 97718
4th Prize Rs.200/-
1036 1326 1811 3731 4444 6646 6864
7652 9170 9777
5th Prize Rs.100/-
0292 2083 2096 2784 4543 7070 7706
8116 9589 9978
6th Prize Rs.50/-
0086 1286 2475 3887 5448 7709 9079
0147 1355 2530 3913 5612 7787 9108
0162 1459 2634 4036 5658 7867 9231
0235 1475 2642 4101 5804 7992 9261
0445 1481 2847 4249 6052 8033 9277
0450 1495 2881 4366 6461 8205 9335
0475 1711 3015 4456 6755 8291 9560
0498 1877 3069 4513 6853 8296 9850
0530 2001 3106 4709 6875 8440 9975
0714 2074 3168 4718 6895 8454 9996
0856 2078 3264 4905 7062 8570
0877 2176 3497 5011 7438 8609
0979 2281 3737 5244 7498 8622
1008 2337 3757 5392 7606 8735
1054 2454 3818 5447 7653 8952

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417903
2nd Prize Rs.7000/- 41410
3rd Prize Rs.3500/-
17414 28506 39859 41859 52963
63580 74446 85166 85812 96368
4th Prize Rs.200/-
0948 1017 2206 2795 4386 4626 6023
9051 9188 9856
5th Prize Rs.100/-
1056 2609 3003 3832 5603 6341 6525
6918 8550 9339
6th Prize Rs.50/-
0078 1169 2957 4022 5257 7443 9307
0094 1287 3046 4171 5267 7471 9318
0129 1343 3142 4296 5407 7540 9320
0143 1414 3156 4477 5634 7609 9418
0161 1481 3323 4478 5722 7811 9491
0166 1655 3393 4623 5946 7879 9522
0186 1716 3586 4640 6683 7962 9557
0267 1782 3712 4691 6861 8095 9643
0290 1914 3785 4802 6935 8180 9685
0335 1941 3789 4850 7068 8593 9747
0620 2483 3830 4886 7239 8864
0667 2552 3862 4952 7307 8974
0697 2690 3963 5027 7342 9137
0730 2927 3969 5060 7348 9186
0895 2952 4014 5067 7430 9284

# కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం!

≫ వచ్చి కోరిన గది తీసుకోవడంలో వారికివారే సిద్ధహస్తులు. కొందరు ఉద్యోగులు కూడా విధుల్లో ఉన్న సమయంలో వీరికి నయానాభయానా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా కొండపై ప్రైవేట్ పిఆర్‌ఒలకు ఎలాంటి గుర్తింపుకార్డులుగానీ, అధికారిక గుర్తింపు లేదు. రెండురోజుల క్రిందట అధికారపార్టీకి చెందిన ఓ ఎంపి వద్ద పిఆర్‌ఒ పేరుతో చలామణి అవుతున్న వ్యక్తి పద్మావతి విచారణ కార్యాలయం వద్దకు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న ఉద్యోగులను తనదైన శైలిలో మాట్లాడి తనకు కావలసిన అతిధి గృహంలో గదినికేటాయించుకున్నాడు. తిరుమలలో వసతి కోసం వస్తున్న భక్తులు చాలావరకు తమతమ స్థాయిలో కేంద్ర,రాష్ట్రమంత్రులతో బాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏకంగా ముఖ్యమంత్రుల పేషీల్లో పనిచేసే అధికారుల నుండి సిఫార్సు లేఖలు తీసుకువచ్చినా ఇక్కడ చెల్లుబాటు కాదంటే ఆశ్చర్యంలేదు. అలాంటిది ఈ ప్రైవేట్ పిఆర్‌ఒలు దగ్గరుండి మరీ తమపని చేసుకెళతారు. ప్రస్తుతం వేసవిసెలవులు తాకిడితో ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 40వేలమంది వరకు సామాన్యభక్తులు ఉండటం విశేషం. వీరంతా గదులు దొరక్క అవస్థలు వర్ణనాతీతం. తిరుమలలో మొత్తం 7,300 వరకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో సుమారుగా 700వరకు గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్‌ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజు వారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తారు. ఇక మిగిలిన గదులు రోజు తిరుమలకు వచ్చిన భక్తుల్లో పాలకమండలి పెద్దల సిఫార్సు లేఖలకు తొలిప్రాధాన్యతనివ్వాల్సి వస్తోందనే వ్యాఖ్యలు వినిపిస్తుంటాయి. ఆతరువాత కేంద్ర,రాష్ట్ర మంత్రులతో బాటు ఇతర ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలకు రెండవ ప్రాధాన్యతగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలకు చెందినమంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల లేఖలు కూడా గదుల కోసం తీసుకువస్తుంటారు. అవసరాన్ని బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. అయితే తిరుమలలో ప్రైవేట్ పిఆర్‌ఒల పెత్తనం మాత్రం ఎక్కువైందని కొందరు టిటిడి ఉద్యోగులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరీ వీరందరికీ గుర్తింపు కార్డులు లేకపోయినా ఎలా అనుమతి నిస్తున్నారనేది ఆశ్చర్యమే.

రోజువారీగా భక్తులకు వసతి కల్పనలో సిఫార్సు లేఖలు ఒక్కొక్కరు పదుల సంఖ్యలో పంపుతుండటంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారిందనేది తెలుస్తోంది.తిరుమలలో ఉన్న గదులు కేటాయింపుకు 40వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉందనేది అధికారుల సమాచారం. ఆపై తిరుమలకు వస్తే యాత్రికుల వసతి సముదాయాలు పిఏసి 1,పిఏసి 2,పిఏసి 3 లలో విశాలమైన హాళ్ళు, లాకర్లు ,మరుగుదోడ్ల సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు భక్తులకు వసతి పొందే వీలుంది.

# తెలంగాణలో నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా రద్దు కావడంతో .. నేడు (ఆదివారం) జరిగే పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పకడ్బందీ చర్యలు చేపట్టింది. పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించనుంది.

పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్లను జిల్లా అథారిటీగా, అడిషనల్ కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారు. గతంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాల కంటే ఈసారి తగ్గించారు. గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 1019 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ సారి 994 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తున్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధికారులు తెలిపారు. మొత్తం 503 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అక్టోబర్‌లో జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 2,86,051 మంది హాజరయ్యారు. నేడు(ఆదివారం) జరిగే ప్రిలిమినరీ పరీక్షకు 3,80,081 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో శనివారం రాత్రి 7 గంటల వరకు 3,00,836 మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తెలిపింది. దరఖాస్తు చేసుకున్న వారిలో 79.15 శాతం మంది తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుందని చెప్పారు.

పరీక్ష నేడు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించనున్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదు. అభ్యర్థులు తమ ఐడెంటీ కోసం.. ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాల్సి ఉంటుంది.

## వారం - వర్జ్యం

11-6-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
అష్టమి మ.03-29; పూర్వాభాద్ర సా.06-05
వర్జ్యం తె.03-10 ల 04-40
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** సామాన్య ధన లాభం. శ్రమ అధికం. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** స్త్రీల వల్ల ఖర్చులధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**సింహం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** వ్యవసాయదారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆలోచనలు ఫలిస్తాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ వేడుకలు



శనివారం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న పాలకమండలి చైర్మన్, ఇఓ తదితరులు

## పవిత్ర సారె, శాకముల సమర్పణకు భక్తులకు ఆహ్వానాలు

## జులై 1 నుండి 3వరకు శాకాంబరిగా కనకదుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూన్ 10, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఈ నెల 19 నుండి జులై 17వ తేదీవరకు ఆషాఢ మాసం సందర్భంగా జులై 1 నుండి 3 వరకు శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆ క్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, వైదిక కమిటీ, స్థానాచార్యులు, ఆలయ అధికారులు మరియు ఈవో'లు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ పాలక మండలి చైర్మన్, ఈవో'లు మాట్లాడుతూ శాఖాంబరి ఉత్సవాలకు రైతులు, దాతలు ముందుకు వచ్చి శాఖములను అందించవలసినదిగా పిలుపునిచ్చారు. అలాగే ఆషాడమాసం అమ్మవారికి పవ్రిత సారె సమర్పణలో పలు భక్త బృందాలు పాల్గొంటాయని, అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల కమిటీవారు గత సంవత్సరానికి లాగానే జులై 2న బ్రాహ్మణవీధి జమ్మిదొడ్డి నుండి సుమారు 5000 మందితో ఊరేగింపుగా బయలుదేరి ఆలయానికి చేరుకొని బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అలాగే ఉమ్మడి దేవాలయాల ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించవలసినదిగా కమిటీ వారు ఆహ్వానించిన మేరకు జులై 14న ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ చేయనున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మాట్లాడుతూ ఆషాడమాసం వారాహి నవరాత్రోత్సవ మాసంగా పిలువబడుతుందని, అమ్మవారు ఉగ్ర సరూపం కావున అమ్మవారికి ఇష్టపూర్వకమైన పసుపు కుంకుమ సారె, చలువ పదార్ధమైన చలిమిడి సమర్పించుకోవాలని, పూర్వ దేవాసుర సంగ్రామం ఏర్పడి, అసురుల ఆగడాలు పెచ్చుమీరి భూమి మీద క్షయము ఏర్పడి, దేవతలు పోరు సల్పలేక అమ్మవారిని ప్రార్ధించగా శాఖములే అంబరములుగా అలంకృతురాలై అమ్మవారు క్షయమును దరి రాకుండా కాపాడిందని, అమ్మవారికి శాకాంబరములు సమర్పించడం ద్వారా అక్షయ పాడి పంటలతో రైతులు, ప్రజలు సుఖశాంతులతో వర్ధిలుతారన్నారు.

జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ళ భ్రమరాంబ, ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బది ఐవిఎస్ బద్రీనాద్ బాబు, యువిఎస్ మురళీధర శాస్త్రి, మార్తి యఙ్ఞనారాయణ శర్మ, రఘునాద్ శర్మ'లు పాల్గొన్నారు. ఆలయ పర్యవేక్షణలో భాగంగా ఆలయ చైర్మన్ చెప్పులు, లగేజి స్టాండ్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకటరమణ రాగా, ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య పాల్గొన్నారు.



పోలవరం ప్రాజెక్టుకు వెళ్లకుండా దేవినేని ఉమాను అడ్డుకున్న పోలీసులు

# పోలవరం వెళ్తుండగా దేవినేని అరెస్టు

## పలువురు టిడిపి మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులు

**పోలవరం, జూన్ 10, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో కొన్ని అవాంతరాలు జరిగాయనే నేపధ్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు బయలుదేరిన టిడిపి మాజీ జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావున పోలీసులు అడ్డకుని అరెస్టు చేసి బుట్టాయిగూడెం స్టేషన్‌కు తరలించారు. శనివారం ఉదయం టిడిపి నాయుకులు వస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో పోలవరంలో కన్నాపురం అడ్డరోడ్డు వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేసి రాకపోకల సాగించే వాహానాలను తనిఖీచేశారు. కొవ్వూరు నుండి వస్తున్న మజీ మంత్రి కేఎస్ జవహర్‌ను గోపాలపురం మండలం సాగిపాడు వద్ద ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుని పోలవరం మండలం ప్రగడపల్లి వద్ద పీతల సుజాతను పోలీసులు అడ్డకున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవినేని ద్విచక్ర వాహానంపై ఏజన్సీ ప్రాంతాలైన గుంజవరం మీదగా పోలవరం ప్రాజెక్టు వెళ్లడానికి ప్రయత్నించారు. అయితే పోలవరం ఏటిగట్లుపై డీఎస్పి, పోలీసులు ఉమాను వెళ్లకుండా అడ్డు కున్నారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో గైట్‌బండ్ కుంగిపోయిందని, ఎగువ కాపర్ డ్యాం నుండి సిపిజిలు ఏర్పాడామని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాలు మేరకు ప్రాజెక్టు పరిశీలనకు రావడం జగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అవకతవకల గురించి వైఫల్యాలు గురించి సమాధానం చెప్పే ధైర్యం లేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టిడిపి నాయుకులను అరెస్టులు చేయుంచారని అన్నారు. ఇసుక కుంభకోణం రెండు వేల కోట్లతో ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం వద్ద ఇసుక నింపే కార్యక్రమం చేపట్టారని, ఇసుకను ప్రాజెక్టు కు అతి సమీపంలో నుంచే తవ్వస్తున్నారని చెప్పారు. 81 కోట్లరూపాయలు గైట్‌బండ్ కుంగిపోయిందని దీని వల్ల వచ్చే వరదల్లో స్పిల్‌వే పై వరద నీరు ప్రభావం ఉంటుందన్నారు. దయా ఫ్రమ్ వాల్ పోయిందని 15 నెలలు పని జరపకుండా ఆపివేసి, 75 శాతం పనులు పూర్తి చేసి గిన్నిస్ బుక్ రికార్డు పొందిన నవయుగ ఏజన్సీని పంపేశారని చెప్పారు. అరెస్టు చేసిన దేవినేని ఉమను పోలవరం కన్వీనర్ బొరగం శ్రీను ని బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌కు, గన్ని వీరాంజనేయులు, ముప్పిడి వెంకటేశ్వరరావును గోపాలపురం పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

## వేసవిసెలవుల ముగింపుతో

# ఏడుకొండలు కిటకిట



**తిరుమల,జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగింపుకు చేరుకోవడం... వారాంతం కావడంతో శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. రెండవ శని, ఆదివారాలు రావడంతో శనివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల లైన్లు నారాయణగిరి వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగ వైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# టిడిపి ఆరిపోతున్న దీపం లాంటిది

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఆరిపోతున్న దీపం లాంటిదని ఎపి గృహ నిర్మాణాభివృద్ధి శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అటువంటి పార్టీ అధ్యక్షుడిగా ఉన్న చంద్రబాబు అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు. ఆయన మాటలను ప్రజలు ఎంత మాత్రం నమ్మే స్థితిలో లేరన్నారు. శనివారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోల్లో ఇప్పటికి ఏ ఒక్క వాగ్దానాన్ని నేరవేర్చలేదన్నారు. 2014 నాటి టిడిపి ఎన్నికల ప్రణాళికలో సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తానన్నారు. సబ్సిడీ కుడా ఇస్తానన్నారు. మరి ఎందుకు ఇవ్వలేదు? అన్నారు.

రూ.14,500 కోట్ల డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానన్నారు. చేయకుండా మహిళలను నిలువునా మోసం చేసారన్నారు. హైస్కూల్‌కు పిల్లలకు సైకిళ్లు ఇస్తానని మోసం చేసారన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసారన్నారు. మొదటి సంతకం చేసిన బెల్టు షాపులుకూడా ఎత్తివేయలేదన్నారు. ఇంకా వాటిని వృద్ధి చేసారన్నారు. కనీసం మంచినీళ్లు కూడా ప్రజలకు ఇవ్వలేదన్నారు. ఇంటింటికి మద్యం సరఫరా చేసారని ఆరోపించారు. ఇప్పుడు పీ-4 అనే మంత్రం అందుకున్నారన్నారు. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అన్నారు. పేదలను ధనవంతులను చేస్తానని చంద్రబాబు చెబుతున్నారన్నారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామంటే న్యాయస్థానాలకు వెళ్లిన వ్యక్తి ఇప్పుడు ధనవంతులను ఎలా చేస్తారని జోగి రమేష్ ప్రశ్నించారు. చంద్రబాబు ఏ వాగ్దానం చేసినా ప్రజలను తాత్కాలిక ప్రయోజనాలు చూపించి నమ్మించడానికేనన్నారు. ఆయన రైతుల రుణమాఫీ విషయంలోను మోసపూరితంగా వ్యవహరించారన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తాను అధికారంలో ఉంటే పూర్తి చేసేవాడినని గొప్పలు చెబుతున్నాడన్నారు. ఆయన హయంలో ప్రాజెక్టు నిర్మాణం మందుకు సాగలేదన్నారు. అడుగడుగున మోసపు మాటలతో జనాన్ని నమ్మించి భారీగా ప్రాజెక్టు నిధులు దోచుకున్నారన్నారు. చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణానికికన్నా భజనలు చేయించుకోవడానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. చంద్రబాబు పోలవరాన్ని ఎటిఎం మాదిరిగా వాడుకున్నారని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. తమ ప్రభుత్వ హయంలో పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అదీ ప్రజల మీద జగన్‌కి ఉన్న ప్రేమ అన్నారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి సిఎం జగనే ప్రారంభిస్తారని తెలిపారు. సిఎం జగన్ కృషిఫలితంగా ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులను విడుదల చేసిందన్నారు. రూ.10వేల కోట్లుకుపైగా రెవెన్యూ లోటు నిధులను విడుదల చేసిందన్నారు. వచ్చే ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎన్నికలన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతోనే సంక్షోభంలో వ్యవసాయం

## ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య

## ఉరవకొండ నుండి మొదలైన రైతు గర్జన ప్రచార జాత



ఉరవకొండలో రైతు గర్జన ప్రచార జాత ప్రారంభ సభలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

**ఉరవకొండ, జూన్ 10 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలవల్లే నేడు వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని దీని ఫలితంగానే దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువను ఆధునికీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు, మరొక సమాంతర కాలువ నిర్మాణం, అప్పర్ భద్ర నవలి అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాలు ఆపాలని, పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధరలు, పంట రుణాల మాఫీ ప్రకటించాలన్న డిమాండ్లతో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేపట్టిన రైతు గర్జన ప్రచార జాతను అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం ఉదయం ఆయనతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రైవేటు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ 140 కోట్ల మంది ప్రజలకు అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ వివిధ కారణాలతో పంట నష్టపోతే పరిహారం అందించి ఆదుకోవడంలో విఫలమవుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం వాటిని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని ప్రకటించడం శోచనీయమన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకివస్తే 3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. అనంతపురం జిల్లాలో వర్షాలకు పండ్ల తోటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయినా వారికి పరిహారం ఇవ్వలేదని వాపోయారు. తుంగభద్ర జలాశయం నుంచి కేటాయించిన నీరు రాకపోవడంతో రైతులకు నష్ట జరుగుతోందని, 54 టీఎంసీల నీటిని జల చౌర్యం చేశారని ఆరోపించిన రామచంద్రయ్య ఇప్పుడు అక్రమంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మించడంవల్ల రాయలసీమతోపాటు బళ్లారి రైతులకు తీరని నష్టం కలిగించడానికి పూనుకొందన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తీ అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని అయితే అక్రమ నిర్మాణాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతమాత్రం స్పందించడం లేదన్నారు. అప్పర్ భద్ర ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రచార జాత అనంతరం 21న కలెక్టరేట్ ముందు రైతు గర్జన సభ ఉంటుందని రైతులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# సచివాలయాల వ్యవస్థ సిఎం మానస పుత్రిక

## ప్రజలకు సత్వర లబ్దికి ప్రణాళికలు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 10 ప్రభాతవార్త:** ప్రజలకు సత్వర ప్రభుత్వ పథకాలను దళారులద్వారా కాకుండా సరాసరి సచివాలయాల ద్వారా, వాలంటీర్ల ద్వారా అందించాలనే మహోన్నత ఆశయంతోనూ, లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను రూపొందించి అమలు చేసారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆయన ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో వైయస్‌ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**విన్నూత్న పథకాలతో ప్రజలకు అండ:**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనా బాధ్యతలను చేపట్టిన తరువాత దళారులు, నాయకుల మధ్యవర్తిత్వం లేకుండా ప్రభుత్వ పథకాలను సరసరి ప్రజలకు అందించేందుకు వ్యవస్థలను రూపొందించారన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం సరాసరి ప్రజల ఇంటి వద్దకే చేర్చాలన్నది ఆయన లక్ష్యంగా వివరించారు. అంతేకాక నిరుపేదలకు ఇంటి వద్దకు వైద్యసదుపాయాలు అందించుటకు డాక్టర్ వైయస్‌ఆర్ అర్బన్ హెల్త్ సెంటరలను ఏర్పాటు చేసారన్నారు. ఎవరికైనా ఏదైనా వైద్య సదుపాయం కావాల్సి వచ్చినపుడు వాహానాలను వెతుక్కొని ఆసుపత్రికి వెళ్ళె బదులు తమ ప్రాంతంలోనే అందుబాటులో ఉంచుటకు హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటు చేసారన్నారు. భారత దేశంలో ఏ నాయకునికి రాని ఆలోచనలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వచ్చిందన్నారు. ప్రతి గ్రామంలో జగనన్న పాలనకు ప్రత్యక్ష నిదర్శనం సచివాలయాల భవనాలు నిలువెత్తు నిదర్శనం అన్నారు.



## ప్రధాని మోడీ నాయకత్వంలో

# దేశం అభివృద్ధి

## బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**తిరుమల,జూన్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశం అన్ని విధాలా అభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రధాని మోదీ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధిదిశగా అడుగులేస్తున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు ఉద్ఘాటించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి వారిలో సంతోషం చూస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో శనివారం జరిగిన బహిరంగ సభకు విచ్చేసిన జెపి నడ్డా, సోము వీర్రాజు, ఎంపి సిఎం రమేశ్, రాష్ట్రఇన్‌ఛార్జి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో బిజెపి నాయకులందరూ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశంలో మళీకత బిజెపి అధికారం చేపడుతుందని, ఎపిలో బిజెపి బలమైన శక్తిగా ఎదిగేందుకు స్వామివారి ఆశీస్సులు కోరామని తెలిపారు.

# తిరుమలలో మహా మాయగాళ్లు!

## ట్యాక్సీలకు వైట్‌బోర్డుతో హల్‌చల్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సహజంగానే ట్యాక్సీలకు ఉండే ఎల్లోబోర్డుకు బాధలు తప్పవని సొంతవాహానాల్లా వైట్‌బోర్డుకే ప్రాధాన్యతనిస్తారు ప్రయాణీకులు. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో పోలీసులు విస్తుపోయేలా ఏకంగా ట్యాక్సీలకు వైట్‌బోర్డు(సొంత వాహానాలు)తగిలించుకుని ఎంచక్కా ప్రయాణీకులైన భక్తులను ఎక్కించుకుని తిరిగేస్తున్నారు. అటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ట్యాక్సీలుగానే చెల్లిస్తున్నా అలిపిరి టోల్‌గేట్‌లో వైట్‌బోర్డు క్రింద టోల్‌ఫీజు కట్టేసి తిరుమలకు వచ్చేస్తున్నారు. కొండపై ఇలా వైట్‌బోర్డులు తగిలించుకుని ప్రయాణీకులను ఎక్కించుకుని కొండంతా చుట్టేస్తుండటంతో ఏకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేస్తున్నారు. రెండు రోజులు క్రిందట తిరుమల ట్రాఫిక్ పోలీసులకు అనుమానం రావడంతో ఉన్న ఫళంగా రాంభగీచా బస్టాండు, వరాహస్వామి అతిధిగృహాలు, ఆర్టీసిబస్టాండు ప్రాంతాల్లో పలు కార్లు, ఇన్నోవాలు తనిఖీ చేయడంతో ఈ రహస్యం వెలుగుచూసింది.

దీంతో తిరుమల పోలీసులను మస్కాకొట్టేలా కొందరు ట్యాక్సీల డ్రైవర్లు వ్యవహారం తయారైందని గుర్తించారు. దీనిపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేయడంతో దుమారం రేపింది. సొంత వాహానాల ముసుగులో ట్యాక్సీలను నడుపుకుంటూ తిరుమలలో పోలీసులను మస్కాకొడుతున్న మహా మాయగాళ్ల వ్యవహారం సంచలనంగా మారింది. తిరుమలకు ప్రతిరోజూ దాదాపు ఐదువేల పైగా వాహానాలు యాత్రికులతో వస్తున్నాయి. ఇందులో తిరుపతి, తిరుమలకు చెందిన వాహానాలు మూడువేల వరకు ఉన్నాయి. వీటిల్లో సగానికి పైగా నాలుగుచక్రాల వాహానాలు ట్యాక్సీలు(పసుపురంగు బోర్డు)రెండువందలలోపు సొంత వాహానాలు (వైట్‌బోర్డువి)తిరుగుతున్నాయి. తిరుమలలో ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు, యాత్రికులకు ఇబ్బంది లేకుండా సొంత వాహానాలను జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి ఆర్టీసి బస్టాండు మీదుగా ఎస్‌ఎన్‌సి, ఎస్‌ఎంసి పద్మావతి విచారణ కార్యాలయం, శ్రీవారి ఆలయం వరకు అనుమతినిస్తారు. అదే ట్యాక్సీవాహానాలకు కొంత నిబంధనలు ఉన్నాయి. రింగురోడ్డుమీదుగా వరాహస్వామి అతిధిగృహాలు, శ్రీవారిపాదాలు, రాంభగీచా బస్టాండు సమీపంలో వరకు అనుమతిఉంది. ఈ కారణంగా ట్యాక్సీలు తిరుమల నుంచి యాత్రికులను తిరుపతికి దించడం, తిరుమలలో కొన్ని చోట్లవరకే పరిమితం. గిట్టుబాటు రావడంలేదని ఏకంగా ట్యాక్సీవాహానాలను వైట్‌బోర్డు వేసుకుని విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు మద్యంసేవించి డ్రైవర్లు వాహానాలను తిరుమలకు నడుపుతుండటం మరో సంచలనం. తరచూ జిఎన్‌సి టోల్‌గేట్‌లో ట్రాఫిక్ పోలీసులు బ్రీత్‌అనలైజర్‌తో తనిఖీలు మొదలుపెట్టారు.



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

# నారా లోకేష్‌ను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి

**బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్‌కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడానాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంకోసం, మార్కెట్లో కొను గోలు సమయంలో జరిగేదోపిడీని అరికట్టేందు కు తప్పనిసరి ధరకు హామీఇచ్చేందుకు ప్రభు త్వం కనీసమద్దతు ధర విధానాన్ని అనుసరి స్తోంది.దేశంలోని రైతులందరికీ వారు పండించే పంటలకు కనీసమద్దతు ధరను కేంద్రప్రభుత్వం ప్రకటిస్తుంది.తద్వారా రైతులకు భరోసా కల్పిం చడంతోపాటు, దేశానికి ఆహార లోటు నుండి మిగులు వైపు నడిపించడంలో కనీస మద్దతు ధర కీలకంగా పనిచేసింది.గతంలో పంటల సాగుగిట్టుబాటుకాదన్న కారణంతో వరి,గోధుమ వంటి పంటలు పండించేందుకు రైతులు వెను కాడేవారు.వీటిని పండించాలంటే నీటి వసతితో పాటు, అధిక శ్రమ కూడా అవసరం. కాబట్టి రైతులను ధాన్యం సాగు వైపు మళ్లించేందుకు ప్రోత్సాహం కింద కనీస మద్దతు ధర పద్ధతిని ప్రవేశాట్టారు. 1966-67 ఆర్థిక సంవత్సరంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం కనీసమద్దతు ధరను ప్రకటించింది.గోధుమ పంటకు క్వింటా లుకు 54 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరప్రకటించి ఈ విధానానికి శ్రీకారంచుట్టింది. తుపరి వరి, ఇతర పంటలకు కూడా క్రమేపీ కనీస మద్దతుధర పరిధిలోకి కేంద్రంతీసుకొచ్చిం ది. ఈ విధానం సత్ ఫలితాలను ఇవ్వడంతో ప్రస్తుతం మన దేశం గోధుమ, వరి ధాన్యంతో పాటు,వివిధ పంటల్లో స్వయంసమృద్ధి సాధిం చడంతో పాటు, ఎగుమతులు కూడా చేస్తోంది. సాధారణంగా ప్రతీ ఏటాఖరీఫ్,రబీ రెండుపంట కాలాలకు కేంద్రప్రభుత్వం కనీస మద్దతు ధర ను ప్రకటిస్తోంది. ప్రస్తుతం కనీస మద్దతు ధర పరిధిలో 23పంటలు ఈ జాబితాలోఉన్నాయి. వాటిలో వరి,గోధుమ,సజ్జలు,మొక్కజొన్న,బార్లీ, రాగి, జొన్న,కందులు,శనగలు, మినుములు, పెసలు,పొద్దు తిరుగుడు,వేరుశెనగ, మొక్క జొన్న,ఆవాలు వంటివి ఉన్నాయి.వీటితోపాటు, వాణిజ్యపంటలైన పత్తి,జనపనార,చెరుకు,మిర్చి, ఎండుకొబ్బరి వంటివిఉన్నాయి. శ్రామికశక్తిసహా అనేకసూత్రాలు,నిపుణుల కమిటీ ఆధారంగా కేంద్రం కనీస మద్దతు ధరను ప్రకటస్తుంది.

# రైతుకు మద్దతు ధర కలిసొచ్చేనా?

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు ఎప్పుడూ నిరాశే ఎదురవుతోంది. కేంద్ర, రాష్ట్రాల వైఖరితో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితినెలకొంది. యేటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. మద్దతు ధరలపై డాక్టర్ స్వామినాధన్ కమిటీ నివేది కను పట్టించుకోవడం లేదు. కేంద్ర ధరల నిర్ణయాక కమిటీ ఆధ్వర్యంలో 50 శాతానికి పైగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నట్లు చెబుతున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణంగా తగ్గిన దిగుబడులకు తోడు, గిట్టుబాటు కాని మద్దతు ధరలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనికి తగినట్లుగా మద్దతు ధర గిట్టుబాని కాని పరిస్థితుల్లో రాష్ట్రా లు తమవంతు అదనపు సాయం అందించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో కనీస గిట్టుబాటు ధర దక్కక ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. ఉత్పాదక ఖర్చులు బారెడుంటే, రాబడి మూరెడుగా ఉంటోంది. మద్దతు ధరలను నిర్ణయించే ముందు తక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడంతో ఎక్కువ పెట్టుబడి ఉన్న రాష్ట్రాల్లో రైతులకు ఇవి గిట్టుబాటు కావడం లేదు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించే ముందు ఉత్తరాది రాష్ట్రాల్లో పండించే పంటలకు, దక్షిణాది రాష్ట్రాల్లో పండించే పంటలకు చాలా తేడా ఉం టుంది. వ్యవసాయ ఖర్చులు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉంటాయి. రాష్ట్రాల వారీగా సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధరను నిర్ణయించడంతో దక్షిణాది రాష్ట్రాల్లోని రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఈ మేరకు ఇటీవల సమావేశమైన ఆర్థిక వ్యవ హారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన ఖరీఫ్ పంటలకు సంబంధించి కనీస మద్దతు ధరలు చూస్తే రైతులకు మిగిలేది ఏమిటనేది ప్రశ్నార్థకమే అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం 2023-24లో రైతులు పండించే పంటలకు మద్దతు అంతంత మాత్రమే. దీంతో రైతులకు మిగిలేది కష్టం, నష్టం అనేది స్పష్టమవుతోంది. రైతులు పంటల సాగు కోసం పెడుతున్న పెట్టుబడి ఖర్చులపై రాష్ట్ర వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ)కి పంపింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో క్వింటా వరి సాధారణ రకం ధాన్యానికి అయితే 3,300 రూపా యలు, ఏ గ్రేడ్ ధాన్యం పండించాలంటే 3,400 రూపా యలు, పత్తికి 11 వేల రూపాయలు, మొక్కజొన్నకు 2 వేల రూపాయలు, సోయా పంటకు 4,500 రూపాయలు రైతులు



గత ఏడాది పెట్టుబడి పెట్టారు. దీనికి తోడు విత్తనాలు, యంత్రాలు, డీజిల్, కూలీలు ఇతరత్రా అన్ని రకాల ఖర్చులు కలుపుకొంటే ఈ ఏడాది ఇంకా పెరుగుతాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా పెట్టుబడి ఖర్చులో కనీసం మూడొంతులైనా లేకుండా కొత్త మద్దతు ధరలు (2023-24) నిర్ణయించడం రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కాని పరిస్థితి. క్వింటాలుకు వరి ధాన్యం పండించాలంటే 3,300 రూపా యలు ఖర్చు అవుతుంటే, అంతకంటే 1,117 రూపాయలు తగ్గించి 2,183 రూపాయలు మాత్రమే మద్దతు ధర ఇస్తే రైతులకు నష్టం రావడం తప్పని సరి. వరి సాధారణ రకానికి కనీస మద్దతు ధర 2022-23 సంవత్సరంలో క్వింటాలుకు 2,040 రూపాయలు ఉండేది. తాజాగా ఇప్పుడు దానికి 143 రూపాయలు పెంచిది. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇప్పటి వరకూ 2,060 రూపాయలు ఉండగా దానికి 143 రూపాయలు పెంచి తాజాగా 2,203 రూపాయ లకు పెంచింది. ఇక పత్తి పంట పరిస్థితి చూస్తే దీన్ని సాగు చేయాలంటే రైతులకు క్వింటాలుకు 11 వేల రూపాయలు ఖర్చవుతుంది. అయితే అంతకన్నా 3,980 రూపాయలు తగ్గించి కొత్త మద్దతు ధర ప్రకటించింది. ఇలా వివిధ పంట లకు మద్దతు ధర రైతులకు గిట్టుబాటు అయ్యే అవ కాశం కనిపిం చడం లేదు. వీటిని బట్టి చూస్తే పత్తి పంట సాగు చేయడానికి రైతులు పెట్టు బడి ఖర్చును జాతీయ స్థాయిలో సగటు లెక్క గట్టి దానిపై 50శాతం కలిపి ఇస్తున్నామని కేంద్రంచెబుతున్నా క్షేత్ర స్థాయిలో రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం కనిపిం చడం లేదు. అలాగే హైబ్రీడ్ జొన్నలు క్వింటాలుకు 2,970 రూపాయల నుండి 210 రూపాయలు పెంచి 3,180 రూపా యలు, రాగులకు 3,578 రూపాయలకు 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలకు, వేరుశెనగకు 527 రూపా యలు పెంచి 6,377 రూపాయలు చేసింది. అంతకుముందు ఇది 5,850 రూపాయలుగా ఉండేది. బార్లీ ధరను 100 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 1,735 రూపా యలు పెరిగింది. శనగలు కనీస మద్దతు ధరను 5,230 రూపాయల నుండి 5,335 రూపాయలకు, మైసూరు పప్పు పంట మద్దతు ధరను 500 రూపాయలు పెంచడంతో క్వింటాల్ ధర 6,000 రూపాయలు, ఆవాల కనీస మద్దతు ధరను 5,050 రూపాయల నుండి 5,450 రూపాయలకు పెంచింది. గోధుమలకు కనీస మద్దతు ధరను 110 రూపాయలు పెంచడంతో క్వింటాలు ధర 2,125 రూపాయలకు చేరింది. కుసుమ పంట మద్దత ధరపై 209 రూపాయలు పెంచింది. దీంతో క్వింటాలు ధర 5,650 రూపాయలకు పెరిగింది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం అధికంగా రైతుకు గిట్టుబాటు కలిగేలా కనీస మద్దతు ధరను లెక్కించినట్లు కేంద్రం చెబుతోంది. సజ్జలు, కందులు, మినుములు, సన్‌ఫ్లవర్ గింజలు, సోయా బీన్స్,వేరుశెనగ పంటలకు కనీస మద్దతుధర ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం కన్నా ఎక్కువ లాభం వచ్చేలా ధరలు నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. పెరిగిన ధరల ప్రకారం ఉత్పత్తి వ్యయంపై సజ్జలు85శాతం, కందు లు 60 శాతం, మినుములు 59 శాతం, సన్‌ఫ్లవర్ గింజలు 56శాతం, సోయాబీన్స్ 53 శాతం, వేరుశెనగ 51 శాతం మేర కనీస మద్దతు ధర నిర్ణయించినట్లు కేంద్రం తెలిపింది.దేశీయ అవసరాలకు సరిపడినంత నూనె గింజలు, పప్పు దినుసుల ఉత్పత్తి లేకపోవడంతో దిగుమతులపై కూడా ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వరి, గోధుమ వంటి పంటల విషయంలో అవసరాన్ని మించి దిగుబడివస్తోంది. అన్ని రకాల పంటలను దేశ అవసరాలకుసరిపడా దేశీయంగానే ఉత్పత్తి చేయాలని కేంద్రం భావిస్తోంది. ఆ మేరకు పప్పు దినుసులు, నూనె గింజల కనీస మద్దతు ధర లను పెంచడం ద్వారా రైతులను ఈ పంటల సాగు దిశగా ప్రోత్సహించవచ్చని ఆలోచన చేస్తోంది. ఇక కేంద్రం ప్రకటిస్తు న్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళ నాడు, మహా రాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభు త్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టంలేకుండా సహాయం చేస్తున్నా యి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం రెండు ప్రభుత్వాలు అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని చేయకుండా చోద్యం చూస్తున్నాయి. దీంతో పెట్టుబడులు కూడా రాక చేసిన అప్పులు తీర్చలేకపోతున్నారు. ●

# ఉనికి పాట్లు!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు, బిజెపి ఓటమి వచ్చే లోక్‌సభ ఎన్నికలకు కొత్త సమీకరణాలను సృష్టించనున్నాయా? అవుననే సమాధానమే విని పిస్తోంది. కాంగ్రెస్ సాధించినఅఖండ విజయం బిజెపి, జెడిఎస్‌లను ఉలి క్కిపడేలా చేసిది. ముఖ్యంగా కింగ్ అవుదామనుకొన్న జెడిఎస్ కింగ్ మేకర్ కూడా కాలేకపోయింది. ఈ పరాభవం నుంచి మేల్కొనకపోతే, రానున్న సాధారణ ఎన్నికల్లో మరిన్ని మెట్లుదిగవలసి వస్తుంది. దేవెగౌడ, కుమారస్వామి నాయకత్వంలోని గతంలో చక్రం తప్పిన పార్టీయే అయినా, అతిగా పెరిగిన అతిశయం జెడిఎస్‌ను గట్టి దెబ్బ కొట్టినట్లుగా కనిపిస్తుంది. మేలో జరిగిన కన్నడ అసెంబ్లీ ఎన్నిక లకు ముందు మాజీ ప్రధాని దేవెగౌడ ఒక ప్రకటన చేస్తూ ఇక తాము కింగ్‌మేకర్లం కాదనీ, కింగ్‌లు అవు తామనీ చాలా ధీమాగా అన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు ఆయన ఆశలపై నీళ్లుచల్లాయి. మళ్లీ సిఎం కావాలనుకున్న కుమారస్వామి ఆశలు ఆవిరైపోయా యి. ఆయన సిఎం కాలేకపోవడమే కాదు, ఆ పార్టీ గతంలో తెచ్చుకొన్న సీట్లను కూడా కోల్పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే జీవచ్ఛవంలా నిలబడింది. ఇదే సరళి కొనసాగితే కొద్దినెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆ పార్టీ రెండో చెంపను కూడా పగులగొ డతాయి. అందుకే ఎవరితో చేతులు కలిపి ఉనికిని కాపాడుకోవాలా! అని ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తోంది. దేవెగౌడ, కుమారస్వామి గత నెలరోజులుగా చేస్తున్న ప్రకటనల తీరుచూస్తే, వారు బిజెపికి దగ్గరవుతున్నట్లే అనిపిస్తుంది.బిజెపికి కావలసింది కూడా అదే. కాంగ్రెస్‌ను ఈసారి దెబ్బతీయాలంటే మరోప్రాంతీయ శక్తితో చేతులు కలపవలసిన అవసరాన్ని గ్రహిం చింది. అందుకే కావొచ్చు. సందర్భం వచ్చినపుడల్లా ప్రధాని మోడీ కూడా మాజీ ప్రధాని దేవెగౌడను ఏదో ఒక విధంగా ప్రశంసించడం కనిపిస్తోంది. అయితే బిజెపితో జెడిఎస్ చేతులు కలిపితే బిజెపికి ప్రయో జనం ఎంత? జెడిఎస్‌కు కలిగే లాభమెంత? అన్నది పరిశీలించవలసి ఉంది. బిజెపికి వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా ఒక ప్రతిపక్ష కూటమి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రయత్నాలు గట్టిగా జరుగుతు న్నాయి. నితీష్‌కుమార్ కాలికి బలపం కట్టుకొని అన్ని రాష్ట్రాలు తిరుగుతూ బిజెపికి వ్యతిరేకం గా ఎందరు ముందుకువస్తారో ప్రయత్నిస్తున్నారు. ఇటు కెసిఆర్ కూడా మరోవైపునుంచి అటువంటి ప్రయత్నాలే చేస్తు న్నారు. వారిద్దరు వేర్వేరుగా చేస్తున్న ఈ ప్రయత్నా లలో కుమారస్వామి తొలుత కెసిఆర్ వైపు మొగ్గు చూపినా, గతనెల ఎన్నికల తర్వాత నుంచి ఆయన వైఖరిలో చాలా మార్పు కనిపిస్తోంది. విపక్ష కూటమి ఏర్పాటు కంటె, బిజెపికి చేరువకావడమే మంచి దనే అభిప్రాయం తండ్రి, కొడుకులిద్దరిలోను స్పష్టం గా కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొన్ని సీట్లు సాధించకపోతే కేడర్ దూరమయ్యే ప్రమాదం ఉన్నది గనుక, బలమైన పార్టీతో చేతులు కలపడమే మంచిదనేఅభిప్రాయం వారిలోకనిపిస్తోంది. బిజెపితోపొత్తు కుదుర్చుకొంటే కనీసం 3,4 ఎంపీ సీట్లయినా వచ్చే అవకాశం ఉన్నదిగనుక అదే మేలని భావించి విపక్షకూటమి యత్నాలకు దూరంగా ఉంటు న్నారు.2019 ఎన్నికల్లో జెడిఎస్ ఒక్క ఎంపి సీటును మాత్రమే గెలుచుకొంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37అసెంబ్లీ సీట్లు గెలుచుకొని కర్ణాటకలో బలమైన రాజకీయ శక్తిగా నిలబడింది. ఆ ఎన్నికల్లో జెడిఎస్‌కు 18శాతంపైగా ఓట్లు లభించడం గమనించ వలసిన విషయం.కానీ గతనెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గట్టిదెబ్బనే తినవలసి వచ్చింది. అసెంబ్లీసీట్లు 18కి పడిపోయాయి. ఓట్ల శాతం కూడా 13కు తగ్గిపోతుంది. అందుకు చాలా కారణాలే కనిపి స్తాయి. 1999 ఎన్నికల్లో జెడియు నుంచి విడిపోయి జెడిఎస్‌గా అవతరించిన ఆ పార్టీ అతి తక్కువ స్థానా లను గెలుచుకున్నది కూడా ఈ ఎన్నికల్లోనే.2004లో 58స్థానాలను గెలిచి, బిజెపితో కలిపి అధికారంలోకి వచ్చిన జెడిఎస్ అప్పటినుంచి కింగ్‌మేకర్ పాత్రనే పోషిస్తోంది. 2008లో 28, 2013లో 40, 2018 లో 38సీట్లను గెలుచుకొని ఒక ప్రబలమైన రాజకీయ శక్తి గానే నిలబడింది. గత ఐదు ఎన్నికల్లోరెండుసార్లు ప్రభుత్వ ఏర్పాటులో చక్రంతిప్పిన పార్టీగా కింగ్‌మేకర్ అనిపించుకొంది.ఈసారి కూడా తనకు సీట్లు అధికంగా నే వస్తాయనీ,ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిజెపిలలో ఎవరికైనా తనమద్దతు అవసరం కావొచ్చనీ భావించిం ది.కానీ కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీరావడం, తనకు అతి తక్కువసీట్లు రావడంతో జెడిఎస్ డీలాపడిపో యింది.అందుకే లోక్‌సభ ఎన్నికలకైనా బిజెపితో చేతు లు కలిపి ఓనాలుగు సీట్లు సంపాదించాలనే ఆలోచన చేస్తోంది. గతవారం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన అనంతరం అన్నివిపక్షాలు రైల్వేమంత్రి అశ్విన్ రాజీ నామాను డిమాండ్ చేస్తే,ఆయన చాలాబాగా పనిచేసు న్నారంటూ దేవెగౌడ, కుమారస్వామి కితాబునిచ్చారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవాన్ని ఇతర విపక్షాలు బహిష్కరించగా దేవెగౌడమాత్రం స్వయంగాహాజర య్యారు.బలమైన ప్రభావంచూపినా, చూపకపోయినా దేవెగౌడ తీసుకొనేనిర్ణయం మాత్రం సంచలనమే కలిగి స్తుంది.ఆయన తాజావైఖరిఅందుకే అందరిలో అను మానాలు కలిగిస్తోంది.కర్ణాటకలో చాలా బలమైన వర్గ మైన వొక్కళిగల్లో జెడిఎస్‌కు ఇంకా మద్దతు బాగానే ఉన్నదిగనుక బిజెపి కూడా ఆపార్టీ పొత్తును కాదనక పోవచ్చు. గతంలో రెండుపార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనుభవం కూడా ఉంది. ఒకవేళ రెండుపార్టీల మధ్యపొత్తు ఏర్పడితే దానివల్ల బిజెపి కంటె జెడిఎస్‌కే ఎక్కువలాభం చేకూరుతుంది. దేవెగౌడ, కుమారస్వామి నుండి బిజెపికి ప్రతిపాదన వెళ్లిందనీ,వారి నుండి సమాధానం లభించవలసిఉన్న దనీ వినిపిస్తోంది.అదే జరిగితే జెడిఎస్‌తోకలిసి బిజెపి కొత్తవ్యూహం రూపొందించవచ్చు. ముందు ముందు సమీకరణాలు ఎలా మారుతాయో చూడాలి. ●



దేవెగౌడ

# నైతిక విలువలకే పట్టం

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడిగా ప్రధానిగా ఏడాదికంటే తక్కువ కాలమే పనిచేసి రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్ ఇపుడు ఎంపిగా కూడా రాజీనామా చేసారు. పాలనాపగ్గాలు చేపట్టినప్పటి నుంచి సవాళ్లు, సమస్య లతో ఎదురీదిన బోరిస్ తన కేబినెట్ లోని ఆర్థికమంత్రి ఇతర మంత్రులతో అభిప్రాయభేదాలు రావడం ఆయనకు తీవ్రస్థాయి ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇపుడు ప్రధానిగా తాను పనిచేసిన కాలంలో పార్టీగేట్ కుంభకోణం అంటూ ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తా యి. బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు ప్రధానిగా యన ఉన్న కాలంలోనే కొవిడ్ నిబంధనలు ఉల్లంఘిం చారని, లాక్‌డౌన్ నిబంధనలు బేఖాతరుచేసి ఆయన నివాసం 10 డౌనింగ్‌స్ట్రీట్‌లో ఆయన సన్నిహితులకు పార్టీలు ఇచ్చారన్న దుమారం రేగింది. దీనితో తాను నిబంధనలు ఉల్లంఘించలేదని పార్లమెంటును సైతం తప్పుదారి పట్టించారని, ఆయన పార్టీతోపాటు ఎంపి లు కేబినెట్ సహచరుల నుంచి తీవ్ర విమర్శలు ఎదు ర్కొన్నారు. అంతటితో ఆగలేదు. ఈ ఆరోపణలు, కుంభకోణాలతోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీప్రధానిగా పదవి నుంచి దిగిపోవాల్సివచ్చింది. అలాగే ఆర్థిక వ్యవస్థలో పన్నుల విధింపుపరంగా కూడా ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. కొవిడ్ ప్యాకేజి అమలు పైనా ఆనాటి ఆర్థికమంత్రి రిషిసునక్‌తో బోరిస్‌కు విభేదాలు పొడసూపాయి. దీనితో అటు పార్టీపరం గాను ఇటు ప్రజల్లోను బోరిస్‌పై వ్యతిరేకత పెరిగింది. ప్రధానిగా రాజీనామా చేసిన బోరిస్ ఇపుడు ఏకంగా తన ఎంపి పదవికి సైతం రాజీనామా చేయాల్సి వచ్చింది. బ్రిటన్ పార్లమెంటు సభా హక్కుల కమిటీ ఆయనకు నోటీసు జారీచేసి సంజాయిషీ కోరింది. దీనిపై మనస్తాపానికి గురయిన బోరిస్ జాన్సన్ ముందస్తుగానే గౌరవప్రదంగా తప్పుకోవడం మంచిదని భావించి తక్షణమే అమలుకు వచ్చేవిధంగా రాజీనామా చేసారు. కేవలం అతికొద్ది మంది చేసిన కుట్రల కారణంగానే తాను వైదొలగాల్సి వస్తోందని, అందుకు తానేమీ బాధపడటంలేదని, తనదారిలో తాను వెళతా నని చెప్పుకొచ్చారు. అయితే హక్కుల కమిటీ ఛైర్‌పర్సన్, సభ్యులు సైతం ఏకపక్షంగా సాక్ష్యాధారా లను పరిశీలించకుండానే పక్షపాతంతో తనపై వ్యాఖ్యలు చేయడం బాధించిందని బోరిస్ పేర్కొంటూ ఆయన రాజీనామా చేయడం బ్రిటన్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అలాగే ఈ హౌస్‌కమిటీ ఒక కంగారూ కోర్టు తరహాలోనే వ్యవహరించిందని కూడా విమర్శలు చేసారు. ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ స్థానం నుంచి ఎన్నికైన బోరిస్‌జాన్సన్ 2015 నుంచి ఆ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. 2010లో ఏర్పాటైన ఈ నియోజక వర్గం నుంచి జాన్సన్ గత ఎన్ని కల్లో అతి తక్కువ మెజార్టీ అంటే 5034 ఓట్లతోనే గెలిచారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో కూడా జాన్సన్ అదే స్థానం నుంచి ఎన్నికయ్యారు. 7210 ఓట్లతో ఈసారి గెలి చారు. కాగా ఆరోపణల నేపథ్యంలో ఇపుడు రాజీ నామా చేయడంతో ఉక్స్‌బ్రిడ్స్ సౌత్ రూయిస్లిప్ స్థానానికి అనివార్యంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. 58 ఏళ్ల జనాకర్షక నాయకుడిగా ఎంపి ఎన్నికల్లో గెలిచిన బోరిస్ ప్రధాని అయినప్పటి నుంచి విపక్ష లేబర్‌పార్టీ నుంచే కాకుండా సొంత పార్టీ నుంచే విమర్శలు ఎదుర్కొన్నారు. జాన్సన్ పార్టీ 2019లో నిర్వహించిన ఎన్నికల్లో గ్రేట్ బ్రెగ్జిట్ కొన సాగిస్తాం అన్న హామీతోనే 80 సీట్ల ఆధిక్యంతో అధికారంలోకి వచ్చింది. యూరోపియన్ యూనియన్ పార్లమెంటులో విడాకులు తీసుకున్న తర్వాత నుంచి రాజకీయంగా బ్రిటన్ అస్థిరంగానే ఉందని చెప్పాలి. సొంత ఆర్థికవ్యవస్థ, సొంత విధానాలు, సొంత వాణిజ్య దౌత్యబంధాలు ఏర్పాటు చేసుకోవడంలోనే నిమగ్నం అయింది. వర్సిటీ స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవరుచుకున్న అలెగ్జాండర్ బోరిస్ డి పెఫెల్ జాన్సన్ ఎటన్ కళాశాల తర్వాత ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల్లో చదివి విద్యార్థి నేతగా కూడా కొనసాగారు. తర్వాత నుంచి టైమ్స్ పత్రికలో చేరి అక్కడ యాజ మాన్య ఆగ్రహానికి గురయ్యారు. టైమ్స్ నుంచి వైదొలిగి టెలిగ్రాఫ్ పత్రికకు బ్రస్సెల్స్ ప్రతినిధిగా కూడా పనిచేసిన బోరిస్ అక్కడి నుంచి 1990లో యూరో సానుకూల వాదం బలపడుతున్న రోజుల్లోనే ఆయన కన్సర్వేటివ్ పార్టీ వైపు ఆసక్తి చూపించారు. అంతేకాకుండా బ్రిటన్ సార్వభౌమత్వానికి మచ్చతెచ్చే విధంగా యూరోపియన్ యూనియన్ ఫెడరల్ మెగా దేశంగా ప్లాన్‌చేస్తోందని తెలిసి కొంత వ్యతిరేకించారు. అనైతిక వైవాహిక బంధాలున్నాయన్న ఆరోపణలపై 2004లోనే ఎంపిగా ఎన్నికయిన బోరిస్‌ను ఆనాటి మైఖేల్ హోవార్డ్ తన షాడో కేబినెట్ నుంచి తొలగించారు. 2008నుంచి 2016వరకూ లండన్ మేయర్‌గా పనిచేసిన బోరిస్ జాన్సన్ యూరోపియన్ యూనియన్ సానుకూల నేతగా కొనసాగారు. అటు పిమ్మట బ్రిటన్‌లో నిర్వహించిన బ్రెగ్జిట్ రిఫరెండంలో సానుకూల మెజార్టీ ఎక్కువ రావడంతో అనివార్యంగా బ్రిటన్ యూరోపియన్ యూనియన్ నుంచి వైదొల గాల్సి వచ్చింది. బ్రెగ్జిట్ వ్యవహారంతోనే అప్పటికి ఇద్దరు ప్రధానులు మారారు. డేవిడ్ కేమరూన్, ఆ తర్వాత థెరిస్సామే తర్వాత బ్రెగ్జిట్ తీర్మానం నెగ్గి స్తామన్న పట్టుదలతో బోరిస్ జాన్సన్ మూడో వ్యక్తిగా వచ్చారు. అయినా కూడా ఏడాది కంటే తక్కువ కాలంలోనే పార్టీగేట్ కుంభకోణం, ఇతరత్రా ఆరో పణలతో ఆయన పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఇపుడు పార్లమెంటు సభాహక్కుల కమిటీ ఏకంగా ఆయనపై విచారణ చేసేందుకు నోటీసులు జారీ చేయడంతో బోరిస్ ఎంపి పదవికి సైతం రాజీనామా చేయకతప్పలేదు. అప్రతిహతంగా ఎన్నికవుతూ వచ్చిన బోరిస్ ఇపుడు భవిష్యత్తు రాజకీయ వ్యూహం ఏమిటన్నది కన్సర్వేటివ్ లకు సైతం అంతుబట్టకుండా ఉంది. ●




బోరిస్ జాన్సన్

# జీవో 111 ఎత్తివేత ఎవరికి లాభం?



**మన్నారం నాగరాజు**

హైదరాబాద్ మహా నగరం శివారు ప్రాంతాల్లో ఉన్న వందేళ్లనాటి రెండు పెద్ద చెరువు లకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత కీలకమైన చర్య తీసుకోవడం సర్వత్రా విమర్శలు వ్యక్తం అవు తున్నాయి. ఆ పెద్ద చెరువుల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో నిర్మాణాలను నియంత్రించే జీవో 111ను వెనక్కు తీసుకుంటామని గతంలో ఆయన అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో గండిపేటగా పిలిచే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువుల భవిష్యత్తు ఎలా మారబోతోంది? ఇక హైదరాబాదీలకు వాటి నీళ్లు అక్క ర్లేదా? అన్న అంశంపై ప్రస్తుతం అందరి మెదళ్లని తొలచివేస్తున్న ప్రశ్నలు. ఆ విషయాలపై స్పష్టత రావాలంటే మనకు అసలు ఆ చెరువులు ఎందుకు అక్కడ నిర్మించాల్సి వచ్చిందో తెలుసుకోవా ల్సిన అవసరం మనందరిపైన ఎంతగానో ఉన్నది. వాస్తవానికి జంట జలాశయాలుగా హైదరాబాదీలు పిలిచే ఈ రెండూమానవ నిర్మితాలే.1908 మూసీ వరదల తరువాత నిజాం రాజు అప్పటి ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి, మూసీ నదిపై సమగ్ర నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా ఈ జలాశయాలు నిర్మించి వరద నీటిని నిల్వ చేస్తూనే, హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించే ఏర్పాటు చేశారు. దాదాపు వందేళ్ల నుంచి ఈ జలాశయాలు హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీరుస్తూ వచ్చాయి. అయితే అసలు జీవో 111 ఎలా వచ్చింది? నిజానికి జీవో 111 ప్రభుత్వ సొంత ఆలోచన కాదు. దాని వెనుక ఒక కథ కూడా ఉంది. పరిశ్రమల ఏర్పాటుపై సరైన నిబంధనలు లేని, అమలు కాని రోజుల్లో 1990ల మధ్యలో ఇది జరిగింది. సురానా ఇండస్ట్రీస్ అనే సంస్థ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) నుంచి కాస్ట్రాయిల్ కాంప్లెక్స్ అనే టెక్నాలజీని తీసుకుని దాని తయారీ పరిశ్రమను గండికోట దగ్గర ఏర్పాటు చేసింది. అక్కడ వారి సొంత స్థలం ఉండడంతో ఫ్యాక్టరీ కట్టారు. కానీ అది రసాయన పరిశ్రమ కావడంతో హైదరాబాద్‌కు తాగునీరిచ్చే గండిపేట దగ్గర రసాయన పరిశ్రమ నిర్మించకూడదంటూ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ నుంచి ప్రొఫె సర్ ఎంవి నాయుడు హైకోర్టుకు వెళ్లారు. కానీ హైకోర్టు తీర్పు పరిశ్రమకు అనుకూలం గా వచ్చింది. దీంతో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. 'ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్' వాదనను సుప్రీంకోర్టు అంగీకరించింది. జంట జలాశయాల చుట్టూ నిర్మాణాలపై కఠిన ఆంక్షలు పెట్టాలని ఆదేశాలిచ్చింది. అప్పట్లో సిపిఎంబి కూడా అక్కడ ఒక ల్యాబ్‌ను నిర్మిం చింది. కానీ తర్వాత దాన్ని అక్కడ నుంచి మార్చేసింది. ఇలా సుప్రీం తీర్పుకు అనుకూలంగా జీవో 111 వచ్చింది. ముందుగా 1994లో జీవో 192 తెచ్చారు. దాన్ని 1996లో సవరించి జీవో 111గా మార్చారు. దీని ప్రకారం ఆ చెరువుల పరిధిలోని లే అవుట్లలో 60 శాతం ఖాళీ స్థలం వద లాలి. గ్రామ కంఠం మినహా మిగిలిన చోట్లా భూమిలో 10 శాతమే నిర్మాణాలు ఉండాలి. చుట్టుపక్కల క్రిమిసంహారక మందుల వినియోగంపై పరిశీలన ఉండాలి. జి+2 అంతస్తుల కంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు. ఇలా ఆ జీవోలో చాలా నిబంధనలు ఉన్నాయి. అయితే ఒకప్పుడు హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాలకు ఈ చెరువుల నీరు వెళ్లేది. కానీ కృష్ణా, గోదావరి నీరు అందుబాటులోకి వచ్చాక నీటి ప్రాధాన్యత కాస్త తగ్గింది. అయినప్పటికీ నీటి సరఫరా కొనసాగుతుంది. అలాగే వరద నీటి నిల్వ సామర్థ్యం కూడా ఉంది. ఇప్పటికీ ఈ చెరు వులు పచ్చగా, కాలుష్యానికి దూరంగా ఉన్నాయి. మొత్తం 7 మండలాల్లోని 83 గ్రామాల్లో భూముల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని 47 గ్రామాలు, మొయినా బాద్‌లోని 20 గ్రామాలు, చెవెళ్లలో ఆరు, శంకరపల్లిలో మూడు,




రాజేంద్రనగర్‌లో మూడు, షాబాద్‌లో రెండు, కొత్తూరులో ఒక గ్రామంపై ఈ జీవో ప్రకారం ఆంక్షలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ భూములు చేతులు మారడం వంటి వాటిని పక్కనబెడితే పర్యా వరణ పరంగా ఆ రెండు జలాశయాలు అత్యంత కీలకమైనవిగా చెబుతారు. మూసీ ప్రవాహం వరద నియంత్రణపరంగా, తాగు నీటి సరఫరా పరంగా, భూగర్భ జలకాలుష్యం పరంగా అనేక రకాలుగా వీటి పరిరక్షణ అత్యంత ముఖ్యం అనేది పర్యావరణ వేత్తల మాట. కుండపోత వానలు, వరదల నుంచి కాపాడేవి ఇవే. వాటి చుట్టుపక్కల అక్రమ కట్టడాలను ఆపకుండా జీవోనే తీసేస్తే ఎలా? అంటూ ఎంతో మంది పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మల్లన్నసాగర్ నీరు సరిపోతాయని ముఖ్యమంత్రి వాదిస్తున్నారు. అసలు హైదరాబాద్‌కు ఎంత నీరు కావాలి? రానున్న దశాబ్దాల్లో నీటి లభ్యత ఎలా మారుతుంది? నది నీరు ఎలా వస్తుంది? దానికి ఏర్పాట్లేంటి? ఈ లెక్కల అధ్య యనం లేకుండా కేవలం మల్లన్న సాగర్‌ను చూపించి ఈ రెండు చెరువులను నాశనం చేస్తారా?అంటూ సాగు, తాగు నీటి వనరుల రంగనిపుణులు హెచ్చరించారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పలుమార్లు ఈజీవో 111 ఎత్తివేతపై ఎంతగానో చర్చ సాగింది. అందుకే వైఎస్ఆర్ హయాంలో 2016లో దీనిపై కమిటీ వేశారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఈ జీవో ఎత్తేయాలని ప్రయత్నించారు. కానీ కుదరలేదు. అయితే పూర్తిగా జీవో ఎత్తేయ కుండా మధ్యేమార్గంగా ఒక పరిష్కారం కని పెట్టే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. మొత్తం నిర్మాణాలు అనుమతించకుండా గ్రీన్ జోన్ తరహా ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ జీవో పరిధిలో దాదాపు 538 చద రపు కిలోమీటర్ల భూమి ఉంది. ఇది హైదరాబాద్ నగర విస్తీర్ణం కంటే కాస్త తక్కువ. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. అంటే తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి కోసం సేకరించిన భూమి కంటే ఇది నాలుగు రెట్లు ఎక్కువ. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18వేల ఎకరాలకుపైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. దీన్ని జీవో సడలింపు వెనుక ఉన్న మరో కారణంగా చెబుతున్నారు. ఈ జీవో ఉన్నప్ప టికీ వాస్తవానికి ఆ ప్రాంతంలో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్నా యి. అనేక రాజకీయ వివాదాలూ వచ్చాయి. అటు గ్రామస్తులు, వ్యాపారుల పోరాటం జాతీయ హరిత ట్రిబ్యునల్ వరకు వెళ్లింది. ఈ జీవోను సమీక్షించడానికి ఎన్జీటీ మూడేళ్ల కింద నిర్ణయం తీసుకుంది. జీవో విడుదల చేయడమే అశాస్త్రీయంగా జరిగిందని మరోవైపు స్థానికులు వాదిస్తున్నారు. చెరువులతో సంబంధం లేని దూరంగా ఉన్న ప్రాంతాలనూ జీవోలో కలిపారని, సరైన సర్వే జరగలేదనీ వారు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌తో సమానమైన పట్టణీకరణ తమ ప్రాంతంలో లేదని గ్రామస్తులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.అయితే ఎలాంటి పరిమితులులేకుండా జీవోను ఎత్తేస్తే ఈ రెండు చెరువులూ మరోహుస్సేన్‌సాగర్‌లా తయారవుతాయని పర్యావరణవేత్తలు అంటున్నారు. ఈ జీవో వల్ల వ్యవసాయానికి సమస్యలేదు.కేవలం భూవ్యాపారం కోసమే ఈ జీవోను తొలిగిస్తు న్నారని ప్రభుత్వపెద్దలు వాదిస్తున్నారు. ఇదికోర్టు కేసులతో ముడి పడిన అంశం.అంత తేలికగా తెగదు. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. 111ఎత్తేయడంపై సుప్రీంకోర్టు 2001లో ఇచ్చిన తీర్పును అతిక్రమించడమేనని రాజేంద్రసింగ్ చెబుతున్నారు. హించ్ లాల్ వర్సెస్ కమలాదేవి కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సయీద్ షా ఖాద్రీ, జస్టిస్ ఎస్ఎస్ ఫుఖాన్‌ల బెంచ్ 2001లో హిమాయత్‌సాగర్,గండిపేటల క్యాచ్‌మెంట్ ఏరియాను పరిరక్షిస్తూ తీర్పునిచ్చారని ఆయన గుర్తు చేస్తున్నారు. కాళేశ్వరం నుంచి లిఫ్ట్ చేయడం ద్వారా రానున్న వందేళ్ల వరకు కూడా ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదని,అందుకోసం భారీగా ఖర్చుచేయాల్సిఉంటుందని హెచ్చ రిస్తున్నారు. వర్షాలతో సహజ ప్రవాహం,గ్రావిటీ ద్వారా వచ్చేనీటి ని వదులకొని భారీఖర్చుతో నీటిని ఎత్తిపోయడం అర్ధరహితమని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు. సహజ వనరుల పరిరక్షణ రాష్ట్రప్రభుత్వాల రాజ్యాంగ బాధ్యత అని, తెలంగాణ ప్రభుత్వం ఈ బాధ్యత నుంచి తప్పించుకుంటోంది. రాష్ట్ర సర్కార్ నిర్ణ యంపై తాము సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని పలు వురు ఇప్పటికే బహిర్గతంగా ప్రకటిస్తున్నారు. 111ను రద్దు చేయ డంపై కాంగ్రెస్ సైతం తీవ్రంగా మండిపడుతున్నది. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 186, మృతి జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,49,92,648

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్10: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 186కేసులు నమోదయ్యాయి. మృతి నమోదుకాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,92,648కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,58,259 మంది కోలుకోగా 2501మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,888 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు1.18శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,69,489కి చేరగా,80,20,783 మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 69,06,677కి చేరింది. అందులో 68,33,418 మంది కోలుకున్నారు. 71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,512కిచేరింది. అందులో 40,48,084 మంది కోలుకు న్నారు. 40,356మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 36,10,537కి చేరింది. అందులో 35,72,434మంది కోలుకున్నారు. 38,080 మంది మరణించారు.

## బిజెపి అసహనానికి ఇదే నిదర్శనం: చిదంబరం



**న్యూఢిల్లీ, జూన్ 10:** ఒడిశా రైలు ప్రమాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్రమోడీకి ఇటీవల లేఖ రాశారు. దీన్ని కర్ణాటకకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలు తీవ్రంగా విమర్శించారు. బిజెపి ఎంపీల విమర్శలపై తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తీవ్రంగా స్పందించారు. బిజెపి ఎలాంటి విమర్శలను సహించలేదని చెప్పడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఖర్గే రాసిన లేఖకు ప్రతిస్పందనగా బిజెపి ఎంపీలు విడుదల చేసిన లేఖలో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. సిబిఐ ఉన్నది నేరాలపై విచారణ జరపడానికని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే అన్నారు. రైలు ప్రమాద ఘటనలపై దర్యాప్తు చేయడం సిబిఐ పని కాదన్నారు. సాంకేతిక, వ్యవస్థాగత, రాజకీయ వైఫల్యాలను సిబిఐ తేల్చలేదన్నారు. అలాగే రైల్వే భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నామంటూ ఇప్పటి వరకు చెబుతూ వచ్చిన ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లమైందని విమర్శించారు. దీనిపై బిజెపి ఎంపీలు తేజస్వీ సూర్య, పిసి మోహన్, మునిస్వామి, సదానంద గౌడ ఘాటుగా స్పందించారు. వాట్సప్ యూనివర్సిటీ నుంచి వచ్చిన సమాచారంతో ప్రధానికి లేఖ రాయడం ఖర్గే స్థాయి నేతకు తగదని విమర్శించారు. బిజెపి ఎంపీల విమర్శలపై చిదంబరం స్పందిస్తూ, ఇది బిజెపి అసహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాజ్య సభలో ప్రతిపక్ష నేతగా ప్రధానికి లేఖ రాసే హక్కు ఖర్గేకు ఉందన్నారు. ప్రజా స్వామ్యంలో అలాంటి లేఖలకు ప్రధాని స్వయంగా స్పందిస్తారని ప్రజలు ఆశిస్తారని అన్నారు. కానీ మన ప్రజాస్వామ్యంలో మాత్రం ఇలాంటి లేఖలకు బదులివ్వడం తగదని ప్రధాని భావిస్తారని విమర్శించారు. పైగా దీన్ని బిజెపి ఎంపీలు తమ భుజాలపై వేసుకొని స్పందించడం ఏ మాత్రం సరికాదని అన్నారు.

# ఎన్‌సిపికి ఇద్దరు వర్కింగ్‌ప్రెసిడెంట్ల నియామకం

**● కుమార్తె సుప్రియాసూలే, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌కు కొత్తబాధ్యతలు ● అజిత్‌ను పక్కనపెట్టిన పవార్**




**న్యూఢిల్లీ, జూన్ 10:** ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ పార్టీ కార్యవర్గాన్ని ప్రక్షాళనచేసారు. పార్టీ 25వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈమార్పులు చేర్పులకు అంగీకారం తెలిపారు. పిఎం సంగ్మాతో కలిసి 1999లో పవార్ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి మహారాష్ట్రలో అప్రతిహతంగా కొనసాగుతున్న ఎన్‌సిపికి ఇటీవలే తన మేనల్లుడు అజిత్‌పవార్‌తో కొంతమేర చిక్కులు వచ్చాయి. తదనంతరం ఆయన మళ్లీ ఎన్‌సిపిలోకే రావడం ఎంవిఎ ప్రభుత్వంలో డిప్యూటి సిఎంగా కూడా పనిచేయడం వంటి సంఘటనలుజరిగాయి. అయితే పార్టీ ప్రక్షాళనలో ఇపుడు శరద్‌పవార్ తన సోదరుడు అజిత్‌ను పక్కన పెట్టారు. ఆయన స్థానంలో పవార్ కుమార్తె సుప్రియా సూలే, గతంలో కేంద్ర మంత్రిగాపనిచేసిన ప్రఫుల్‌పటేల్ లను వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నియమించారు. అంతేకాకుండా పటేల్‌కు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, గోవా రాష్ట్రాల బాధ్యతలను అప్పగించారు. అలాగేతన కుమార్తె సుప్రియాసూలేకు మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, మహిలలు, యువత, లోక్‌సభ సమన్వయం బాధ్యతలను అప్పగించారు. వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా ఆమె ఈ బాధ్యతలునిర్వహిస్తారని పవార్ మీడియాకు తెలిపారు. వీరితోపాటే పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేకు ఒడిశా, పశ్చిమబెంగాల్, రైతులు, మైనార్టీ విభాగం బాధ్యతలు అప్పగించారు. పార్టీపరంగా అజిత్‌పవార్ సమక్షంలోనే శరద్‌పవార్ ఈప్రకటన చేసారు. మహారాష్ట్రలోని బారామతినుంచి సుప్రియాసూలే ఎంపిగా కొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలపట్ల ఆమె సంతోషం వ్యక్తంచేస్తూ పార్టీకి మరింత అంకితభావంతోపనిచేస్తానన్నారు. ఎన్‌సిపి వార్షికోత్సవం సందర్భంగా తనతోపాటు ప్రఫుల్‌పటేల్ ఇద్దరూ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎన్నికయ్యామని, పార్టీకి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఎంతోనమ్మకంతో తనపై ఉంచి బాధ్యతలను శక్తివంచనలేకుండా నిర్వర్తిస్తానని చెప్పారు. ఎన్‌సిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులనుంచి కూడా తనకు గతంలో మంచి మద్దతు లభించిందని, భవిష్యత్తులోకూడా కొనసాగుతుందని ఆకాంక్షించారు. అలాగే పవార్ జాతీయ అధ్యక్షుడిగా చేసిన రాజీనామాను వెనక్కితీసుకున్నారు. ఆయన నిర్ణయంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో నిరసనలు ఆందోళనలు వ్యక్తంచేసారు. పవార్ ఆఫర్‌ను తిరస్కరించిన పార్టీ కమిటీ ఆయనే అధ్యక్షుడుగా కొనసాగాలని తీర్మానించింది. మీరు చూపించిన ఆదరాభిమానాలను కాదనలేనని, మీపై ఉన్న గౌరవంతోనే రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పవార్ తెలిపారు. శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్‌కు ఈ కార్యవర్గంలో ఎలాంటి బాధ్యతలను అప్పగించలేదు. అయితే అజిత్ ఎంతమాత్రం నిరాశపడలేదని, మహారాష్ట్రకోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన మద్దతుదారులు చెపుతున్నారు. అంతేకాకుండా పటేల్, సుప్రియాసూలేలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు అజిత్‌పవార్ ఎన్‌సిపినుంచి బయటకు వచ్చి బిజెపితో చేతులు కలుపుతారన్న వార్తలు గుప్పుమన్నాయి. అయితే ఆ తర్వాత అజిత్ స్వయంగా తాను కాషాయదళంలో చేరడంలేదని స్పష్టతనివ్వడంతో ఆ పుకార్లకు తెరపడింది.

## డికె శివకుమార్ పాదయాత్ర కేసు రద్దు



**బెంగళూరు, జూన్ 10:** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద నమోదైన కేసుల నుంచి ఆయన ఒక్కొక్క కేసు నుంచి విముక్తి పొందుతున్నారు. కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్‌పై నమోదు అయిన ఒక కేసును కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. అయితే మరో రెండు కేసుల్లో స్టే విధించింది. ప్రస్తుతానికి డికె శివకుమార్ హైకోర్టు ఆదేశాలతో ఊపిరిపీల్చుకున్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే డికె కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది. తమిళనాడు సరిహద్దుల్లో మేకే దాటు డ్యామ్ నిర్మాణ ప్రాజెక్టును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో డికె శివకుమార్‌చేపట్టిన పాదయాత్రతో కరోనా నిబంధనలను ఉల్లంఘించి అంటువ్యాధులు వ్యాపింప చేసినట్లు ఆరోపిస్తూ ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మీద బెంగళూరులోని ఉప్పరపేట పోలీస్ స్టేషన్‌లో గతంలో కేసు నమోదైంది. ఆ కేసును కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు జస్టిస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై దాఖలైన ఫిర్యాదును రద్దుచేయాలని డికె శివకుమార్ హైకోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో డికె శివకుమార్ మీద దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమోదించింది. అదే సమయంలో కొవిడ్ నిబంధ నలను ఉల్లంఘించారనే ఆరోపణలపై ప్రకృతి విపత్తు నిర్వహణ చట్టం కింద కనకపుర టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బెంగళూరు లోని హలసూరు పోలీస్ స్టేషన్ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల విచారణ వాయిదా వేసిన కోర్టు ఆ రెండు కేసుల్లో స్టే విధించింది. తదుపరి చట్టపరమైన చర్యలను కోర్టు వాయిదా వేసింది. మరోవైపు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు మండ్యలో ప్రజాధ్వని యాత్ర సందర్భంగా కార్యకర్తలపై రూ.500 నోట్లు విసిరిన కేసుకు సంబంధించి మండ్య రూరల్ పోలీస్ స్టేషన్‌లో దాఖలు చేసిన పిటిషన్ కేసును ఉపసంహరించు కున్నారు. కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టుకు పోలీసులు బి రిపోర్టు సమర్పించడంతో డికె శివకుమార్ మీద నమోదు చేసిన కేసు ఉపసంహరించుకున్నారు. మేకేదాటు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022 జనవరి 9 నుంచి 10 రోజుల పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. నడక సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, అంటువ్యాధి వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలపై కర్ణాటక అంటు వ్యాధుల నివారణ చట్టంకింద డికె శివకుమార్ మీద కేసు నమోదుచేయబడింది.



## ఒకే రన్‌వేపైకి రెండు విమానాలు..

**టోక్యో, జూన్ 10:** జపాన్ రాజధాని టోక్యోలోని ఓ ప్రధాన విమానాశ్రయంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రన్‌వేపై రెండు కమర్షియల్ విమానాలు ప్రమాదవశాత్తూ ఒకదాన్నొకటి తాకాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని అధికారులు వెల్లడించారు. టోక్యోలోని హనేడా ఎయిర్‌పోర్టులో స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాంకాక్ బయల్దేరిన థాయ్ ఎయిర్‌వేస్ ఇంటర్నేషనల్ విమానం, తైపీకి బయల్దేరిన ఇవా ఎయిర్‌వేస్ విమానం రన్‌వేపై ఒకేసారి వచ్చి ఒకదాన్నొకటి తాకాయి. దీంతో పైలట్లు వెంటనే అప్రమత్తమై విమానాలను నిలిపి వేశారు. ఒకే రన్‌వేపై రెండు విమానాలు నిలిపిన దృశ్యాలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలుకాలేదు. అయితే ఈ విమానం వింగ్‌లెట్ స్వల్పంగా దెబ్బతింది. ఆ వింగ్ బాగాలు రన్‌వైపై పడ్డాయి. కాగా ఈ ప్రమాదానికి గలకారణాలు తెలియరాలేదు. రెండు విమానాలను ఒకేసారి రన్‌వైపైకిఎలా అనుమతించాలన్న దానిపై స్పష్టతలేదు. దీనిపై ఎయిర్‌లైన్ సంస్థలు గానీ,ఎయిర్‌పోర్టు అధికారులు గానీ స్పందించలేదు. ఈ విమానాశ్రయంలో నాలుగు రన్‌వేలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఘటనజరిగిన రన్‌వేను తాత్కాలి కంగామూసి వేశారు. దీంతో కొన్ని విమానాల రాకపోకలు ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.



## సెలవులో ఉన్న టీచర్లకు రిటైర్మెంట్!

### ఉత్తరాఖండ్ కీలక నిర్ణయం

**డెహ్రాడూన్, జూన్ 10:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధులకు హాజరుకాకుండా సుదీర్ఘకాలం సెలవులో ఉన్న టీచర్లతో పదవీ విరమణ చేయించనుంది. వారి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ధన్ సింగ్ రావత్ ఇటీవల ప్రకటించారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలలు అంతకంటే ఎక్కువ కాలం నుంచి స్కూళ్లకు రాకుండా విధుల నుంచి తప్పించుకుంటున్న ఉపాధ్యాయుల జాబితాను తయారుచేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఇలాంటి వారు దాదాపు150 మంది ఉన్నారని, వారందరితో పదవీ విరమణ చేయించాలని సర్కారు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. జాబితా పూర్తయిన తర్వాత వారికి రిటైర్మెంట్ ఇచ్చి కొత్త నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొండల ప్రాంతంలో ఉన్న జిల్లాల్లో నియామకాలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో చాలా మంది విధులకు రావట్లేదు. రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని చెబుతూ చాలా మంది దీర్ఘకాల సెలవులను తీసుకుంటున్నట్లు విద్యాశాఖ అధికారిక వర్గాలు తెలిపాయి. కొందరైతే జీతం లేని సెలవుల ఆప్షన్ కింద సంవత్సరాల తరబడి విధులకు గైర్హాజర వుతున్నట్లు తేలింది. అయితే ఇలా సుదీర్ఘకాలం సెలవుల్ల ఉన్న వారికి స్వచ్ఛంద పదవీ విరమణ సదుపాయం ఉన్నప్పటికీ, చాలా మంది రిటైర్మెంట్ తీసుకోకుండానే సెలవులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో ఈ తప్పనిసరి రిటైర్మెంట్ నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

## జులై 1 నుంచి అంత్యోదయ కార్డుదారులకు ఉచితంగా పది కిలోల బియ్యం

**కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య**

**మైసూరు, జూన్ 10:** అన్న భాగ్య పథకం కింద అంత్యోదయ కార్డుదారులకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఉచితంగా 10 కిలో బియ్యం సరఫరా చేయనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య శనివారం తెలిపారు. ఈ పథకాన్ని మైసూరు జిల్లాలో వచ్చే నెల 1 నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన అన్నారు. అదేరోజు.. 'గృహజ్యోతి' పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటును కలబురగిలో ప్రారంభిస్తామన్నారు. ఇక్కడికి సమీపంలోని సుత్తూరు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక సిద్దరామయ్య ఈ జిల్లాలో తొలిసారిగా పర్యటిస్తున్నారు. కాగా, గృహలక్ష్మి పథకం కింద ఈ నెల 15 నుంచి మహిళలకు నెలవారి ప్రోత్సాహం కింద రూ. 2000 ఇవ్వనున్నట్లు ఇందుకోసం నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ పథకం ఈ యేడాది ఆగస్టు 15 నుంచి బెలగావిలో లాంచనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య వివరించారు. ఎన్నికల్లో తాము ఏమైతే వాగ్దానాలు చేసామో వాటికికార్యరూపం ఇవ్వడం మొదలు పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన అయిదు హామీల్లో మొదటిది. శక్తి పథకం కింద రాష్ట్ర రవాణా బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఆదివారం ఉదయం 11-00 గంటలకు విధానసౌధ వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీసిఎం డి.కె.శివకుమార్, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు.
మరో హామీ యువ నిధికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్దరామయ్య మాట్లాడుతూ.. 2022-23 విద్యా సంవత్సరంలో పట్టభద్రులై ఉండి గత ఆరు నెలలుగా నిరుద్యోగులుగా ఉన్న వారు ఈ నిరుద్యోగ భృతి ప్రయోజనానికి అర్హులు అని అన్నారు. అయితే నిరుద్యోగులు తమకు ప్రభుత్వ లేదా ప్రయివేటు రంగాల్లో ఉద్యోగం లభించిన తర్వాత వారికి లభిస్తున్న నిరుద్యోగ భృతిని నిలిపివేస్తారు. ఆ మేరకు నిరుద్యోగ యువకుల నుంచి నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ముందే డిక్లరేషన్లు తీసుకుంటామని, తద్వారా ఈ పథకం దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. రుతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాకాలానికి ముందుగా కురిసే వానలు పడకపోవడంతో రాష్ట్రంలో తాగునీటి తాజా పరిస్థితిని సమీక్షించేందుకు సోమవారం బెంగళూరులో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. జిల్లాల్లో నీటి సమస్యపై జిల్లాల డిప్యూటీ కమిషనర్లతో విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తానని అన్నారు.
ప్రభుత్వ స్థలాల మంజూరు అంశాన్ని రెవెన్యూ మంత్రి కృష్ణబైరెగౌడ చేపడతారని సిఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో మైసూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి హెచ్‌సి మహదేవప్ప, చామరాజనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే యతీంద్ర, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రపంచదేశాల్లో 69.01 కోట్లకు పెరిగిన కేసులు

### 68.90 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, జూన్ 10:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు పెరుగుతున్నారు. మరోపక్క రికవరీలు కూడా ఆశాజనకంగా ఉంటున్నాయి. కొత్తకేసులతోపోలిస్తే రికవరీలు శరవేగంగాపెరుగుతుండటం కొంత ఉపశమనం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 69.01 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.90 లక్షలమంది చనిపోయారు. మరో 37,637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతంఅవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి వైరస్‌సోకి 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6014 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కేసులురాగా 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,234 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం 6.87కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56లక్షలమందిచనిపోయారు. మరో 10,104 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,30,802 మందిపరిస్థితి ఆందోళనకరంగామారింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,562మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,511 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,38,314 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# ఆసియా క్రీడలు బహిష్కరిస్తాం

### కేంద్ర మంత్రికి రెజ్లర్ల అల్టిమేటమ్

### బ్రిజ్‌భూషణ్‌ను తొలగించాలని డిమాండ్

### లైంగిక వేధింపులు నిజమే..రిఫరీ జగ్‌బీర్




**న్యూఢిల్లీ, జూన్ 10:** రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోతే తాము ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడలను బాయ్‌కాట్ చేస్తామని నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్రానికి అల్టిమేటమ్ ఇచ్చారు. రెండునెలలుగా తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నామని, అన్నివర్గాల మద్దతు ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం మద్దతు ఇవ్వడంలేదని వారు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 15వరకూ కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ సమయం ఇచ్చారని, తర్వాత భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రోజు రోజుకూ మానసికంగా ఎంత బాధపడుతున్నామో ప్రభుత్వానికి అర్థం కావడంలేదన్నారు. హర్యానాలోని సోనిపట్‌లో రైతులు నిర్వహించిన ఖాప్ పంచాయత్‌లో రెజ్లర్లు పాల్గొన్నారు. స్టార్ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్ వినేశ్ ఫొగాట్‌లు ఈ పంచాయత్‌కు హాజరయ్యారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సంబంధించిన విషయాలను ఖాప్‌పంచాయత్‌లో రైతులతో పంచుకున్నారు. తాను భజరంగ్, వినేశ్ ముగ్గురం ఒక్కటిగానే ఉన్నట్లు సాక్షిమాలిక్‌చెప్పారు. ఎప్పటికీ ఇలాగే ఉంటామని ఆమె తెలిపారు. క్రీడలమంత్రితో ఐదు గంటలపాటు సమావేశం అయిన రెజ్లర్లు తమ డిమాండ్లను చెప్పారు. రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన కేంద్ర మంత్రి 15లోగా బ్రిజ్‌భూషణ్‌పై విచారణపూర్తిచేస్తామని చెప్పారు. అయితే లిఃతపూర్వక హామీలో ఆయన అరెస్టును మాత్రం స్పష్టంచేయలేదు. ఈ ఆరోపణలపై ఏర్పాటయిన ప్రత్యేక కమిటీ 180మందికిపైగా విచారణజరిపింది. మహిళా రెజ్లర్ సంగీతాఫొగాట్‌ను తీసుకెళ్లి బ్రిజ్‌భూషణ్ ఇంటివద్ద ఏవిధంగా వేధించాడన్న అంశంపై విచారించారు. పోలీసులు సీన్ రిక్రియేషన్‌కోసం వెళితే రెజ్లర్లు రాజీకోసం వెళ్లారన్న వార్తలపై వీరంతా అసహనం వ్యక్తంచేసారు. బ్రిజ్‌భూషణ్ అధికార బలానికి నిదర్శనమని సాక్షిమాలిలక్ అన్నారు. పోలీసులు తమపై విరుచుకుపడే బదులు బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టుచేస్తే న్యాయం జరుగుతుందన్న ఆశ ఉంటుందని వినేశ్‌ఫొగట్ పేర్కొన్నది.

**నేడు బ్రిజ్‌భూషణ్ భారీ ర్యాలీ:** ఇదిలా ఉంటే రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో భారీ ర్యాలీని నిర్వహించనున్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం విజయవంతమైన తొమ్మిదేళ్లపాలన సందర్భంగా ఆయన ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, బిజెపి కార్యవర్గ నాయకులు, బ్లాక్‌చీఫ్‌లు, మున్సిపాలిటీలు,కౌన్సిలర్లు, జిల్లాపంచాయత్ సభ్యులు జిల్లా పంచాయత్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఈర్యాలీలో పాల్గొని విజయవంతంచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు అయోధ్యలో జనచేతనా మహార్యాలీ నిర్వహించ తలపెట్టినా పోలీసులు అనుమతించలేదు. 11వ తేదీ ర్యాలీకి మధ్యప్రదేశ్ ఉన్నత విద్యాశాఖమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారని బ్రిజ్‌భూషణ్‌ప్రకటించారు.

**బ్రిజ్‌భూషణ్ అసభ్యప్రవర్తన నిజమే:** రెజ్లర్లపట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందని అంతర్జాతీయ రిఫరీ జగ్‌బీర్ స్పష్టంచేసాడు. రెజ్లర్లపట్ల బ్రిజ్‌భూషన్ ఎలా వ్యవహరించేవాడో తాను స్వయంగా చూసానని చెప్పాడు. అయితే మైనర్ రెజ్లర్ తండ్రి యూటర్న్‌పై తానేమీ స్పందించనని చెపుతూ మహిళా రెజ్లర్లపట్ల అనుచితంగాను, అసభ్యంగాను ప్రవర్తించేవారని జగ్‌బీర్ వెల్లడించారు. ఈనేపథ్యంలో పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై లోతుగా దర్యాప్తును చేపట్టారు.

## 35కుపైగా యుద్ధ విమానాలతో విన్యాసాలు.. సత్తాచాటిన నౌకాదళం!

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారత నౌక దళం తన సత్తాను మరోసారి చాటుకుంది. రెండు యుద్ధవిమాన వాహక నౌకలతోపాటు జలంతర్గాములు, ఇతర యుద్ధనౌకల కార్యకలాపాలను ఏకకాలంలో సమన్వయం చేస్తూ ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్స్'ను విజయవంతంగా నిర్వహించింది. అంటే రెండు వాహక నౌకలతో కూడిన యుద్ధ బృందంతో ఏకీకృత కార్యకలాపాలు నిర్వహించడం. అరేబియా సముద్రంలో ఈ మేరకు విన్యాసాలు చేపట్టింది. దీనికి సంబంధించిన ఫొటోలను భారత నౌకాదళం ట్విట్టర్ వేదికగా పంచుకుంది.' భారత నౌకాదళం అరేబియా సముద్రంలో 35కుపైగా యుద్ధ విమానాలతో ట్విన్ క్యారియర్ సిబిజి ఆపరేషన్'లు చేపట్టింది. ఈ కార్యకలాపాలు దేశ ప్రయోజనాలను పరిరక్షించడంలో నౌకాదళ నిబద్ధతను చాటి చెబుతూనే, సముద్ర జలాల్లో వైమానిక సేవల దీటైన సామర్థ్యాన్ని ప్రదర్శిసాయి. రెండు వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లతో పాటు ఇతర యుద్ధనౌకలు, జలాంతర్గాములు ఇందులో భాగమయ్యాయి. వీటి కార్యకలపాల మధ్య ఏకీకరణ, సముద్ర ఆధారిత వైమానిక శక్తికి, సముద్ర జలాల్లో భారత్ సామర్థ్యానికి బలమైన నిదర్శనం' అని నౌకాదళం పేర్కొంది.

## గంజాయితో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో కూల్చివేత




**అమృత్‌సర్, జూన్ 10:** పాకిస్థాన్‌వైపునుంచి డ్రగ్స్‌తో వస్తున్న డ్రోన్‌ను పంజాబ్ సరిహద్దుల్లో భద్రతాదళాలు కూల్చివేసాయి. సరిహద్దుల్లో పహారాకాస్తున్న బిఎస్ఎఫ్ బృందాలు డ్రోన్ రాకను గుర్తించారు. అమృత్‌సర్ గ్రామంలోని రాయ్ గ్రామంవద్ద ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో డ్రోన్ వస్తున్నట్లు సంకేతాలు రావడంతో బిఎస్ఎఫ్ దళాలు వెంటనే అప్రమత్తం అయ్యాయి. అంతకుముందే రాయ్‌గ్రామంలో ముందురోజు తెల్లవారుఝామున మరొక డ్రోన్ డ్రగ్స్‌తో రావడాన్ని గుర్తించిన సిబ్బంది కూల్చివేసి మొత్తం మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పంజాబ్‌ఫ్రాంటియర్ పిఆర్‌ఒ ఈ ఘటనపై ఒక ప్రకటన విడుదలచేసారు. మొత్తం ఈప్యాకెట్ బరువు 5.5 కిలోలుగా ఉందని, పాకిస్తాన్ వైపునుంచి ఒక డ్రోన్ వస్తు న్నట్లు గుర్తించి దళాలు ముందుగానే అప్రమత్తం అయ్యాయన్నారు. డ్రోన్‌శబ్దాన్ని పసిగట్టి కూల్చివేసినట్లు తెలిపారు. పసుపురంగు టేప్‌ను చుట్టిన ఒక ప్యాకెట్‌ను దళాలు స్వాధీనం చేసుకున్నాయి. రాయ్‌గ్రామం సరిహద్దుల్లో వ్యవసాయ పొలాల్లో డ్రోన్ పడినట్లు గుర్తించారు. ఒక పెద్ద ప్యాకెట్‌ను విప్పితే 5.5కిలోల గంజాయిని గుర్తించామన్నారు. గడచిన రెండురోజుల్లోను పాకిస్థాన్‌నుంచి నిరం తరం డ్రోన్లసాయంతో మత్తు పదార్థాలను పంపిస్తున్నట్లు గుర్తించినట్లు బిఎస్ఎఫ్ ఫ్రాంటియర్ విభాగం పిఆర్‌ఒ తెలిపారు. స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ గాలింపుజరిపింది. ముందు రోజుజరిపిన ఈ గాలింపుచర్యల్లో అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలోనే రీర్ కక్కర్‌గ్రామం వద్ద 5.26కెజిల గంజాయిని స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

## మీడియా ప్రతినిధికి కేంద్రమంత్రి స్మృతి ఇరాని బెదరింపులు



**న్యూఢిల్లీ, జూన్ 10:** కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఒక విలేఖరిపై మండిపడుతున్న విడియో ఇపుడు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్‌చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో ఈ విడియోన ఎషేర్‌చేసి స్మృతి ఇరానిపై విమర్శలు గుప్పించింది. మీడియాపై స్మృతి ఇరానీ బెదిరింపులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది. స్మృతి ఇరానీ ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన అమేథిలో పర్యటిస్తోంది. ఆమెను మీడియా చుట్టుముట్టిప్రశ్నలు అడిగారు. అదే సమయంలో ఓ విలేకరిపై ఆమె మండిపడ్డారు. తన నియోజకవర్గ ప్రజలను అవమానిస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. తన నియోజకవర్గప్రజలను అవమానిస్తే తాను ఊరుకోని ఆమె అన్నారు. దీనికి విలేకరి బదులిస్తూ నేను ఎవరినీ కించపరచట్లేదు. మీచర్యల గురించి ప్రశ్నిస్తున్నాను అంతే. మీరు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా లేరని అన్నాడు. దీనికి ఆగ్రహించిన స్మృతి మరోసారి నా నియోజకవర్గ ప్రజలను అవమానిస్తే చూస్తూ ఉండనని, మీకు ప్రజలను కించపరిచే హక్కులేదని, మీరు పెద్ద రిపోర్టర్ కావొచ్చు. కానీ ఇంకోసారి ఇలాచేస్తే మీపై అధికారికి కాల్‌చేయాల్సి ఉంటుంది. వాళ్లే అన్నీచూసుకుంటారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ విడియోను షేర్‌చేసిన కాంగ్రెస్ సమాధానం చెప్పలేకి విలేకరులను బెదిరిస్తున్నారని విమర్శించింది. వారి ఉద్యోగాలను ఊడగొట్టాలని చూస్తున్నారని ఎద్దేవా చేసింది.

## ఎంపి పదవికి బోరిస్‌జాన్సన్ రాజీనామా



**లండన్, జూన్ 10:** బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎంపిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానిగా ఉన్న కాలంలో పార్టీగేట్ కుంభకోణాలతోపాటు కేబినెట్ మంత్రులతో ఏర్పడిన అభిప్రాయబేధాలతో ప్రధాని పదవికి రాజీనామాచేసి ఎన్నికలకు వెళ్లిన తర్వాత ఎంపిగా వచ్చిన బోరిస్ తనపై వచ్చిన ఆరోపణలకు గాను బ్రిటన్‌పార్లమెంటును తప్పుదారిపట్టించారన్న విమర్శలతో యుకె పార్లమెంట్ హక్కుల కమిటీ ఆయనకు నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులను ప్రస్తావిస్తూ బోరిస్ తనపై కొద్దిమందిచేసిన కుట్రలవల్లనే హక్కుల కమిటీ పక్షపాతంతో కూడిన నిర్ణయానికి వచ్చిందని, సాక్ష్యాధారాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. విచారణకమిటీ బోరిస్‌పై అభియోగాలను విచారించి ధృవీకరిస్తే పదిరోజులపాటు ఆయన్ను సస్పెండ్‌చేసే అవకాశం ఉంది. తనపై వచ్చిన విమర్శలన్నింటినీ కొట్టి పారేసిన బోరిస్ నైతికంగా తన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటూ ఎంపి పదవికి రాజీనామాచేసారు. కాగా గ్రేటర్ లండన్‌లోని ఉక్స్‌బ్రిడ్స్ అండ్ సౌత్ రూయిస్లిప్ నుంచి 2015నుంచి ఎన్నికవుతూ వచ్చారు. 2019లో జరిగిన ఎన్నికల్లోకూడా ఏడువేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో గెలిచిన బోరిస్ అనతికాలంలోనే పార్టీనుంచి, కేబినెట్‌నుంచి ఇతర విపక్షం అయిన లేబర్‌పార్టీనుంచి విమర్శలు ఎదుర్కొంటూ వచ్చారు. వీటన్నింటినీ అధిగమించడంతోపాటుబ్రెగ్జిట్ సాధనకు కీలకంగాచేసిన కృషి ఆయనకు ప్రధానిగా మంచి పేరుతెచ్చింది. ఏడాదికంటే తక్కువ కాలంలోనే ప్రధాని గా పనిచేసిన బోరిస్ జాన్సన్ ఇపుడు ఎంపి పదవికికూడా రాజీనామాచేసి తన గౌరవాన్ని నిలబెట్టుకున్నారు. కొవిడ్‌నిబంధనలను ఉల్లంఘించి లాక్‌డౌన్ కాలంలో డౌనింగ్‌స్ట్రీట్ నివాసంలో భారీ ఎత్తున విందులు వినోదాలు ఏర్పాటు చేసారన్న విమర్శలు ఆయనకు ప్రతికూలంగా మారాయి.

# అవినీతి నిర్మూలనలో యువత అత్యంత బాధ్యతగా వ్యవహరించాలి

## మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ వెంకయ్యనాయుడు



**విజయవాడ,జూన్10,ప్రభాతవార్తప్రతినిధి:**అవినీతి నిర్మూలనలో యువత అత్యంత బాధ్యతను నిర్వహించాలని భారత దేశ పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉద్బోధించారు. శనివారం ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో శ్రీధర్స్‌సీసీ విజయోత్సవ సభలో ఆయన కీలక ప్రసంగం చేసారు.సామాజికంగా నీతివంతమైన వ్యవస్థ ఏర్పాడాలంటే అందుకు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు.స్వచ్ఛమైన, నీతివంతమైన,పారదర్శక సమాజ నిర్మాణ బాధ్యతను యువత చేపట్టాలన్నారు.దేశంలో అవినీతి పెరిగిపోయిందన్నారు.ఇటువంటి పరిస్థితులు మారాలంటే అందరు నీతిమంతులుగా మారాలన్నారు.స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరు పౌర బాధ్యతను నిర్వహించాలి. దేశీయ ఆహారపు అలవాట్లును నేటి యువత ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు.ఈ పరిస్థితి మారాలన్నారు పాశ్చాత్య దేశాల ఆహారానికి అలవాటు పడటం మంచిది కాదన్నారు.బారతదేశపు ఆహారపు అలవాట్లుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సెల్‌ఫోన్ యువత బానిస కాకూడదన్నారు.వ్యాయమం, శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు.రాజకీయాల నుంచి తప్పుకున్న తరువాత ఆరోగ్యంపైన శ్రద్ధ పెట్టానన్నారు. చదువు, వ్యాయమానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు.అత్యవసర పరిస్థితి "(ఎమర్జెన్సీ) సమయంలో జైలుకు వెళ్ళానన్నారు.అది తన జీవితాన్ని మార్చివేసిందన్నారు.లాయర్ అవ్వాలనుకున్నా తాను రాజకీయ నాయకుడిని అయ్యానన్నారు. ప్రతి ఒక్కరూ పనిచేసే ప్రాంతంలో, విద్యాలయాల్లో ఎక్కువ మంది స్నేహితులను సంపాదించుకోవాలన్నారు. మాతృభూమిని, మాతృ భాషని మరిచిపోయేవాడు మానవుడే కాదన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాష పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. తెలుగులో పటుత్వం సాధిస్తే ఇతర భాషలపైన అవగాహన పెరుగుతుందన్నారు. తెలుగుభాష కళ్ళు అయితే ఇంగ్లీషు భాష కళ్ళద్దాలు వంటివన్నారు. ప్రతి ఒక్కరు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

# లోకేష్‌ను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

**బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్ కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాద యాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లా లోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడా భారీగా బంధు వర్గం ఉండడమే కాకుండా ఇక్కడ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన నారా లోకేష్‌తో కలిసి పాద యాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది. దీంతో బద్వేలు టీడీపీ నాయకులు, కార్యకర్తలలో కూడా ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే నియోజకవర్గంలో అడుగు పెట్టిన నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ స్వాగతం ఏర్పాట్లు చేస్తుంటు ఇటువంటి సందర్భంలో బద్వేలుకు ఆనుకొని ఉన్న నియోజకవర్గం ఉదయగిరి కావడంతో భారీ స్వాగత ఏర్పాట్లపై మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నిమగ్నమైనట్లు తెలిసింది.

# ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహారించాలి : మంద కృష్ణమాదిగ

### కాపునాడు, తెలంగాణా ఉద్యమాల కేసులు రద్దుచేశారు, ఎంఆర్‌పిఎస్‌పై ఎందుకు వివక్ష?

### ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మంద కృష్ణమాదిగ అల్టిమేటమ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ

**జగ్గయ్యపేట, జూన్ 10, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఉద్యమంలో శాంతియుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహనరెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ వివక్షత ప్రదర్శిస్తున్నారని, తమ వినతిని పట్టించుకోకుంటే రాబోవు రోజుల్లో ఎంఆర్‌పిఎస్ రెండు రాష్ట్రాల్లో పోరాటాలకు సిద్ధమవుతుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి శనివారం విచ్చేసిన కృష్ణమాదిగ ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. కాపునాడు కార్యకర్తలు విధ్వంసం సృష్టించిన హింసాత్మక కేసులు సైతం ఏపి ప్రభుత్వం ఎత్తివేసిందని, శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలపై బనాయించిన కేసులను మాత్రం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అలాగే తెలంగాణా ఉద్యమంలో కూడా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు జరిగిన సందర్భాల్లో నమోదుచేసిన కేసులను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిందని, తమ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఎత్తివేయకుండా వివక్షత ప్రదర్శిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. సాధ్యమైనంత త్వరలో తమ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని లేకుంటే రెండు ప్రభుత్వాల నిర్లక్ష్య వ్యైఖరిపై ఎంఆర్‌పిఎస్ పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. అలాగే ఎస్‌సి వర్గీకరణ విషయంలో కూడా ఇరురాష్ట్రాల పాలకులు నిజాయితీగా వ్యవహరించటంలేదని ఆరోపించారు. ఎస్‌సి వర్గీకరణకు సహకరించని ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పటం తథ్యమన్నారు. కాగా సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ మాతంగి దావీదుమాదిగ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నె పాక కాంతారావు, నియోజకవర్గ కో-కన్వీనర్ జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, ఉమ్మడి కృష్ణా జిల్లాల సమన్వయకర్త మంద వెంకటేశ్వరరావు మాది, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ యండ్రాతి కోటేశ్వరరావు, మాదిగ ఎంఎల్‌సి జిల్లా కో-కన్వీనర్ పిచ్చయ్యమాదిగ, టిఎన్‌టియుసి కార్యదర్శి మాడుగుల సురేష్‌మాదిగ, అన్నెపాక దుర్గామహేశ్వరరావు, తోళ్ళ రవి, మాగి శ్రీనివాసరావు, ఆర్ధయ్య, జగ్గయ్యపేట ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన వారాహి యాత్ర పోస్టర్ విడుదల

**అమలాపురం,జూన్ 10, ప్రభాతవార్త:** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో ఆయన చేపట్టనున్న వారాహి యాత్ర పోస్టర్‌ను డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప ప్లలగుప్తం మండలం కూనవరంలో శనివారం విడుదల చేశారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు, జనసైనికులు నినాదాలిచ్చారు. ఈనెల 14వ తేదీ అన్నవరం నుంచి ప్రారంభం అయ్యే ఈ వారాహి యాత్ర అమలాపురంలో 21వ తేదీన భారీ బహిరంగ సభ జరుగుతుందని అమలాపురం నియోజవర్గ పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో యాత్ర 21, 22 తేదీల్లో జరుగుతుందని, ఈ యాత్రతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పర్యటనను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. 21వ తేదీ మధ్యాహ్నం అమలాపురంలో రోడ్‌షో, సాయంత్రం 4గంటలకు గడియార స్తంభం సెంటర్లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ నాయకులు, జనసైనికులతో కలిసి జరిగిన ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కత్తిపూడిలో వారాహి యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

# 14న కత్తిపూడిలో బహిరంగ సభ

### ప్రచార రథాలు ప్రారంభించిన మధుసూదన్‌రెడ్డి

**శంఖవరం, జూన్ 10 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను పురస్కరించుకుని వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శంఖవరం మండలం కత్తిపూడిలో శనివారం సాయంత్రం జనసేన పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు వారాహి యాత్ర బాధ్యులు చిలకం మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా వారాహి యాత్ర ప్రచార రథాలు , వాల్ పోస్టర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 13వ తేదీ ఉదయం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వారాహి వాహనం బయలు దేరి రాత్రికి అన్నవరం చేరుకుంటుందన్నారు. 14వ తేదీ ఉదయం అన్నవరంలో వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ అధ్యక్షులు స్వామిని దర్శించుకుని ముఖ్య నేతలతో పార్టీ కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాన్ని జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు వారాహి యాత్ర ప్రత్తిపాడు నియోజకవర్గ బాధ్యులు అక్కల గాంధీ, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, కత్తిపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు పోసిన శ్రీను, కత్తిపూడి జనసేన నాయకులు డాక్టర్ ఇంధన సత్తి వీర్రాజు, డాక్టర్ రమేష్, చిన బాబి, బొజ్జ చిన్న, రాజు, వెంకటేష్ కుమార్, పలువురు జనసేన నాయకులు, జన సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

### తెలుగు రాష్ట్రాల్లోనూ ఓ మోస్తరు వానలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త :** దేశంలోని పలు ప్రాంతాలకు భారత వాతారణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. ఈ నెల 11 నుండి 14వ తేదీ మధ్య అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే అండమాన్ నికోబార్ దీవులు, గోవా, అరుణాచల్ ప్రదేశ్, లక్షద్వీప్‌లో కూడా భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వీటితో పాటు, మధ్య కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా వర్షాలకు అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలోని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని తెలిపింది.



శనివారం గుంటూరు చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

# ఐఎఫ్‌పి విద్యాబోధనలో ప్రపంచంలోనే ఏపి ఫస్ట్

### పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**గుంటూరు, జూన్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం గుంటూరులో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక చౌత్రాసెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విద్యలో అత్యున్నత సాంకేతికతో కూడిన మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలల నవీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)లో పనితీరును పరిశీలించారు. ఈ తరహా బోధనా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రపంచంలోని 3,800 రాష్ట్రాల్లో మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. గుంటూరు జిల్లాలోని 175 నాడు-నేడు ఫేజ్-1 పాఠశాలలకు 621 ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)లను 130 పాఠశాలలకు డిజిటల్ టీవీలను ప్రభుత్వం అందించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల విద్య ఆర్జేడీ ఏవిఎస్ సుబ్బారావు, డిఇఒ పి.శైలజ, సమగ్ర శిక్షా గుంటూరు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలతో అధోగతి జాతీయ పార్టీతోనే అభివృద్ధి

### రాష్ట్రంలో అవినీతి అరాచకపాలన

### మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి



**తొట్టంబేడు, జూన్ 10 ప్రభాతవార్త:** ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రం అధోగతి పాలవుతోందని జాతీయ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఅవినీతి, అరాచకపాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీకాళహస్తిలో జరిగిన తిరుపతి పార్లమెంటు జిల్లా మహాజన సంపర్క్ అభియాన్ సభను నిర్వహించారు. ఈసభకు ముఖ్యఅతిధిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా(జగత్ ప్రకాష్‌నడ్డా) హాజరయ్యారు. సభకు తిరుపతి జిల్లా అద్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారికిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను బిజెపిలో ఇటీవలే కొత్తగా చేరానని తన ముందు ఉండేది రెండు అంశాలని ప్రజాజీవితంలో ఉండలా లేదా అని తెలిపారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాలను సర్వనాశనం చేస్తున్నాయని మండిపడ్డారు. తాను సిఎంగా ఉన్నపుడు చిత్తూరు జిల్లాలో కరువు, నీటి సమస్య ఉండేదని దీంతో తాను ఈసమస్యను తీర్చేందుకు రూ.7,400 కోట్లతో కండలేరు నుంచి శ్రీకాళహస్తి నుంచి మదనపల్లి, కుప్పం, పలమనేరుకు 6.61టిఎంసిల నీటిని తీసుకువచ్చేందుకు టెండర్లు కూడా పిలి చామని దీనిపై తనకు, హరీష్‌రావుకు వాగ్వివాదం జరిగిందని గుర్తుచేసుకున్నారు. తాను నీరు జిల్లాకు ఇస్తే అప్పటి తెలుగుదేశంపార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేయించారని ఆతర్వాత వైకాపా ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకోలేదని ఎందుకని అడగలేదన్నారు. రాష్ట్రంలో అవినీతికి మారుపేరుగా రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. తిరుపతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు బిసిసిఐ మరియు ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ నిధులు ఇస్తామని చెప్పినా భూసమస్య వల్ల రద్దయిందన్నారు. ఇదేకాకుండా అంతర్జాతీయ కన్వెన్షన్‌కు అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీతో శంకుస్థాపన చేశామని దీని వల్ల 30వేల ఉద్యోగావకాశాలు వస్తాయని అయితే ఇది కూడా రద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీలతో ఒరిగేదేమీ లేదని వారి స్వార్థం కోసం దాచుకుని దోచుకుంటా రన్నారు. భవిష్యత్తు ఉండేది బిజెపి ప్రభుత్వం నరేంద్రమోడీతోనే సాధ్యమన్నారు. అవినీతి పరులను ఏరివేస్తున్నారని తెలిపారు. బహిరం గసభ సందర్భంగా శ్రీకాళహస్తికి రావడం సంతోషంగా ఉందన్నారు. కేంద్రమాజీ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రజాహితం కోరేది ఒక్క బిజెపి ప్రభుత్వమేఅన్నారు. నరేంద్రమోడీ పథకాలు నిరుపేదలకు అందిస్తున్నామని సగర్వంగాచెప్పుకో వచ్చున్నారు. దేశంలో 78శాతం నరేంద్రమోడీ వైపే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రపథకాలతో రాష్ట్రం సోకులు చేసుకుంటోందన్నారు. ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ మోడీ సేవలను గుర్తించుకోవాలని ప్రపంచదేశాలు సైతం 'శభాష్ మోదీ' అని అంటున్నారన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో 23,200మంది భారతీయులను క్షేమంగా తీకువచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే అన్నారు. రాజ్యసభ సభ్యుడు టిజి.వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత డిక్లరేషన్ పది అంశాలు తమకు గుర్తు ఉన్నాయని, బిజెపి ఏపార్టీతో పొత్తుపెట్టుకోవాలో నిర్ణయించేది అధిష్టానమే అన్నారు. జగన్‌తో ప్రభుత్వాన్ని దించివేయడమే అన్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మాట్లాడుతూ ఎపిలో అరాచక, అవినీతి పాలన సాగుతోందన్నారు. జగన్ సొంత ఊరు పులివెందులలో 19వేలు ఇండ్లు మంజూరు చేస్తే ఇప్పటి వరకు కేవలం 1982ఇండ్లు పూర్తిచేయడం సిగ్గుచేటన్నారు. బటన్ నొక్కడం ఉత్తుదే అని విమర్శించారు. అబద్దాలు చెప్పి ఓట్లు వేసుకున్న జగన్ పాలనకు చరమగీతం పాడి బిజెపికి అవకాశం కల్పించాలన్నారు. జగన్‌ను నల్లమల అడవుల్లో వదిలిపెట్టి ఆయన మాట్లాడితే ఆకులు రాలిపోతాయని ఇందుకు నిదర్శనం ఆయన చెప్పే అబద్దాలే అన్నారు. అసమర్థ సిఎం రాష్ట్రాన్ని తిరోగమనంలో పయనించేలా చేస్తున్నారన్నారు. అనంతరం బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డాను భారీ తామరపూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, ఎంపి సిఎం రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోలా.ఆనంద్‌కుమార్, పార్లమెంటు నాయకులు డాక్టర్‌చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# బహానాగ రైల్వే స్టేషన్‌కు సిబిఐ సీల్

### రైలు దుర్ఘటనపై విచారణ ముగిసే వరకు స్టేషన్‌లో రైళ్లు ఆగవు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహానాగా రైల్వే స్టేషన్‌కు సిబిఐ అధికారులు శనివారం నాడు సీల్ వేశారు. ఈ నెల రెండవ తేదీన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఈ స్టేషన్‌లో లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్న దుర్ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా 1200 మందికిపైగా గాయపడడం తె లిపిందే. ఈ స్టేషన్‌లో సిగ్నల్ వ్యవస్థను గుర్తు తెలియని వ్యక్తులు ట్యాంపరింగ్ చేశారని, దీనివల్లే కోరమండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌కు బదులు లూప్‌లైన్‌లో వెళ్లి అ క్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొన్నట్లు రైల్వే శాఖతో పాటు స్థానిక పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడం విదితమే. దీంతో ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ చేసేం దుకు ఈ కేసును రైల్వే శాఖ సిబిఐకి అప్పగించింది. బహానాగా రైలు దుర్ఘటనపై రైల్వే శాఖ ఆదేశాలు అందిన వెంటనే రంగంలో దిగిన సిబిఐ అధికారులు ఇప్పటికే కీల క ఆధారాలు సేకరించారు. ఇదే ఘటనకు సంబంధించి సిబిఐ అధికారులు శనివారం నాడు బహానాగా రైల్వే స్టేషన్‌లోని లాగ్ బుక్, రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ సహా ఇతర పరికరాలను విచారణ నిమిత్తం జప్తు చేశారు. స్టేషన్‌లో రైలు ఆగాలంటే రిలే ఇంటర్ లాకింగ్ ప్యానెల్ తప్పనిసరి కావడం, దీనిని సిబిఐ అధికారులు జప్తు చేయ డంతో బహానాగా స్టేషన్‌లో రైళ్లను ఆపడాన్ని శనివారం నుంచి రద్దు చేశారు. సాధారణ రోజుల్లో భద్రక్..బాలేశ్వర్, హౌరా...భద్రక్, ఖరగ్‌పూర్...ఖుర్దా రోడ్ సహా ఏడు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సహా కొన్ని గూడ్స్ రైళ్లు ఇక్కడ ఆగేవి. ఈ స్టేషన్‌కు సిబిఐ అధికారులు సీల్ వేయడంతో ఇక్కడ ఎలాంటి రైళ్లు ఆగవని దక్షిణ, తూర్పు రైల్వే చీఫ్ ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. సిబిఐ విచారణ పూర్తయిన తరువాత తదుపరి ఆదేశాలు వచ్చాక ఈ స్టేషన్‌లో రైళ్లు ఆగుతాయని ఆయన వెల్లడించారు. ఈ స్టేషన్ మీదుగా నిత్యం 170 రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి.

# మణిపూర్‌లో శాంతిస్థాపనకు కమిటీ ఏర్పాటు

**ఇంపాల్, జూన్ 10:** హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కేంద్రహోంశాఖ తాజాగా కమిటీని నియమించింది. మణిపూర్ గవర్నర్ అధ్యక్షతన ఏర్పాటయిన ఈ శాంతిస్థాపక కమిటీలోముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, కొందరు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాసంఘాల నేతలు సభ్యులుగా ఉంటారని కేంద్రహోంశాఖ ప్రకటించింది. జాతులమధ్య వైరంనుంచి శాంతిస్థాపన ప్రక్రియను సులభతరంచేసేందుకు వారిమధ్య చర్చులనిర్వహణకు ఈ కమిటీ చొరవచూపుతుందని ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది.

# శాంతి కోసం శివయ్యను.. సంపద కోసం వెంకటేశ్వరుని వేడుకుంటున్న భక్తులు

### ఎటుచూసినా భక్త జన సందోహామే

**శ్రీకాళహస్తి,జూన్ 10 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిటకిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల, పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిటలాడుతున్నాయి. శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు. శాంతి కోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయ వెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విశేషాలంకారాలు

అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహాకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతు దోషనివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడాలేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహా రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈనేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



తెలంగాణ రన్ సందర్భంగా నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో సోమవారం ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన ఫొటో

# రేపు నెక్లెస్‌రోడ్‌లో తెలంగాణ రన్

- 2కె, 5కె రన్ కోసం ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో సచివాలయం సమీపం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి లేక్ పోలీసు స్టేషన్, తెలుగుతల్లి విగ్రహం మీదుగా తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న తెలంగాణ రన్ (2కె, 5కె రన్)కోసం నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఉదయం ఆరు లేదా ఏడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో వుంటాయి.

వాహనాల మళ్లింపు వివరాలు

1) ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను అనుమతించరు.

2) సోమాజిగూడ, పంజాగుట్ట నుంచి ఎన్టీఆర్ మార్గ్, తెలుగు తల్లి వైపు వచ్చే వాహనాలను ఖైరతాబాద్, లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

3) చింతల్‌బస్తీ నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను లక్‌డికాపూల్ వైపు మళ్లిస్తారు.

4) ఇక్బాల్ మినార్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ట్యాంక్‌బండ్, లిబర్టి వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు.

5) ట్యాంక్‌బండ్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

6) బిఆర్‌కె భవన్ నుంచి తెలుగుతల్లి జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వైపు వెళ్లే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

7) ఖైరతాబాద్ బడా గణేష్ ప్రాంతం నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాలను మీరా టాకీస్ వైపు మళ్లిస్తారు.

8)బుద్ద భవన్ నుంచి నల్లగుట్ట జంక్షన్ మీదుగా నెక్లెస్ రోటరీ వైపు వచ్చే వాహనాల ను రాణీగంజ్ వైపు మళ్లిస్తారు.

**ఆర్టీసీ బస్సుల మళ్లింపు.. ట్రాఫిక్ రద్దీ వుండే జంక్షన్ల వివరాలు**

కాగా తెలంగాణ రన్ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షల సమయంలో అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు వచ్చే బస్సులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్, కట్టమైసమ్మ మీదుగా మళ్లిస్తారు. ఈ సమయంలో ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్ర భారతి, మింట్ కాంపౌండ్, తెలుగుతల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్ట మైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వీలుందని పోలీసులు తెలిపారు.

**వాహనాల పార్కింగ్ కేంద్రాలు**

కాగా తెలంగాణ రన్ కోసం వచ్చే వారి వాహనాల పార్కింగ్ కోసం కొన్ని ప్రాంతాలను ఎంపిక చేశారు. వివిపిల కోసం అంబేద్కర్ విగ్రహం వద్ద వంద కార్లను నిలిపే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉద్యోగుల వాహనాల పార్కింగ్ కోసం ఐ మ్యాక్స్ సమీపంలోని రేస్ రోడ్ వద్ద 150 వాహనాలను నిలిపేందుకు ఏర్పాట్లు చేశారు. బస్సులు ఇతర వాహనాల కోసం నెక్లెస్ రోడ్, లేక్ పోలీసు స్టేషన్, జలవిహార్ వద్ద వంద బస్సులు, వెయ్యి కార్ల కోసం సింగల్ లేన్ పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. కాంటిన్‌జెన్సీ పార్కింగ్ కోసం ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ గార్డెన్ వద్ద వేరే ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులతో పాటు రన్‌ను వీక్షించేందుకు వచ్చే పౌ రులు పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 9010203626 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని ఆయన కోరారు.

## ఓఎంఆర్ విధానంలోనే సీటెట్ పరీక్ష

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్)-2023 పరీక్షను ఈసారి నుంచి ఓఎంఆర్ విధానంలోనే నిర్వహించ నున్నారు. ఈ యేడాది జనవరిలో నిర్వహించిన పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వ హించిన సంగతి తెలిసిందే. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ సీటెట్17వ ఎడిషన్ పరీక్షను ఓఎంఆర్ విధానంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు పరీక్షను నిర్వహించే సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ప్రకటించింది. 17వ ఎడిషన్‌ను ఆగస్టు 20న నిర్వహించనున్నట్టు ప్రకటించింది. సీటెట్ పరీక్షను ప్రారంభంలో ఆఫ్‌లైన్(ఓఎంఆర్)లోనే నిర్వహించారు. అనంతరం గత 4 ఏళ్లుగా ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ)గా నిర్వహించారు. తిరిగి ఇప్పుడు ఓఎంఆర్(ఆఫ్‌లైన్) విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 60 వేల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

## ధరణి పోర్టల్‌పై సిఎం కెసిఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు

### పెరిగిన అవినీతి, పైరవీలు, హత్యలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కొండ నాలుకకు మందెయ్యబోతే ఉన్న నాలుక ఊడిందనే సామెత లెక్కనే సిఎం కెసిఆర్ తీసుకుని ధరణి వెబ్‌సైట్ ఉందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఎన్నికలు సమీపించే సరికి బయటకు వచ్చిన కుంభకర్నుడు ధరణిపై మాయమాటలు చెప్తున్నాన్నారు. 99శాతం రైతులకు మేలు జరిగిందట అంటున్నారన్నారు. దళారీ, పైవరీకారుల వ్యవస్థ బంద్ అంటూ వేదాలు వల్లిస్తున్నాడన్నారు. మళ్లి అధికారం ఇవ్వకపోతే ధరణిని ఆపేస్తారని, అప్పుడు రైతు బంధు, రైతు భీమా రాదంటూ అబద్దాలు అదనంగా చెప్తున్నారన్నారు. వేల ఎకరాలను కావాల్సి న వాళ్లకు కట్టబెడుతున్నారన్నారు. ధరణి రాకముందు గ్రామంలో 10 సమస్యలుంటే ఇప్పుడు 150 అయ్యాయని, 2014 కంటే ఈ తొమ్మిది సంవత్స రాలలో కెసిఆర్ తీసుకుని వచ్చిన ధరణి కారణంగా భూ సమస్యలు వెయ్యిరెట్లు పెరిగాయన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టా పాసుబుక్కులు కలర్లు మార్చి ఇచ్చారని, కొత్తగా ఇచ్చింది ఏమీలేదన్నారు. పక్కా పారదర్శకంగా ఉన్న రైతుల భూములను వివాదాస్పద జాబితాలోకి నెట్టేసారని, వందేళ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు లేవని వివాదాస్పద భూములని కొత్త రికార్డులను తెచ్చారన్నారు. కాగా ధరణి తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేస్తే సిఎం సొంత జిల్లాలోనే 35శాతం సర్వే నెంబర్లు గల్లంతు అయినట్లు తేలిందన్నారు. ధరణి పోర్టల్‌లో పట్టాలకు హద్దులేవు, సర్వేతోపాటు మ్యాపులు లేరు, సర్వేయర్లు లేరు, డిజైన్ చేసే అధికారులు లేరు, సమస్యలపై దరఖాస్తులు తీసుకునేవారు కూడ లేరు, ధరణి వెబ్‌సైట్‌లో లక్షలాది సర్వేనెంబరు కనిపించ కుండా పోయాయయన్నారు. దీంతో రైతులు మీ సేవా కేంద్రాలు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

## నేడు కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(ఆదివారం) లక్ష మందితో కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్స రాలు అవుతున్న నేపథ్యంలో దశాబ్ది ఉత్స వాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనలో కేంద్రం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ కూడా అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల మీద కేంద్రం బోర్డులను ఏర్పాటు చేసి రాష్ట్రం యొక్క హక్కులను కాలరాసిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సహాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్యలు, ధరణిలో చోటుచేసుకున్న లొసుగులను సవరణ చేయకపోవడం, ఇతర సంక్షేమ పథకాలు ఇంకా పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాల్సి న అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం వేలాది పోరాటాలు చేసిందని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రెండు ప్రాంతాల్లో ఒకే తెలంగాణ నినాదంతో రాష్ట్ర సాధన కోసం కృషి చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ప్రజాసమస్యలపైన కమ్యూనిస్టు పార్టీ అలుపెరగని ఉద్యమాలు చేస్తుందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. నేడు కొత్త గూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని చాడ వెంకట్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఈ నెలాఖరుకు మండల కమిటీలు

### ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పాం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, అంజన్‌కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్‌కుమార్ మాట్లాడుతూ బూతుస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. మండల కమిటీలను ఈనెలాఖరు వరకు ఫైనల్ చేయాలని ఆదేశించామన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌ను వాడుకోవాలన్నారు. రాచరిక పాలన, అవినీతి, కుటుంబ పాలన ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని చెప్పామన్నారు. మొన్నటి వరకు ఏఐసిసి సెక్రటరీగా ఉన్న బోసురాజు కర్ణాటకలో మంత్రి అయ్యారని, నదీమ్ జావిద్ కూడా బదిలీ అయ్యారాన్నరు. వారికి అభినందనలు తెలుపుతూ తీర్మానం చేసినట్లు తెలిపారు. విష్ణునాథన్ కొత్తగా ఏఐసిసి సెక్రటరీగా వచ్చారని, కర్ణాటక యువ నాయకుడు మన్సూర్ అలీ కూడా వస్తున్నారన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రను వెయ్యికిలోమీటర్లు పూర్తిచేసుకున్నారని, నల్గొండలో భట్టి యాత్ర సాగుతుందన్నారు. కొంత మంది ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు తెలంగాణ సంపదను లూటి చేస్తున్నారన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో అధికారం వచ్చేలా పనిచేయాలని చెప్పడం జరిగిందన్నారు.

## ధరణిపై ముఖ్యమంత్రివన్నీ అసత్యాలే

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ధరణి వల్ల అంతా బాగుందని సిఎం కెసిఆర్ అనడం అబద్ధాలు చెప్పడమే అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ధరణిపై ప్రతిసారి కెసిఆర్ ప్రజలకు మాయ మాటలతో ప్రలోభాలకు గురిచేస్తున్నాడన్నారు. ఒఆర్ఆర్ సమీపంలో ఆనాడు పేదవారికి పంచిన భూములు ఇప్పుడు ఎకరం రూ.5కోట్లు పలుకుతుందన్నారు. 12వ తేదిన నిజ నిర్ధారన కోసం క్షేత్రస్థాయిలో భూములు అసలు యజమానులు మీడియా ముందుకు తీసుకుని వస్తారు. కెసిఆర్ రోజు అదే రూట్‌లో తన ఫాం హౌజ్‌కు పోతున్నారన్నారు. ఒక్కసారి అక్కడ ఆగి చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ధరణి వల్ల అంత బాగుందని కెసిఆర్ అనడం అబద్దాలు చెప్పడమే అవుతుందన్నారు. వాస్తవాలు వేరే విధంగా ఉన్నాయని, పేదలకు భూములు నష్టపోతున్నారని, అందుకు కీసర భూములు ఉదాహరణ అన్నారు.

## తొమ్మిదేళ్లలో మరే రాష్ట్రం సాధించనంతగా తెలంగాణ అభివృద్ధి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- ఘనంగా తెలంగాణలో సుపరిపాలన దినోత్సవం


ఎంసిహెచ్‌ఆర్‌డిలో శనివారం ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రాష్ట్ర ఆవతరణ తొమ్మిదేళ్లు పూర్తయిన కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని రీతిలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్స వంగా పాటించారు. ఎంసి హెచ్ఆర్‌డిలో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్స వ కార్యక్రమానికి సిఎస్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో డిజిపి అంజనీకుమార్, పిసిసిఎఫ్ డోబ్రి యాల్‌తోపాటు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు ఇతర ఉన్న తాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ నీటిపారుదల, ఐటి, వ్యవసాయం, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతలు ఇలా ఏ రంగాన్ని తీసుకున్న ఆయా రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి ఉందన్నారు. 2014కు ముందు హైదరాబాద్ జుబ్లీహిల్స్ ప్రాంతంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉండి, వాటర్ ట్యాంకులకు కూడా పెద్దఎత్తున పైరవీలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గతంలో వేసవికాలం వచ్చిందంటే జిల్లా కలెక్టర్లతో సమా ప్రభుత్వం సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌లు రూపొందించే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.

ఈ తొమ్మిది సంవత్స రాల్లో ఎన్నో అద్భుతాలు సృష్టించామని, దీనిక ప్రధాన కారణం సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ రెవల్యూషన్ అనేది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. హరితహారంలో నాటిన మొక్కల్లో దాదాపు 90శాతం మొక్కలు మనుగడ సాధించడం ఒక అద్భుతంఅ న్నారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలలో గణనీయమైన తగ్గుదల సాధించామన్నారు. ఇమ్యునైజేషన్ పెరిగిందని, వైద్య, ఆరోగ్య రంగంలో అద్భుతాలు చవిచూసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలను 21 రోజులు నిర్వహించేందుకు రూపకల్పన చేయగా, ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు. తన 34 సంవత్స రాల సర్వీసులో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి చూడలేదన్నారు. దీని కారణం, ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పనిచేయడం అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శులు తమతమ శాఖలు సాధించిన విజయాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. వైద్యఆరోగ్యశాఖపై రిజ్వీ, వ్యవశాఖ శాఖపై రఘునందన్‌రావు, టిఎస్‌బిపాస్‌పై అరవింద్‌కుమార్, విద్యుథ్ శాఖపై సునీల్ వర్మ, ఆర్థికశాఖపై రామకృష్ణారావు, విద్యాశాఖపై వాకాటి కరుణ, రెవన్యూపై నవీన్ మిట్టల్, ఐటిశాఖపై జయేష్‌రంజన్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## పెళ్లి కోసం ఒత్తిడి చేయగా హత్య

### నిద్రిస్తుండగా కారులోనే రాయితో మోది చంపాడు

### రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న పోలీసులు

### నిందితుడు వెంకటసాయికృష్ణకు 14 రోజుల రిమాండ్


మృతురాలు అప్సర (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 10, ప్రభాత వార్త :** ప్రియురాలితో పూజారి ప్రేమ వ్యవహా రానికి సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలను పోలీసులు వెల్లడించారు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తీవ్రం కావడంతో చిరాకు చెందిన పూజారి హత్యకు పథకం రూపొందించాడు. గూగుల్లో వెతికి హత్య ఎలా చేయాలో ప్రణాళిక రూపొందిం చుకున్నాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడించినట్లు సమాచారం. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న బంగారు మైసమ్మ దేవాలయం పూజారి వెంకటసాయికృష్ణ తన ప్రియురాలు అప్స రను హత్య చేసిన ఉదాంతం గురించి రిమాండ్ రిపోర్టులో పలు విషయాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. యేడాది క్రితం దేవాలయంలో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య ప్రేమగా మారింది. ప్రేమ కారణంగా ఇరువురి మధ్య వాట్స ప్ మెసేజ్‌ల పరంపర కూడా కొనసాగింది. కాగా గత యేడాది నవంబర్లో గుజరాత్‌లోని సోమనాథ్, ద్వారక దేవాలయానికి కూడా వెంకటకృష్ణసాయి అప్స రలు సందర్శించారని దీంతో ఇద్దరి మధ్య బంధం మరింత బలపడినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. కాగా ఇటీవల కాలంలో తనను వివాహం చేసుకోవాలని అప్స ర ఒత్తిడి తీవ్రం చేసింది. వివాహమై ఇద్దరు సంతానం ఉన్న పూజారి ఈ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందనే ఆలోచనతో అప్స రను వదిలించుకునేందుకు అనేక మార్గాలను వెతకడం ప్రారంభించాడు. ఈ క్రమంలో వదిలించుకునేందుకు చివరకు హౌ టు కిల్ హ్యూమన్ బీయింగ్ అంటూ గూగుల్లో వెతికి చంపడానికి ప్రణాళిక రూపొందించుకున్నాడు. అయితే తనను కోయంబత్తూరు తీసుకువెళ్లాలని కోరడంతో హత్య చేసేందుకు అదే సరైన స్థలం అని భావించిన పూజారి జూన్ మూడవ తేదీన కోయంబత్తూర్ టికెట్ అప్స రకు తెలిపాడు. ఈ గ్రామంలో రాత్రి 9 గంటలకు కోయంబత్తూర్‌కు బస్సు ఉందని నమ్మించి అదే రోజు రాత్రి 8గంటల సమయంలో సరూర్‌నగర్ నుంచి వెంకటసాయికృష్ణ తన కారులో శంషాబాద్ వైపు తీసుకువెళ్లాడు. శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత టికెట్ బుక్ చేయలేదని గోశాలకు వెళ్దామని నమ్మించి రాల్లగూడ వద్ద ఆగారు. కాగా అనారోగ్యంతో ఉన్న అప్స ర ఆ సమయంలో వారికి కూడా చేసుకుంది. అర్థరాత్రి 12 గంటల సమయంలో సుల్తాన్‌పల్లి వద్దకు చేరుకున్న సమయంలో అప్స ర నిద్రిస్తోంది. అది గమనించిన పూజారి ఆమెను రాళ్లతో మోదీ హత్య చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వివరించారు. 9న మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. శనివారం అప్స ర కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

**పూజారికి 14 రోజుల రిమాండ్**

ప్రియురాలు అప్స ర హత్యకు కారణమైనట్లుగా భావించిన పోలీసులు పూజారి వెంకటసాయికృష్ణను రాజేంద్రనగర్ న్యాయస్థానంలో హాజరపరిచారు. న్యాయ స్థానంలో పూజారికి 14 రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. దీంతో పూజారిని చీరపల్లి జైలుకు తరలించారు. ఈనెల 22వ తేదీ వరకు పూజారి చర్లపల్లి జైల్లోనే ఉంటారని పోలీసులు వెల్లడించారు. మృతురాలు అప్స ర తన కొడుకును మూడు నెలలుగా వేధిస్తున్నదని పూజారి వెంకటసాయికృష్ణ తండ్రి తెలిపారు.

## తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే

- సభ సక్సెస్‌తో రాజకీయ సమీకరణలు మారే అవకాశం
- ఖమ్మంలో బిజెపి లేదనే వాళ్లకు కనువిప్ప కలిగించండి
- నేను ఖమ్మం సభకు పోతున్నా.. మీరు వస్తున్నారా? అంటూ ప్రచారం చేయండి
- బిజెపి కార్యకర్తలకు బండి సంజయ్‌కుమార్ పిలుపు



**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** ఖమ్మంలో బిజెపి ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బిజెపి నాయకులకు ఉందా? ఖమ్మం బిజెపి నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు, అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరుపున నేను సవాల్ స్వీకరించిన, ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొంచ్చింది, దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను చేద్దామంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మీరంతా కసితో పనిచేయాలన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఖమ్మం జిల్లా పోలింగ్ బూత కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేయాలన్నారు. బిజెపిపై వస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికి కనువిప్పు కావాలన్నారు. సభ సక్సెస్ చేయాలన్నారు. అభినవ సర్దార్‌వల్లబాయ్ పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బిజెపి బహిరంగ సభపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఖమ్మంతో సభ సక్సెస్ కాదు, ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంత మంది అనుకుంటున్నారన్నారు.


ఖమ్మంలో బిజెపి సభ సక్సెస్ అవుతుందా లేదా అనే ఉత్కంఠతో చాలా మంది ఎదరు చూస్తున్నారన్నారు. ఎందుకంటే తెలంగాణలో బిజెపి నిర్వహించిన సభలన్ని సక్సెస్ అయ్యాయని, ఇప్పుడు అందరి దృష్టి ఖమ్మంపై నెలకొంద న్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి సభను విజయవంతం చేయాలన్నారు. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికి తిరిగి బొట్టుపెట్టి సభను రావాలని ఆహ్వానిం చాల న్నారు. ప్రజా, కుల సంఘాలను వ్యాపారులను సభకు ఆహ్వానించండి, నేను ఖమ్మం సభకు పోతున్న, మీరు వస్తున్నారా? అంటూ విస్తృత ప్రచారం నిర్వహిం చాలన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశమన్నారు. సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సి న బాధ్యత మనం దరిపై ఉందన్నారు. నిన్న నేను ఖమ్మం వచ్చిన, సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్‌లో కార్యకర్తల జోష్ చూసానని, సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగిందని, సమష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నానన్నారు.

## 19న రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవం

- పర్యావరణహిత కార్యక్రమాలు, హరితహారం విజయాల ప్రదర్శనలు
- జిల్లా అధికారులతో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ విడియో కాన్ఫరెన్సు

**హైదరాబాద్, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా అటవీశాఖ తరుపున హరితోత్స వం ఘనంగా నిర్వహిస్తామని అటవీ సంరక్షణ ప్రధాని అధికారి ఆర్ఎం డోబ్రియాల్ వెల్లడించారు. హరితోత్స వ ఏర్పాట్లపై సంబంధించి అధికారులలో సమీక్షించారు. అన్ని జిల్లాల అటవీ అధికారులతో పిపిసిసిఎఫ్ విడియో కాన్ఫ రెన్సు నిర్వహించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత చాలా ముందు చూపుతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గత తొమ్మిది సంవత్స రాలుగా ఈ పథకం అద్భుత విజయాలను సాధించిందన్నారు. అదే ఉత్సా హంలో దశాబ్ది ఉత్సా వాల సందర్భంగా నిర్వహించే హరితోత్స వాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామ స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాలకు అనుగుణంగా తొమ్మిదవ విడ హరితహారాన్ని ప్రారంభించి ముమ్మరం చేయాలన్నారు. సిఎం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ హరితోత్స వం రోజున హరితహారం విజయాలను అన్ని చోట్ల ప్రచారం చేయాలని, ప్రజల్లో మరింత పర్యావరణ స్పృహ పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు చేయాలన్నారు. రాష్ట్రమంతటా పరుచుకున్న పచ్చదనం, ప్రతీ గ్రామంలో వెలసిన నర్స రీలు, ప్రకృతి వనాలు, రోడ్ల వెంట అవెన్యూప్లాంటేషన్, అర్బన్ ఫారెస్టు పార్కులు, అటవీ పునరుద్దరణ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారన్నారు. ఇవే విజయాలను పోస్టర్లు, వీడియో ద్వారా ప్రదర్శించాలన్నారు.

19 రాష్ట్రంలో ఉన్న అన్ని నేషనల్ పార్కులు, అర్బన్ ఫారెస్టు పార్కులు, జూ పార్కుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు పిసిసిఎఫ్ వెల్లడించారు. పిల్లల్లో పర్యావరణ స్పృహ పెరిగేలా ఆయా ప్రాంతాలలో ప్రత్యేక కారన్యరకమాలను నిర్వహించాలని అన్ని జిల్లా అధికారులకు సూచించారు. సాగునీటి శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూముల్లో ప్రత్యేక హరితోత్స వం నిర్వహించాలని, దశాబ్ది సంపదనాలుగా నాటికి పేరు పెట్టాలన్నారు. గ్రామాలు, మండలాల్లో కొత్తగా మొక్కలు నాటే ప్రాంతాలకు దశాబ్ది వనాలుగా నామకరం చేయాలన్నారు. 19న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మొక్కలు ఖటే కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున మొక్కలు, ప్లాంట్ మెటీరీయల్ సిద్ధం చేయాలని, అన్ని స్థాయిలో ప్రజా ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల అటవీ అధికారులు, గ్రామీణ అభివృద్ధి, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.


హరితోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులలో సమీక్ష నిర్వహిస్తున్న అటవీ సంరక్షణ ప్రధాని అధికారి ఆర్ఎం డోబ్రియాల్

## కుటుంబ సభ్యుల సమక్షంలో
# వరుణ్‌తేజ్, లావణ్యత్రిపాఠిల ఎంగేజ్‌మెంట్





మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్, యువనటి లావణ్యత్రిపాఠి ఎంగేజ్‌మెంట్ కుటుంబసభ్యుల సమక్షంలో హైదరాబాద్ మణికొండలోని నాగబాబు నివాసంలో వైభవంగా జరిగింది. గతంలో మిస్టర్, అంతరిక్షం సినిమాలో వీరిద్దరూ కలిసి నటించారు. ఫైనల్‌గా వీరిద్దరూ ఒకటి కావటంతో అటు మెగాఫ్యామిలీ ఫ్యాన్స్‌తోపాటు ప్రేక్షకులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జరిగిన వరుణ్, లావణ్యల ఎంగేజ్‌మెంట్‌కి నాగబాబు తల్లి అంజనాదేవి, చిరంజీవి కుటుంబ సభ్యులు, పవన్‌కల్యాణ్, రామ్‌చరణ్ కుటుంబ సభ్యులు, అల్లు అరవింద్ కుటుంబ సభ్యులు, అల్లు అర్జున్ కుటుంబ సభ్యులు, అల్లు బాబీ కుటుంబ సభులతోపాటు అల్లు శిరీష్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సాయి ధరమ్‌తేజ్ , వైష్ణవ్‌తేజ్, సుస్మిత కొణిదెదల, ఆమె కుటుంబం, శ్రీజ కొణిదెల, పలువురు ఈ వేడుకు విచ్చేసి ఆశీర్వదించారు. వీరి పెళ్లి తేదీ ఇంకా ఖరారు కాలేదు.. కాగా ఫౌండ్ మై లవ్ అంటూ వరుణ్ తేజ్ పోస్ట్ చేసిన వారి ఎంగేజ్‌మెంట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## రాష్ట్రపతిని కలిసిన సమంత, వరుణ్ ధావన్



టాలీవుడ్ స్టార్ నటి సమంత రూత్ ప్రభు ప్రస్తుతం ది ఫ్యామిలీ మ్యాన్ దర్శక ద్వయం రాజ్ అండ్ డికె దర్శకత్వం వహిస్తున్న సిటాడెల్ ఇండియన్ ఇన్‌స్టాల్ మెంట్‌లో నటిస్తోంది.. ది ఫ్యా మిలీ మ్యాన్ సీజన్2లో తన బోల్డ్ రోల్‌లో నటించిన సమంతకు అందరి నుంచి ప్రశంసలు దక్కాయి.. అందుకే సిటాడెల్‌పై ఆమె అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో కూడ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. సిటాడెల్ ఇండియన్ వెర్షన్‌లో బాలీవుడ్‌స్టార్ హీరో వరుణ్‌ధావన్ కూడ మరోప్రధాన పాత్రలో నటించారు. ఇదిలా ఉండగా ఇటీవల వరుణ్‌ధావన్, సమంత వీరిద్దరూ దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు.. ప్రస్తుతం ఆమె సెర్బియాలో ఉఆన్నరు. కాగా ఆమెతో కలిసి దిగిన ఫొటోను వరుణ్‌ధావన్ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. భారత రాష్ట్రపతిని కలవటం సిటాడెల్ టీమ్‌కు దక్కిన విశేషమని వరుణ్ పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఈఫొటో సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.. ఇక సిటాడెల్‌తోపాటు, ఆటు విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాణ తీస్తున్న ఖుషి మూవీలో సమంత నటిస్తోంది..

# ‘అర్ధమైందా అరుణ్‌కుమార్’

పోటీ ప్రపంచంలో అందరూ ఉరుకులు పరుగులు మీదుంటారు.. కానీ ఇవేమీ తెలియని ఓ కుర్రాడు.. జీవితంలో ఏదోసాధించాలనే సంకల్పంతో సిటీలోకి అడుగుపెడతాడు.. అతని పేరే అరుణ్‌కుమార్.. తను కోరుకున్న జీవితాన్ని సాధించాలనుకుని ఇంటర్న్ షిప్ ఉద్యోగంతో హైదరాబాద్‌లోకి అడుగుపెడతాడు.. అయితే అక్కడునన తన కొలీగ్స్ మాత్రం ఇటంర్న్‌షిప్ ఉద్యోగి అంటే ఫ్యూన్ కాని ఫ్యూన్ అనేలా అన్నీ పనులు తనతో చేయిస్తారు. ఏదైనా ఆఫీసు పనిచెప్పమని అడిగిన ప్రతిసారి అంత ఈజీగా నీకేది దొరకదు అర్ధమైందా? అని అందరూ చెబుతుంటారు.. ఇలాంటి పరిస్థితుల నుంచి ఆ యువకుడు ఎలా బయటపడ్డాడనేది తెలుసుకోవాలంటే జూన్ 30న తెలుగు ఓటిటి ‘ఆహా’లో స్ట్రీమింగ్ అవుతున్న వెబ్‌సిరీస్ ‘అర్ధమైందా అరుణ్‌కుమార్’ను చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.శనివారం దీనికి సంబంధించిన టీజర్‌ను విడుదలచేశారు.. ఇందులో ఓ ఇంటర్న్ బాధలను చూపించారు.. అతనొక్కడే కాదు సిటీలో అలాంటి ఇంటర్న్‌ బాధలు ఎలా ఉంటాయనే కాన్సెప్ట్‌తో రూపొందిన సిరీస్ ఇది.. హర్షిత్‌రెడ్డి తనదైన నటనతో మెప్పించాడని టీజర్‌ను చూస్తుంటే తెలుసోంది.. ఈ వెబ్‌సిరీస్‌ను ఆరె స్టూడియోస్, లాఫింగ్ కౌ ప్రొడక్షన్స్ బ్యానర్లు రూపొందిం చాయి.. ఈ సిరీస్‌లో అనసూయ శర్మ, తేజస్వి మడివాడ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ ప్రపంచంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న ఉద్యోగులక కనెక్ట్ అయ్యే కథాంశమని అన్నారు. జూన్ 30నుంచి ‘ఆహా’లో స్ట్రీమింగ్‌కానుంది.




# బాబీ డైరెక్షన్‌లో ‘ఎన్‌బికె 109’ ప్రారంభం

గాడ్ ఆఫ్‌మాసెస్ నందమూరి బాలకృష్ణ భార్లీ బ్లాక్ బస్టర్లను అందిస్తూ తన అభిమానులనుఎంతగానో అలరిస్తున్నారు. ఇపుడు ఆయన మరో బ్లాక్‌బస్టర్‌అందించాలని, ఓ భారీ యాక్షన్ చిత్రం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో చేతులు కలిపారు.. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. నందమూరి బాలకృష్ణ, బాబీ కొల్లి, సూర్యదేవర నాగవంశీ పూజా కార్యక్రమాలను నిర్వహించి సినిమాను అధికారి కంగా ప్రక టించి చిత్రం పనులు ప్రారంభించార.. బాలకృష్ణ పుట్టినరోజు (జూన్10) సందర్భంగా నిర్వహించిన పూజాకార్యక్రమంలో స్క్రిప్టును బడామాస్ డైరెక్టర్ వివి వినాయక్ తన చేతులమీదుగా యూనిట్‌కు అందజేశారు.. దక్షిణకొరియా గౌరవ కౌన్సిల్ జనరల్ చుక్కపల్లి సురేష్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ ఇచ్చారు. విజయవంతమైన దర్శకుడు గోపీచంద్‌మలినేని కెమెరా స్విచ్చాన్‌చేశారు. మొదటి షాట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఈసినిమా కథ ఎలా ఉండబోతుందో తెలిసేలా కాన్సె ప్ట్ పోస్టర్‌ను యూనిట్ విడుదలచేసింది.. మద్యం సీసా, గొడ్డలి, ఇతర పదునైన ఆయుధాలతో కథనాయకుడి పాత్ర ఎంత శక్తివం తంగా ఉండబోతుందో తెలిపారు. కాన్సెప్ట్ పోస్టర్‌తోనే ఈసినిమాపై అభిమానుల్లో అంచనాలు పెరిగేలా చేసింది యూనిట్. వయలెన్స్ కా విజిటింగ్‌కార్డ్ అనే లైన్‌తో ఈసినిమా ఎలా ఉండబోతుందో వివరించారు. అలాగే ప్రపంచానికి అతను తెలుసు కానీన అతని ప్రపంచం ఎవరికీ తెలియదు. అంటూ పోస్టర్‌పై రాసిఉన్న సినిమా ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. ఈ రెండు లైన్స్‌తోసినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది యూనిట్. అభిమానులకు, సినీ ప్రియులకు థియేటర్లలో గొప్ప అనుభూతిని ఇచ్చేసినిమా అవుతుం దని యూనిట్ చెబుతోంది.. ఈచిత్రాన్ని 2024 ప్రారంభంలో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు..






## దసరాకు ‘భగవంత్ కేసరి’ మామూలుగా ఉండదు: అనిల్ రావిపూడి

ఫస్ట్ ప్రమోషనల్ క్యాంపెయిన్, టైటిల్ రివీల్ గ్రాండ్‌గా జరిగి భారీ విజయాన్ని సాధించింది. ఇపుడు మరో బిగ్‌ట్రీట్ వచ్చింది. గాడ్ ఆఫ్‌మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్స్ సాహు గారపాటి, హరీష్‌పెద్ది కాంబి నేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ‘భగవంత్ కేసరి’..టైటిల్ పోస్టర్ రెండు రోజుల క్రితం విడుదలై టెర్రిఫిక్ రెస్పాన్స్ అందుకుంది..





బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభా కాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈచిత్రం టీజర్ ను లాంచ్ చేశారు.. టీజర్ ప్రపంచ వ్యాప్తంగా 108ప్లస్ థియేటర్లలో స్క్రీన్ చేశారు. టీజర్‌ను పెద్దస్క్రీన్‌లపై చూడటం అభిమా నులకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. భగవంత్ కేసరి పాత్రలో బాలకృష్ణ పవర్‌ప్యాక్డ్ పాత్రలో ప్రజెట్ చేసింది టీజర్.. రాజు అహంకారానికి , మొండివాడికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బాలకృష్ణ వివరిం చటంతో టీజర్ ప్రారంభమైంది.. అర్జున్ రాంపాల్‌ను రూలర్‌గా పరిచయం చేయగా, బాలకృష్ణను మొండివాడిగా చూపించారు.. అడవి బిడ్డ... నేలకొండ భగవంత్ కేసరి అని తనను తాను పరిచయం చేసుకున్నారు బాలయ్య..టీజర్ ఊహకు మించి ఉంది.. భగవంత్ కేసరి కచ్చితంగా సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌కాదని, టీజర్ ద్వారా తెలుస్తోంది.. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని పాత్రలో అనిల్ రావిపూడి చూపించారు.. గెటప్ నుంచి క్యారెక్టరైజేషన్ వరకు పూర్తి భిన్నంగాఉంది.. బాలకృష్ణమాస్, ఆరోగెన్స్, కూల్ నెస్ కూడ టీజర్‌లో చూపించారు.. హిందీ, తెలంగాణ యాసలో బాలకృష్ణ చెప్పిన డైలాగులు దద్ద రిల్లాయి... థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లా డారు.. నటసింహ బాలకృష్ణగారికి జన్మదినశుభాకాంక్షలు అని తెలిపారు. అభిమానులతో పాటు తెలుగు సినిమాను ప్రేమించే ప్రేక్షకులందరూ ఈసినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తార న్నారు. బాలకృష్ణ గారు అద్భు తంగా పెర్ఫార్మ్‌చేశారన్నారు.. భగవంత్ కేసరి నా కెరీర్‌లో గుర్తుండి పోయే సినిమా అవుతుందన్నారు. రామ్‌ప్రసాద్‌గారు అద్భుతమైన విజువల్స్ అందించారని అన్నారు.. ఇది బిగినింగ్ మాత్రమే ముందు ముందు చాలా వస్తాయన్నారు.. కార్యక్రమంలో అర్జున్ రాంపాల్, నిర్మాత సాహుగారపాటి, నిర్మాత హరీష్ పెద్ది మాట్లాడుతూ ఇది శాంపిల్ మాత్రమే అని, ఈ దసరాకు అందరినీ ఉత్సా హపరుస్తామని అన్నారు.కార్యక్రమంలో డిఒపి రామ్‌ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రం షూటింగ్ హైదరా బాద్‌లో జరుగుతోంది.. ఇందులో కోర్ టీం పాల్గొం టోంది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది. ఈ చిత్రం దసరా పండక్కి థియేటర్లలో రాబోతోంది.

# మాతంగులు జీవితాల ఆధారంగా



శ్రీ కృష్ణార్జున మూవీ మేకర్స్ బ్యానర్‌లో పెదారికట్ల చెన్నైబోయిన నరసమ్మ వెంకటేశ్వర్లు యాదవ్ నిర్మాతగా, సివిఎస్‌ఎం వెంకట్ రవీంధ్రనాథ్ ఎంఎస్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ మొదటి చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. గతంలోగ్రామాల్లో మాతంగులుగా జీవిస్తున్నవారి జీవితాలను ఆధారంగా ఒక కథను తీసుకుని హారర్ థ్రిల్లర్ జోడించి ‘టెర్రర్ ద వే ఆఫ్ డెవిల్’ అనేచిత్రం నిర్మిస్తు న్నారు. మొదటి షెడ్యూ ల్ పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరులతో యూనిట్ సభ్యులు మాట్లాడారు. ఈ షెడ్యూల్‌లో ప్రముఖ దర్శకుడు, నటుడు రవిబాబు ఒక మాంత్రి కుడు పాత్రలో కన్పిస్తారని, ఈచిత్రంలో ముగ్గురు కొత్త అమ్మాయిలు హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని తెలిపారు.. రెండో షెడ్యూల్ జూన్ 12 నుంచి ప్రారంభం అవుతుందని ఈ షెడ్యూల్‌లో ప్రముఖ విలన్ పాత్రధారి సత్యప్రకాష్, కమెడియన్ చిత్రం శీను, జబర్దస్త్ టీం, జూనియర్ రాజశేఖర్ , ప్రేమకథ చిత్రం ఫేం సైదులు నటించనున్నారని దర్శకుడు సివిఎస్‌ఎం వెంకట్ రవీంద్రనాథ్ ఎంఎస్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, ఈ చిత్రం కన్నడ, తెలుగు భాషల్లో ఏకకాలంలో నిర్మితం అవుతుందని తెలిపారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని అన్నారు.



న్యూఈవెంట్ పిక్: యంగ్ హీరో శర్వానంద్, రక్షితల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు




# ప్రేక్షకులకు ధన్యవాదాలు..

సూర్యదేవర నాగవంశీ, మారుతీ టీమ్ సమర్పణలో ఐవీవై ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథాచిత్రం ‘ఇంటింటి రామాయణం’.. వెంకట్ ఉప్పటూరి, గోపీచంద్ యిన్నమూరి నిర్మాతలు.. రాహుల్ రామకృష్ణ నవ్యస్వామి, నరేష్, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధానపాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. కల్యాణ్ మాలిక్ సంగీతం అందించారు. గ్రామీణ నేపథ్యంలోమధ్యతరగతి కుటుంబ కథగా తెరకెక్కింది.. ఈచిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో యూనిట్ శనివారం మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు మాట్లాడుతూ, నిన్ననే ఇంటింటి రామాయణం సినిమా థియేటర్లలో విడుదలైందన్నారు. ప్రేక్షకులందరూ సినిమాను స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఎమోషనల్ సీన్స్‌కు కనెక్ట్ అవుతున్నారని అన్నారు.. సంధ్య థియేటర్‌లో షో చూడటానికి వెళ్లామని, ప్రేక్షకుల స్పందన చూసి చాలా ఆనందం కల్గిందన్నారు. అందరూ ప్రశంసిస్తున్నారని తెలిపారు. మానవ సంబంధాల మీద నడిచే సినిమా అని, మనుషులు పరిస్థితులను బట్టి ఎలా మారతారు? వారి నిజ స్వరూపాపాలు ఎలా బయటకు వస్తాయి? అనేది ఈసినిమాలోచూపించామని అన్నారు. నటి నవ్యస్వామి, నటుడు అంజి, నటి కవిత, బాలనటి చైత్ర తదితరులు మాట్లాడారు.



# మెరిసే చర్మం కోసం ..



మచ్చల్లేని మెరిసే, మృదువైన చర్మం కావాలని ఎవరి కుండదు? కానీ ఇది ఖరీదైన క్రీములు, పూతల తోనే రాదు. లోపల్నుంచీ పోషణ కావాలి. కాబట్టి, వీటిన ఆహారంలో తప్పక చేర్చుకోండి.



**డార్క్ చాక్లెట్..** పాలీఫినాల్స్, ఫ్లావనాల్స్ ఇకా ఇతర యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలం. ఇవి ఎండ నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా వృద్ధాప్య ఛాయలను నెమ్మదింపజేస్తాయి.



**అవిసెలు :** ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలం. చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సాయపడతాయివి. జిడ్డు చర్మం ఉన్నవారికి దివ్యౌషధం. టీ, పండ్ల రసాలు, స్మూతీల్లో దీన్ని చేర్చుకోండి. రక్తంలో చక్కెర స్థాయులనే కాదు. చర్మంలో నూనె ఉత్పత్తినీ తగ్గిస్తుంది. ఇక మొటిమలకు తావేది?




**చియా..** ఒమెగా ఫ్యాటీ ఆసిడ్లు ఎక్కువ. దీనిలోని పోషకాలు చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొలాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు రాకుండా అడ్డుకుంటాయి.

**అల్లం..** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఇవి చర్మపొరల్ని ఆరోగ్యవంతం చేయడమే కాక అలర్జీల నుంచీ కాపాడతాయి.



**అవకాడో..** ముడతలు, పిగ్మెంటేషన్ బాధిస్తు న్నాయా? దీన్ని తెచ్చేసు కోండి. దీనిలో ఎక్కువ మొత్తంలో ఉండే మోనోశాచ్చు రేటెడ్ కొవ్వులు చర్మానికి ఆరోగ్యాన్నిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. ❑

# ఎంతోమంది గృహిణులకు ఉపాధినిస్తూ..



కొత్తగా ప్రయత్నించడానికి వయసు అడ్డుకాదని ఆ అమ్మ అభిప్రాయం. చేసేది ఏదైనా ప్రకృతికీ.. చుట్టూ ఉన్నవారికీ సాయపడాలన్నది కూతురి భావన. ఇద్దరూ కలిసి ప్రారంభించిన వ్యాపారం విజయవంతమవడమే కాదు.. ఎంతోమంది గృహిణులకీ ఉపాధినిస్తోంది. మీనాక్షి, ఐశ్వర్యల ప్రయాణమేంటో తెలుసుకుందాం.

వృథాని అందమైన వస్తువులుగా మలచడంలో మీనాక్షి జావర్‌ది అందెవేసిన చేయి. అత్తగారితో కలిసి వృథా వస్త్రాలు, పాత్రలను గృహాలంకరణ వస్తువులుగా తీర్చిదిద్దేవారు. ఈమె కూతురు ఐశ్వర్య డిజైనింగ్‌లో బ్యాచిలర్స్ పూర్తి చేసింది. వీళ్లది రాజస్థాన్‌లోని కోటా. అమ్మ చేతి మాయ చూసిన ఐశ్వర్యకి 'సస్టెయినబుల్ బ్రాండ్ ప్రారంభించాదలనిపించింది. అమ్మ, బామ్మ చేతి పనితనం చిన్నతనం నుంచీ చూస్తున్నా. వాళ్ల గొప్పతనం మాత్రం ప్రాజెక్టు సమయంలో తెలిసింది. నేను చదివింది కర్ణాటకలో, ప్రాజెక్టు పనిలో భాగంగా బీదర్ వెళ్లా. అప్పుడు ఎంతోమంది గృహిణులు పాత వస్తువులు, వస్త్రాలను అందమైన కళాకృతులుగా తీర్చిదిద్దడం గమనించా. వాళ్ల సృజనాత్మకత చూసి ఆశ్చర్యమేసింది. వాటిని ప్రపంచానికి అందించే వేదిక ఉంటే బాగుండేది అనిపించింది. అప్పుడే అమ్మ ప్రతిభ ఇంటికే పరిమితమైందే అనిపించింది. గృహిణుల చేతుల్లో దాగున్న ఈ మ్యాజిక్‌ని ప్రపంచానికి పరిచయం చేయాలనుకున్నా' అంటుంది ఐశ్వర్య. అమ్మతో తన ఆలోచన పంచుకొని, చేయి కలపమంది. అందరూ 'ఈ వయసులోనా?' అన్నా మీనాక్షి మాత్రం 'ఇన్నేళ్లు కుటుంబాన్ని నడిపించా. ఇప్పుడైనా నచ్చింది ఎందుకు ప్రయత్నించకూడదు? అయినా ఏదైనా చేయడానికి వయసుతో పనేముంది అనుకొని ముందుకే సాగారు. అలా 2019లో 'ఏకత్ర మొదలైంది. వెబ్‌సైట్ ప్రారంభించి ప్రకృతిలో త్వరగా కలిసిపోయే పేపర్, వస్త్రాలతో చేసిన, అప్‌సైకిల్డ్ వస్తువులను అమ్ముతున్నారు. దీన్ని గమనించిన 'ఫ్యాబ్ ఇండియా' వీళ్లకో భారీ ఆర్డర్ ఇచ్చింది. తమ ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి అందమైన పేపర్, వస్త్ర బ్యాగులను రూపొందించమంది. విజయవంతంగా పూర్తిచేయడంతో పేరుతోపాటు కలిసి పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. అలా వ్యాపారం పెరిగింది.

ఉద్యోగం చేస్తూనే వెబ్‌సైట్ వ్యవహారాలన్నీ ఐశ్వర్య చూసుకునేది. తయారీ, పంపిణీ వంటివి మీనాక్షి బాధ్యతలు. మనమే ఎదిగితే ఏం లాభం? నలుగురికీ సాయమవ్వాలిగా అన్న ఆలోచన వచ్చింది. మీనాక్షికి. దీంతో చుట్టుపక్కల గృహిణులతో మాట్లాడి, వారికి శిక్షణిచ్చారు. వాళ్ల తయారు చేసినవాటినీ వెబ్‌సైట్ ఉంచడం మొదలుపెట్టారు. వ్యాపారం విస్తరిస్తుండటంతో ఐశ్వర్య 2021లో ఉద్యోగాన్నీ వదిలేసి, పూర్తిగా దీనిపైనే దృష్టిపెట్టింది. నలుగురితో మొదలై ఇప్పుడు ఆ సంఖ్య 32 మందికి చేరింది. చిన్నముక్కలనీ తిరిగి అప్‌సైకిల్ చేస్తాం. ఇప్పటివరకూ 75 వేలకుపైగా మీటర్ల వస్త్రాన్ని అప్‌సైకిల్ చేశాం. ఇదే పెట్టుబడి దారుల్నీ ఆకర్షిస్తోందనే వీళ్ల వ్యాపారం కోట్లకు చేరుకుంది. షార్క్‌ట్యాంక్ నుంచి రూ.20లక్షలు పెట్టుబడీ దక్కించుకుంది. ❑

# ఇప్పుడే ఎందుకనుకుంటున్నారా?

చాలామంది పిల్లలకు ఏవైనా పనులు నేర్పించాలంటే నెమ్మదిగా వాళ్లే నేర్చుకుంటారులే అనేస్తారు. కానీ జీవన నైపుణ్యాలు నేర్చుకోడానికి ఎదిగే వయసే సరైన సమయమట. వారికి 12 ఏళ్ల వచ్చేలోపు ఈ అలవాట్లు నేర్పించాలంటున్నారు నిపుణులు.



- స్టవ్ మీద చేసే వంటలు కాకపోయినా కనీసం శాండ్‌విచ్‌లు షేక్‌లు వంటివి వారే స్వయంగా తయారుచేసుకునేలా ఉండాలి.
- నిద్ర లేవగానే బెడ్‌షీట్లు మడత పెట్టుకోవటం. వాళ్ల వస్తువులు సర్దుకోవం, గదిని శుభ్రం చేసుకోవటం వంటివి తెలిసుండాలి. అలానే రోజూ ప్రయాణించే మార్గాలు, ఇంటి నుంచి స్కూలుకి వెళ్లే మార్గం గుర్తుంచుకోగలగాలి.
- కనీస అవసరాలైన పాలు, పెరుగు, కిరాణా సామాన్లు వంటి కనీస వస్తువు లను దగ్గరలోని దుకాణాల నుంచి తీసుకొచ్చే నైపుణ్యం ఉండాలి. అలానే అపాయాలప్పుడు ప్రాథమిక చికిత్స అందించే వస్తువులు, మందుల గురించి తెలుసుకొని ఉంటే మంచిది. పెద్దవాళ్లు సమయానికి లేకపోతే వాళ్లే చికిత్స చేసుకుంటారు.
- ఒక్కొక్కసారి మనకు ఏదైనా పనిపడి బయటకెళ్లే సందర్భం రావొచ్చు. ఇంట్లోఎవరు ఉన్నా, లేకపోయినా సరే తన కన్నా చిన్నవాళ్లను చూసుకునే నైపుణ్యం పెద్ద పిల్లలకు రావాలి. అలానే వాళ్ల అభిప్రాయాలు, ఆలోచనలు ఎదుటివారికి స్పష్టంగా చెప్పగలిగేనేర్పు ఉండాలి.
- ఈ వయసు కల్లా పిల్లలు సొంతంగా వాళ్ల హోం వర్క్ వాళ్లే చేసుకునేలా ఉండాలి. ఏవైనా సందేహాలు వస్తే తీర్చొచ్చు. అంతేకాని వాళ్ల పని కూడా మీరే చేయకూడదు. అంతేకాదు. కుటుంబంలో కనీసపం ఒకరిద్దరివైనా ఫోన్ నంబర్లు కంఠత వచ్చేలా చూడాలి. అప్పుడే తెలియని ప్రదేశాల్లోకి వెళ్లినప్పుడు ఇవి ఉపయోగపడతాయి. అలానే ఏవి సురక్షిత ప్రాంతాల్లో, ఏవి కావో వాళ్లకు కనీస అవగాహన ఉండాలి. అప్పుడే ప్రమాదాల బారిన పడకుండా ఉంటాయి.

# ఏకాగ్రత పెరుగుతుంది

రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడవాలా.. మనసు ప్రశాంతంగా ఉండాలా.. మేను మెరిసిపోవాలా.. ఆరోగ్యమూ కావలంటారా.. అయితే ఉదయం లేవగానే ఈ యోగాసనాలు వేయడానికి ప్రయత్నించండి. అన్నీ మీ సొంతమవుతాయి.



**ధ్యానం:** ఐదు నిమిషాలపాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. ఇలా రోజు చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా మారుతుంది.

**చైల్డ్ పోజ్:** మ్యాట్‌పై మోకాళ్లను మడిచి పాదాలు పిరుదులను తాకేలా కూర్చోవాలి. ముందుకు వంటి చేతులు, తలను భూమికి తాకిస్తూ గాలి పీల్చుకోవాలి. ఈ స్థితిలో మీరు ఉండగలిగనంత సేపు ఉండాలి. ఆ తర్వాత పైకి లేచే క్రమంలో గాలిని బయటకు వదలాటి. ఇలా కనీసం అయిదే నుంచి పదిసార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల పొట్ట తగ్గుతుంది. చర్మం కాంతులీనుతుంది.

**క్యాట్ కౌ ..** రెండు పీలు స్తూ, పొట్టను లొపలివైపున కు లాగాలి. ఇప్పుడు గాలి వదులుతూ తలను పైకి లేపాలి ఇలా ఇరవై సార్లు చేయాలి. ఈ ఆసనం వేయడం వల్ల మెడ భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. నాడులు ఉత్తేజంగా మారతాయి. చాలాసేపు కూర్చొని పనిచేసేవారు దీన్ని ప్రయత్నిస్తే మంచిది. ❑

# వేడి దాహానికి సబ్జా

వేడి దాహం.. నీరసం, నిస్సత్తువ వీటి నుంచి ఉపశమనం పొందాలన్నా.. అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా కాసిని సబ్జాగింజలు నానేయండి. పాలతో, రోజ్‌సిరప్‌తో.. నిమ్మకాయరసం పానీయాలు కలపండి, ఎండ, చెమట కారణంగా పోయిన పోషకాలని తిరిగి రాబట్టుకోండి.

## కస్టర్డ్ ఫలూదా



**కావాల్సినవి :** పాలు-2 కప్పులు (ఫుల్‌క్రీం మిల్క్), సబ్జా గింజల-చెంచా, సేమియా-అరకప్పు, కస్టర్డ్ పౌడర్-రెండు చెంచాలు, తరిగిన పండ్ల ముక్కలు-రెండు కప్పులు, పంచదార-పావుకప్పు, రోజ్‌సిరప్-పావుకప్పు, ఐస్‌క్రీం-టాపింగ్‌కోసం, డ్రైఫ్రూట్స్ పలుకులు-2 చెంచాలు, టూటీఫ్రూటీ-2, చెర్రీస్-అలంకరణకు.


**తయారీ :** సబ్జా గింజలని పావుగంట నానబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాలు మరిగించుకుని, అందులో సేమియా వేసి తక్కువ మంట మీద ఉడికించుకోవాలి. పంచదార కూడా వేసి బాగా కలపాలి. ఇప్పుడు కొన్ని పచ్చిపాలలోల కస్టర్డ్ మిల్క్ పొడి వేసి ఉండల్లేకుండా కలిపి, పంచదార కలిపిన పాలల్లో వేసుకోవాలి. ఉండలు రానీయకుండా కలుపుతూ రెండు నిమిషాలు తర్వాత కట్టేయాలి. చల్లారాక ఫ్రిజ్‌లో ఉంచాలి. దానిమ్మ, అరటి, ద్రాక్ష, మామిడి వంటి పండ్ల ముక్కలని ఫలూదాలోకి ఎంచుకోవచ్చు. పొడవాటి గ్లాసుల్లో ముందు రోజ్‌సిరప్, తర్వాత సేమియా, ఆపై సబ్జాగింజలు, తర్వాత తరిగిన పండ్లముక్కలు, చివరిగా ఐస్‌క్రీం టూటీఫ్రూటీ, డ్రైఫ్రూట్ పలుకులు, చెర్రీలు వేసుకుంటే ఫలూదా సిద్ధం.

## రూఅఫ్జాతో..



**కావాల్సినవి :** సబ్జాగింజలు-రెండు చెంచాలు, ఐస్‌క్యూబ్స్- తగినన్ని, చల్లటి నీళ్లు-2 గ్లాసులు, రూఅఫ్జా సిరప్-6 చెంచాలు, నిమ్మరసం-2 చెంచాలు, పుదీనా ఆకులు-ఆరు.

**తయారీ :** సబ్జాగింజల్ని శుభ్రం చేసి కడిగి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఈ గింజలు వేసి రెండుగంటలపాటు నానబెట్టుకుంటే చక్కగా ఉబ్బుతాయి. ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, రూఅఫ్జా సిరప్ వేసి బాగా కలపాలి. ఆ తర్వాత.. సబ్జాగింజలు, నిమ్మరసం, పుదీనా ఆకులు, ఐస్‌క్యూబ్స్ వేస్తే రూ.అఫ్జా, సబ్జా గింజల పానీయం సిద్ధం. ఎండ నుంచి ఉపశమనంతోపాటు పోషకాలూ అందుతాయి.



## పుచ్చకాయతో...

**కావాల్సినవి :** పుచ్చకాయ ముక్కలు-మూడు కప్పులు, సబ్జాగింజలు-చెంచా, పంచదార నాలు చెంచాలు, నల్లుప్పు-అరచెంచా, జీలకర్ర- పావుచెంచా, నీళ్లు-పావుకప్పు, పుదీనా ఆకులు-ఐదు.

**తయారీ :** సబ్జాగింజల్ని పదినిమిషాలు నాబెట్టి నీళ్లు వడకట్టుకోవాలి. మూడు కప్పుల పుచ్చకాయ ముక్కల్లో ఒక కప్పు ముక్కలని సన్నగా తరిగి పెట్టుకోవాలి. మిగిలిన పుచ్చకాయ ముక్కలు, జీలకర్ర, నల్లుప్పు, పంచదార వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసుల్లో పుచ్చకాయ రసం వేసుకుని కొద్దిగా పుచ్చకాయ ముక్కలు, నానబెట్టిన సబ్జాగింజలు, పుదీనా ఆకులు వేసుకుంటే ఈ పానీయం భలే రుచిగా ఉంటుంది.

## రోజ్‌మిల్క్‌తో...



**కావాల్సినవి :** పాలు-అరలీటరు, రూఅఫ్జా-ఆరు చెంచాలు, పంచదార-రెతడు చెంచాలు, టూటీఫ్రూటీ-మూడు చెంచాలు, క్యూబ్స్ -కప్పు.

**తయారీ :** ఒక గిన్నెలో సబ్జాగింజల్ని శుభ్రం చేసి పదినిమిషాలు నానబెట్టి, నీళ్ల వడకట్టుకోవాలి. మరొక గిన్నెలో పాలు కాచి చల్చార్చి పెట్టుకోవాలి. మిక్సీలో పంచదార, రూఅఫ్జా, ఐస్‌క్యూబ్స్, కాచి చల్లార్చిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు గ్లాసులో ఒక చెంచా రోజ్‌సిరప్, బ్లెండ్ చేసి పెట్టుకున్న రోజ్‌మిల్క్, తగినన్ని సబ్జా గింజలు వేసి కలపాలి. పైన టూటీఫ్రూటీ ముక్కలు వేసుకుంటే రోజ్‌మిల్క్ సిద్ధం.

## సబ్జా పాయసం....



**కావాల్సినవి :** జీడిపప్పులు-అరకప్పు, సబ్జాగింజలు-రెండు చెంచాలు, పాలు-రెండు కప్పులు, పంచదార-మూడు చెంచాలు, బాదం పప్పులు-నాలుగు, యాలకులు-రెండు, నెయ్యి, చెంచా, జీడిపప్పు పలుకులు-చెంచా.

**తయారీ :** సబ్జా గింజలని 20 నిమిషాలపాటు నానబెట్టుకుని, నీళ్ల వడకట్టుకోవాల. బాదం, జీడిపప్పులు, యాలకులు వీటిని దోరగా వేయించి మిక్సీలో పొడికొట్టుకోవాలి. పాలు మరిగించుకుని అందులో జీడిపప్పు పొడి వేసి ఉండకట్ట కుండా బాగా కలుపుకోవాలి. దీనికి పంచదార కలిపి అది కరిగాక, సబ్జా గింజలు వేసుకుని నాలుగు నిమిషాలు ఉడకనిచ్చి, స్టౌ కట్టేయాలి. ఒక చిన్న పాన్‌లో నెయ్యి వేసి వేడెక్కాక అందులో జీడిపప్పు పలుకులు వేసి దోరగా వేగాక పాలను వేసుకుని కలిపితే సబ్జా పాయసం సిద్ధం. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# ఇతరుల క్షేమం గురించి ప్రార్థించాలి..

అంతర్వాణి



'యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించియున్నారు. నామీదికి లేచువారు అనేకులు. దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్ను గూర్చి చెప్పువారు అనేకులు. యెహోవా, నీవే నాకు కేడెముగాను, నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు. ఎలుగెత్తి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టునప్పుడు ఆయన తన పరిశుద్ధ పర్వతము నుండి నాకుత్తరమిచ్చును' (కీర్తన 3:1-4). ఇది దావీదు మహారాజు అనుభవం. అవును మనం దేవుడిని విశ్వసించినప్పుడు మనకు ఎన్నో శ్రమలు వస్తాయి. మనల్ని బాధించేవారు మన చుట్టూ నిరంతరం ఉంటూనే ఉంటారు. ఇంకా చెప్పాలంటే లోకస్తుల కంటే మనకే శత్రువులు ఎక్కువగా ఉంటారు. అలాగని మనమేమీ వారిమీదకు గొడవలకు దిగము. వారే మనపైకి వస్తుంటారు. మనల్ని విమర్శించడం మాత్రమే కాదు, మనకు వ్యతిరేకంగా ఎన్నో పనులు చేస్తుంటారు. అయినా మనల్ని ద్వేషించేవారిపైకానీ, మనల్ని విమర్శించేవారిపై మనం ఎలాంటి ప్రతీకారానికి పూనుకోలేం. పూనుకోకూడదు కూడా. మనం మౌనంగా వారి రక్షణ గురించి ప్రార్థించాలి. మన నిజక్రైస్తవ భక్తిని చూసి, వారు ఒకరోజు తప్పనిసరిగా మారుమనసును పొందుతారు. అయితే మనకు కావాల్సింది ఒకేఒక్కటి అదే సహనం, ఓర్పు. దావీదు ఎంతో యుద్ధ నేర్పరి. కొన్నివేల మందిని యుద్ధంలో హతమార్చాడు. అయినా తన బలాన్ని ఆధారం చేసుకోకుండా, శత్రువులు అతనిని బాధించినప్పుడు దేవుడికే విన్నవించుకున్నాడు. తనను బాధించేవారి నుండి రక్షించమని వేడుకున్నాడు. సొంత కుమారుడు అబ్షాలోము తండ్రిపై తిరుగుబాటు చేసి, రాజ్యాన్ని చేజిక్కించుకున్నప్పుడు దావీదు యుద్ధం చేస్తే అబ్షాలోము ఓడిపోతాడు. అయితే దావీదుకు యుద్ధం చేసి, అపారమైన ప్రాణ, ఆస్తి నష్టం చేయడానికి ఇష్టపడక, యేరుషలేంను వదిలేసి పారిపోయాడు. తర్వాత దేవుడే అబ్షాలోమును నుంచి దావీదును కాపాడాడు. దావీదుకు అనేకమంది శత్రువులు ఉన్నారు. కానీ వారి క్షేమం గుర్తించి ప్రార్థించాడు. తద్వారా నీతిమంతుడిగా, దేవుడికి ఇష్టమైన రాజుగా చరిత్రలో నిలిచిపోయాడు. మనకూ ఆదర్శప్రాయుడయ్యాడు. అన్నింటికంటే మిన్నగా యేసుక్రీస్తును సిలువలో హతమార్చినప్పుడు వారిని క్షమించమని వేడుకున్నాడు. మన శత్రువుల గురించి ప్రార్థించాలని దేవుడు మనకు ఆజ్ఞ ఇస్తున్నాడు. కాబట్టి మనం అందరినీ ప్రేమించాలి, అందరి రక్షణ గురించి ప్రార్థించడం మన కర్తవ్యం, బాధ్యత.

-పి.వాణిపుష్ప

# నిరూపించుకోవడానికి వెనకాడొద్దు !



కార్యాలయంలో ప్రెజెంటేషన్‌లు ఇవ్వడం, సమావేశాలకి సమన్వయకర్తగా పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి కానీ పనిచేయడం, వేదికలపై ప్రసంగించడం.. నేటి కార్పొరేట్ సంస్కృతిలో తప్పనిసరి. కానీ చాలామంది అమ్మాయిలు బాధ్యతలు తీసుకోవడానికీ, ముందుండి నడిపించడానికీ వెనుకాడుతుంటారు. ఈ ఇబ్బందిని అధిగమించడానికి కొన్ని సూచనలు చేస్తున్నారు కెరియర్ నిపుణులు.

- మాట లతో ఆకట్టు కోవా లంటే.. మాట్లాడే అంశం పై ముందు మనకి పట్టుండాలి. కొంతసాధన చేయాలి. అప్పుడు భయపడ కుండా ముందడుగు వేయగలరు.
- మాట్లాడేటప్పుడు ఎదుటివాళ్ల దృష్టిని ఎక్కువగా ఆకర్షించేవి హావభావాలే. మనం చెప్పే విషయాలని ఎలాగూ ఒకటి.. రెండూ.. మూడు.. అంటూ పాయింట్లుగా వివరిస్తుంటాం కదా! ఆ ఒకటి.. రెండు అంటూ చేతివేళ్లనే చూపించండి. చెప్పే విషయాన్ని చేతులతో వ్యక్తపరచండి. దీనివల్ల మీరు చెప్పేది ఏదైనా సరే ఎదుటివారిదృష్టిని మరల్చనీయదు.
- సమావేశాల్లో సమన్వయకర్తగా వ్యవహరించాల్సి వచ్చినప్పుడు..కంగారెందుకు? ప్రణాళికతో ముందకెళ్లే అన్నీ క్రమ పద్ధతిలో జరిగి పోతాయి. అయితే, దీన్ని నోటిమాటగా అనుకోవద్దు. ఓ పుస్తకంలో మీరు చేయాల్సి ప్రతి పీన ప్రారంభం నుంచి చివరి వరకూ రాసుకోండి. స్నేహితుల పాయమూ తీసుకోండి. కచ్చితంగా పూర్తి చేయగలరు.
- ప్రెజెంటేషన్లు ఇచ్చేప్పుడు..అది వీలైనంత సూటిగా ఉండాలి.సింపుల్‌గా గ్రాఫిక్స్, ఇమేజ్‌లతో చూపించగలగాలి. ఇందుకు తగ్గట్లుగా సాధన చేస్తే మీరు సాధించలేనిదంటూ ఏమీ ఉండదు. ❑

# ఐపిఎల్ క్రికెట్టా.. జట్టుకు ఆడటమా?



## బిసిసిఐ కొత్తరూల్ తీసుకురావాలి: రవిశాస్త్రి


**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ టాప్ ఆర్డర్ గోరంగా విఫలం కావడంపై తీవ్ర విమర్శలువచ్చాయి. ఐపిఎల్‌లో అదరగొట్టిన కోహ్లీ, గిల్ వంటి ఆటగాళ్లు తేలిపోవడంపై టీమిండియా మాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి కఠిన వ్యాఖ్యలుచేసాడు. విరాట్ 14పరుగులుచేస్తే గిల్ 13 పరుగులకే క్రీజును వీడాడు. దీనితో బిసిసిఐముందు రవిశాస్త్రి కొన్ని ప్రతిపాదనలు తెచ్చాడు. ఆటగాళ్లు భారత జట్టుకు ఆడేందుకు ఆసక్తిగా ఉన్నారా ఫ్రాంచైజీ క్రికెట్‌ను మాత్రమే ఆడతారా అనే క్లాజ్‌ను ఐపిఎల్‌కాంట్రాక్టులోపొందుపరిచేవిదంగా బిసిసిఐ నిర్ణయించాలని సూచించాడు. ఆటగాళ్ల ప్రాదాన్యత ఫ్రాంచైజీ క్రికెట్టా, భారత్‌జట్టు తరపున ఆడటమా అన్న నిర్ణయం తెలపాలని కేవలం ఫ్రాంచైజీ క్రికెట్ అంటే ఇక డబ్ల్యుటిసి ఫైనల్‌గురించి మరిచిపోవాలని అన్నాడు. ఒకవేళ ఇదే ముఖ్యమని భావిస్తే బిసిసిఐ కీలకనిర్ణయం తీసుకోవాలి. అందుకోసమే ఐపిఎల్ కాంట్రాక్టులో ఒక క్లాజ్‌ను చేర్చాలని అన్నాడు. భారత్‌తరపున ఆడాల్సివస్తే ఐపిఎల్‌నుంచి బయటకు రావాలన్న నిబంధన ఉండాలని, ఫ్రాంచైజీనుంచి అనుమతి కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని, భారీ మొత్తం ఇన్వెస్ట్‌చేసి ఆటగాళ్లను కొనుగోలుచేస్తారని, కస్టోడియన్ బిసిసిఐ కాబటి తుదినిర్ణయం తీసుకోవాలని రవిశాస్త్రిసూచించాడు.

# టాలీవుడ్ డైలాగులతో అదరగొట్టిన స్టీవ్‌స్మిత్



**లండన్:** ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు మరోక్రికెటర్ ఇపుడు తోడయ్యాడు. వార్నర్ తెలుగు సినిమాల్లో పాటలకు డ్యాన్సులుచేస్తూ డైలాగులు చెపుతూఊరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు అదే కోవలో మరో స్టార్ స్టీవ్ స్మిత్ తయారయ్యాడు. తెలుగుసినిమాల్లోని మాస్ డైలాగులు చెపుతూ అలరించాడు. అపాయింట్‌మెంట్ లేకుండా వస్తే వెకేషన్ చూడను,లొకేషన్ చూడను. ఫ్లూటు జింకముందు ఊదు సింహం ముందుకాదు. డోంట్‌ట్రబుల్‌ది ట్రబుల్ ఇఫ్‌యు ట్రబుల్‌ది ట్రబుల్.ట్రబుల్‌ట్రబ్స్‌యూ ఐయామ్‌నాట్‌ది ట్రబుల్. ఐయామ్‌ది ట్రూత్ అంటూ హీరో నందమూరి బాలకృష్ణ డైలాగులు వల్లెవేసాడు స్మిత్.కొన్ని ఎంతో స్పష్టంగా చెప్పిన స్మిత్ మరికొన్ని డైలాగులకు తడబడ్డాడు. ఓవల్‌లోజరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీచేసిన స్మిత్ ఆస్ట్రేలియా భారీ స్కోరుచేయడంలో తన వంతుపాత్రపోసించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనే 19 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# ఓవల్ పిచ్‌పై శార్దూల్ అసంతృప్తి



**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్ నాలుగోరోజుకు చేరింది. ఈక్రమంలో మ్యాచ్ జరుగుతున్న కెన్నింగ్టన్ ఓవల్‌పిచ్‌పై టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ కీలక వ్యాఖ్యలుచేసాడు. పిచ్‌ను సరిగ్గా సిద్ధంచేయలేదన్న శార్దూల్ 2021లో ఇక్కడ తాము ఆడిన పిచ్‌కంటే భిన్నంగా ఉందన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 157 పరుగులతేడాతోమ్యాచ్‌గెలిచింది. అందులో శార్దూల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీలతో రాణించాడు. ఇపుడు ఫైనల్‌పిచ్‌పై స్పందిస్తూ ఆటకొనసాగుతున్నపుడు గంతలో రోలర్లను ఉపయోగించడంతో పిచ్ ఫ్లాట్‌గా మారింది. కానీ ఈ సారి అలాజరగడంలేదు. పిచ్ అంతగా సిద్దంగా లేనట్లుతెలుస్తోంది. గత రెండురోజులను చూస్తే కాస్త ఎగుడు దిగుడుగా ఉందన్నాడు. ఐసిసి ఫైనల్ లాంటి మ్యాచ్‌ల్లో ఇదే సరైన టోటల్ స్కోర్ అని ఎవరూ చెప్పలేరన్నాడు. మంచి భాగస్వామ్యం ఉంటే చాలని 450 పరుగులైనా ఛేదించవచ్చన్నాడు. ఇక్కడ గత ఏడాది ఇంగ్లండ్ ఎక్కువ వికెట్లు కోల్పోకుండానే 400 పరుగులను ఛేదించిందని శార్దూల్ పేర్కొన్నాడు.

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన ఆసీస్


## భారత్‌ముందు 444 పరుగుల టార్గెట్



**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. 84.3 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 270 పరుగులవద్ద ఆసీస్ డిక్లేర్‌చేసింది. దాంతోభారత్‌ముందు 444 పరుగుల భారీ టార్గెట్‌ను ఉంచింది. అలెక్స్ క్యారీ 105 బంతుల్లో ఎనిమిది ఫోర్లతో 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఆతడికి మిచెల్ స్టార్క్ ఏడు ఫోర్లతో 41 పరుగులుచేసిమంచి సహకారం అందించాడు. ఇద్దరూ ఏడో వికెట్‌కు 93 పరుగులుజోడించారు. దాంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 400 పరుగులు దాటింది. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లుతీసాడు. ఉమేష్‌యాదవ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి. షమీ ఒక వికెట్‌సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు నాలుగు వికెట్లకు 123 పరుగులతో నాలుగోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్ నాలుగోరోజు ఒక్కపరుగు చేయకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఈదశలోక్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, గ్రీన్‌తో కలిసి నెమ్మదిగా ఆడాడు. దాంతో స్కోరుబోర్డు నెమ్మదిగా కదిలింది. ఈ క్రమంలో బౌలింగ్‌కు వచ్చిన జడేజా గ్రీన్‌ను ఔట్‌చేసాడు. ఇక్కడినుంచి క్యారీ తన బ్యాట్‌కుపనిచెప్పాడు. వేగంగాపరుగులుచేసాడు.లంచ్‌తర్వాతకూడా స్టార్‌వేగం తగ్గించలేదు. స్కోరుబోర్డు వేగంగా కదిలింది. బౌలింగ్ వచ్చిన షమీ మిచెల్‌స్టార్క్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే కమిన్స్‌కూడా ఔట్ అయ్యాడు. అనంతరంఆస్ట్రేలియా డిక్లేర్‌చేసింది. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 69.4 ఓవర్లలో 296 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అజింక్యారహానె 129 బంతుల్లో 83 పరుగులుచేసాడు. శార్దూల్‌ఠాకూర్ 109 బంతుల్లో 51పరుగులుచేసి అర్ధసెంచరీతో రాణించాడు. రవీంద్రజడేజా 48 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బైలర్లలో ప్యాట్‌కమిన్స్‌మూడు వికెట్లుతీసాడు. బొలాండ్, గ్రీన్ స్టార్క్ తలా రెండు వికెట్లు సాధించారు. నాథన్ లయన్‌కు ఒక వికెట్ లభించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాకు 173 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 121.3 ఓవర్లలో 469 పరుగులకు ఆలౌట్ అయింది. మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లతో ఆసీస్ నడ్డివిరిచాడు. షమీ, శార్దూల్‌ఠాకూర్‌లకు చెరో రెండు వికెట్లు దక్కాయి. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ 174 బంతుల్లో 163పరుగులుచేసాడు. స్టీవ్ స్మిత్ 121పరుగులుచేసి సెంచరీలతో కదం తొక్కారు. అలెక్స్ క్యారీ 48, డేవిడ్ వార్నర్ 43 పరుగులతో పర్వాలేదనిపించారు. అయితే ఇపుడు టెస్ట్‌మ్యాచ్ గెలవాలంటే భారత్ టార్గెట్ ఏకంగా 444 పరుగులు,. ఒకటిన్నర రోజులుమాత్రమే మిగిలి ఉన్నా చరిత్ర తిరగరాస్తే తప్ప భారత్ గెలిచే సూచనలు లేవు. ఓవల్‌పిచ్‌చరిత్రలో ఇప్పటివరకూ 300 సమీపంలో టార్గెట్‌ను ఏ ఒక్కజట్టు కూడా ఛేజ్‌చేయలేదు. చివరిగా 1902లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 263పరుగుల టార్గెట్‌ను ఇంగ్లండ్‌ఛేజింగ్‌చేసింది. ఆసీస్ విధించిన 444 పరుగుల టార్గెట్‌ను ఛేదించడం భారత్‌కు అత్యంత కష్టంగానే భావించాలి. టీమిండియా బ్యాటర్లు డిఫెన్సివ్‌గా ఆడితే లక్ష్యం ఛేదించే వీలులేదు. కచ్చితంగా భారత్ ఆటగాళ్లవేగం పెంచాలి. రోహిత్ ఫామ్‌లో లేకపోవడం, ఇంగ్లండ్‌లో ఆడిన అనుభవం గిల్‌కు లేకపోవడం కొంత ఆందోళనకలిగించేదే. మరోసారి పుజారా, కోహ్లీలపైనే భారత్‌బ్యాటింగ్ ఆధారపడాల్సి ఉంది. వారుకూడా ఫెయిల్ అయితే ఈమ్యాచ్‌లో భారత్ ఓటమి ఖాయం అని ఫ్యాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# పెళ్లిచేసుకుంటావా గిల్?

## స్టేడియంలో యువతి ప్రపోజల్




**లండన్:** టీమిండియాలో అన్ని ఫార్మాట్లలోరాణిస్తున్న శుభ్‌మన్‌గిల్‌కు అమ్మాయిల ఫాలోయింగ్‌కూడా ఎక్కువే. తన బ్యాటింగ్‌తోప్రిన్స్ అని పేరు సంపాదించిన గిల్‌ను అమ్మాయిలు ఇపుడు తెగ ఇష్టపడుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్ ఆడుతున్న గిల్‌కు మైదానంలోనే ఒక యువతి ప్రపోజ్‌చేసింది. నన్ను పెళ్లిచేసుకుంటావా గిల్ అంటూ ప్లకార్డును చేతబట్టుకుని మరీ ప్రదర్శించింది. ఈ అమ్మాయి చేష్టలు మొత్తం కెమేరాల్లో పడ్డాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగా మూడోరోజు ఈఘటన జరిగింది. యువతిప్రతిపాదనను చూసి శుభ్‌మన్‌గిల్ తెగ సిగ్గుపడిపోయాడు. అమ్మాయి ప్రపోజల్‌ప్రభావమో ఏమోకానీ తర్వాత గిల్ ఒక సునాయాస రనౌట్‌ఛాన్స్‌ను మిస్‌చేసాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో సిరాజ్ బౌలింగ్‌లో మార్నస్ లబుషేన్ ఆడిన సాట్‌నేరుగా గిల్‌చేతికి వెళ్లింది. సమన్వయ లోపంతో ఇద్దరూ బ్యాటింగ్‌వైపే పరుగెత్తారు. స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న గిల్ అది గమనించకుండా ఫీల్డర్‌లేని చోటుకు బంతిని విసిరాడు. దీనితో సులువుగా రనౌట్‌చాన్స్ మిస్ అయింది. ఐపిఎల్‌లో పరుగులు వరద పారించిన గిల్ ఇంగ్లండ్ మ్యాచ్‌లోమాత్రం తొలి ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతిని తప్పుగా అంచనావేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 13 పరుగులుచేసి వెనుదిరిగాడు.

# గిల్ ఔట్‌పై సందేహాలు?




**లండన్:** డబ్ల్యుటిసి ఫైనల్‌లోభాగంగాఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియాకు షాక్ తగిలింది. 44 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు గిల్ రోహిత్‌లు మంచి బోణీ ఇచ్చారు. ఇద్దరూ కలిసి తొలి వికెట్‌కు 41పరుగులుజోడించారు. టీబ్రేక్‌కు ముందు టీమిండియాకు ఊహించని షాక్ తగిలింది. స్కాట్‌బోలాండ్ బౌలింగ్‌లో షాట్ ఆడే క్రమంలో గిల్ స్లిప్‌లో ఉన్న క్రికెటర్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. దీనితో టీమిండియా తొలి వికెట్ నష్టపోయింది. అయితే గిల్ ఔట్‌పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాచ్‌తీసుకునే క్రమంలో డైవ్‌చేసిన గ్రీన్‌బంతిని అందుకున్నప్పటికీ ఫోర్స్‌కు బంతిని నేలకు తాకించినట్లు కనిపించింది. దీనితో గిల్ రివ్యూకువెళ్లాడు. అల్ట్రా ఎడ్జ్‌లో కెమేరా యాంగిల్‌పరిశీలించగా గ్రీన్ బంతిని అందుకున్నప్పటికీ నేలకు తాకినట్లు కనిపించింద.ఇ అయితేగ్రీన్‌చేతివేలు బంతికింద ఉన్నట్లు థర్డ్ అంపైర్‌మైక్‌లో చెప్పి బిగ్‌స్క్రీన్‌పై ఔట్ అని ప్రకటించారు. థర్డ్ అంపైర్‌నిర్ణయం గిల్‌తోపాటు కెప్టెన్ రోహిత్‌ను విస్తుపోయేలాచేసింది. ఫ్యాన్స్‌కూడా థర్డ్ అంపైర్‌పై ట్రోల్స్ వెల్లువెత్తించారు. థర్డ్ అంపైర్ ఆసీస్ పక్షపాతి అంటూ అందుకే నాటౌట్ అని క్లియర్‌గా కనిపిస్తున్నా ఔట్ ఇచ్చాడని, కళ్లకు గంతలు కట్టుకుని తన నిర్ణయం చెప్పాడని ప్యాన్స్ విమర్శలుచేసారు రిప్ థర్డ్ అంపైర్ అంటూ వ్యాఖ్యలు పోస్టుచేసారు.

# వాణిజ్యం

# దిగివచ్చిన వంట నూనె ధరలు



**ముంబై, జూన్ 10:** ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో ప్రముఖ పాల సరఫరాదారుగా ఉన్న మదర్‌డెయిరీ, ధారా బ్రాండ్ కింద విక్రయించే ఎడిబుల్ ఆయిల్‌ల గరిష్ట రిటైల్ ధరని లీటరుకు రూ.10 తగ్గించింది. కొత్త ధరలతో స్టాక్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. వచ్చే వారం నుంచి మార్కెట్, గ్లోబల్ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్స్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ఎంఆర్‌పి తగ్గిందని కంపెనీ తెలిపింది. వంట నూనెలను సాధారణంగా రిటైలర్లు సీసాలు, ప్యాకెట్లపై ముద్రించిన ఎంఆర్‌పి కంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. గత వారం కేంద్రం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రధానమైన ఎడిబుల్ ఆయిల్‌ల ఎంఆర్‌పిని లీటరుకు రూ.8-12 తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎడిబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ బాడీలను ఆదేశించింది. అంతర్జాతీయంగా ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టడంతో ధార ఎడిబుల్‌ఆయిల్స్ అన్ని రకాల గరిష్ట రిటైల్ ధర లీటరుకు రూ.10 తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. సవరించిన ఎంఆర్‌పి స్టాక్‌లు ఒక వారంలో మార్కెట్‌లోకి రానున్నాయని ప్రతినిధి తెలిపారు. ధారా శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ కొత్త రేటు లీటరుకు రూ.140 కాగా, ధార రిఫైండ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఎంఆర్‌పి లీటరుకు రూ.160కి తగ్గించారు. ధారి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఎంఆర్‌పి ఇప్పుడు లీటరుకు రూ.150కి చేరింది. ధారా వేరుశనగనూనెను లీటరుకు రూ.230 ఎంఆర్‌పి చొప్పున విక్రయిస్తామని ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో రోజుకు 30 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాలను విక్రయిస్తున్న మదర్ డెయిరీ తెలిపింది. జూన్ 2న, ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా, సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ), ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఐవిపిఎ)తో సహా ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆహార నూనెల రిటైల్‌ధరలను మరింత తగ్గించడంపై చర్చించారు. ప్రధాన ఎడిబుల్ ఆయిల్స్ యొక్క ఎంఆర్‌పి లీటరుకు రూ.8-12 తగ్గేలా చూసుకోవాలని, తక్షణమే అమల్లోకి వచ్చేలా చూడాలని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా రికార్డ్



**ముంబై, జూన్ 10:** డిజిటల్ చెల్లింపుల్లో ఇండియా టాప్‌లో నిలిచింది. రికార్డు కలెక్షన్స్‌తో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. 2022 సంవత్సరంలో 89.5 మిలియన్ల డిజిటల్ లావాదేవీలతో భారత దేశం ఐదు దేశాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. అంతేకాకుండా మొత్తం నాలుగు దేశాల లావాదేవీలను కలిపిన దాని కంటే ఎక్కువగా ఉండడం విశేషం. ఈ డేటా ప్రకారం 2022 సంవత్సరంలో భారత దేశం గ్లోబల్ రియల్ టైమ్ చెల్లింపులలో 46శాతం వాటాను సొంతం చేసుకుంది. భారత దేశంలో డిజిటల్ చెల్లింపు లావాదేవీలు ఇతర నాలుగు ప్రముఖ దేశాలతో కలిపిన దానికంటే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. డిజిటల్ చెల్లింపు ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం ఆధిపత్యం కొనసాగిస్తోందని ట్వీట్ చేసింది. ఈ జాబితాలో 29.2 మిలియన్లతో బ్రెజిల్ రెండో స్థానంలో, చైనా 17.6 మిలియన్ల లావాదేవీలతో మూడో స్థానంలోనూ నిలిచాయి. ఇక 16.5 మిలియన్లతో 4వ స్థానంలో థాయిలాండ్ ఉండగా, దక్షిణ కొరియా 8మిలియన్ల లావాదేవీలో అయిదో స్థానంలో నిలిచినట్లు డేటా పేర్కొంది.

# టాటామోటార్స్ షేర్లకు భారీ డిమాండ్




**ముంబై, జూన్ 10:** టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి (డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్) దాఖలు చేసిన తర్వాత టాటా మోటార్స్ షేర్లు పెరుగుతూ వస్తున్నాయి. ఐటి కంపెనీ టాటా టెక్నాలజీస్ ఐపిఒ కోసం డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసి సరిగ్గా మూడు నెలలైంది. ఈ మూడు నెలల్లో, టాటా మోటార్స్ షేర్ ధర ఒక్కో షేరుకు రూ.430 నుంచి రూ.562కు చేరింది. దాదాపు 30 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదుచేసింది. టాటా టెక్నాలజీస్ ఐపిఒ వచ్చే వరకు టాటా మోటార్స్ షేర్లు పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ద్వారా వచ్చే నిధులతో టాటా మోటార్స్ బ్యాలెన్స్ బలోపేతం అయ్యే అవకాశం ఉందని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ అవినాష్ చెప్పారు. టాటా గ్రూప్ చాలా కాలంగా నిర్మించుకున్న బలమైన బ్రాండ్ ఇమేజ్ ఉన్నందున టాటా టెక్నాలజీస్ ఐటిపిలో ప్రైమరీ, సెకండరీ మార్కెట్ రెండూ బుల్లిష్‌గా కనిపిస్తున్నాయని కూడా తెలిపారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభించిన తర్వాత మార్కెట్ బలమైన త్రైమాసిక సంఖ్యలను ఆశిస్తున్నందున టాటా మోటార్స్ షేర్లలో అప్‌ట్రెండ్ కొనసాగవచ్చని ఆయన అన్నారు. టాటా టెక్నాలజీస్ తన ఐపిఒ కోసం 9 మార్చి 2023న సెబికి డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. 9.571 కోట్ల షేర్లను విక్రయించడానికి, దాని పెయిడ్-అప్ షేర్ కేపిటల్‌లో దాదాపు 23.6శాతాన్ని ఆఫర్ ఫర్ సెల్ ద్వారా విక్రయించనుంది. టాటా టెక్నాలజీలో టాటా మోటార్స్‌కు 74.69 శాతం వాటా ఉంది. ఆల్ఫా టిసి హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిడెట్, టాటా కేపిటల్ గ్రోత్ ఫండ్-1 వరుసగా 7.26శాతం, 3.63శాతం వాటాలను కలిగి ఉన్నాయి. టాటా టెక్నాలజీస్ ఐపిఒ ఎప్పుడు తీసుకొస్తారో ఇంకా ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అయితే చాలా రోజుల తర్వాత టాటా గ్రూప్ నుంచి ఐపిఒ రావడంతో పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ ఉండే అవకాశంఉంది. టాటాగ్రూప్ నుంచి చివరగా టిసిఎస్ ఐపిఒ వచ్చింది.

# ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు




**ముంబై, జూన్ 10:** అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల స్మాల్ క్యాప్ ఫండ్స్ మంచి ప్రాచుర్యం పొందాయి. మే లో ఈక్విటీ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలో అత్యధిక స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం మ్యూచువల్ ఫండ్స్ స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి మే లో రూ.3,282.50 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లార్జ్‌క్యాప్, ఫ్లెక్సీ క్యాప్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కేటగిరీలు నికర అవుట్‌ఫ్లోలను చూసినప్పటికీ, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో ఇన్‌ఫ్లోలు పెరిగాయి. మొత్తం మీద ఈక్విటీఆధారిత పథకాలు మే లో రూ.3,240.30 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ప్రధానంగా స్మాల్ క్యాప్ స్కీమ్‌లలోని ఇన్‌ఫ్లోలు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. స్మాల్‌క్యాప్ రంగంలో స్టాక్‌లు గణనీయమైన దిద్దుబాటుకు గురయ్యారని, ఇప్పుడు ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌లలో చాలా మంది నాణ్యత గల స్టాక్‌లు అందుబాటులో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దిద్దుబాటు సమయంలో స్మాల్‌క్యాప్ ఫండ్‌లు, స్టాక్‌లు గణనీయంగా సరిచేశాయి. ఇప్పుడు స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో తగినంత విలువ ఉందని పెట్టుబడిదారులు భావించడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లో పెట్టుబడులు పెరిగాయి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. రాబోయే 3-4 నెలల వరకు పెద్దగా ప్రాఫిట్ బుకింగ్ జరగడం నాకు కనిపించడం లేదని, స్మాల్ క్యాప్ స్కీమ్‌లలో డబ్బు ప్రవాహం కొనసాగుతుందని కూడా ఆయన అన్నారు. గత కొన్ని నెలలుగా స్మాల్ క్యాప్‌ఫండ్స్‌కు డిమాండ్ ఉంది. ఏప్రిల్‌లో స్మాల్ క్యాప్ పథకాలు 2,182.44 కోట్ల రూపాయల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. ఇవి మార్చిలో 2,430 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. బెంచ్‌మార్క్ ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ దాదాపు 4.5శాతం లాభపడిన ప్పటికీ, 2022లో బిఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.8శాతం పడిపోయింది. ఇప్పటి వరకు కేలెండర్ ఇయర్‌లో సెన్సెక్స్ 3 శాతం కంటే కొంచెం పెరిగింది. స్మాల్‌క్యాప్ బేరోమీటర్ దాదాపు 8.5శాతం లాభపడింది.

# చాట్‌జిపిటి సవాల్‌కు టెక్ మహీంద్రా సిఇఒ రెడీ





**న్యూఢిల్లీ, జూన్ 10:** టెక్ ప్రపంచంలో ఇప్పుడు కృత్రిమ మేధపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. చాట్‌జిపిటి వచ్చిన తర్వాత ఈ రంగంలో పరిశోధనలు మరింత ఊపందుకున్నాయి. మైక్రో సాఫ్ట్, గూగుల్ సహా అన్ని కంపెనీలు తమ ఏఐ ప్రణాళికలను ప్రకటిస్తున్నాయి. ఈ తరుణంలో చాట్‌జిపిటిని అభివృద్ధి చేసిన ఓపెన్‌ఏఐ కంపెనీ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ఇండియా మాజీ ఉపాధ్యక్షుడు రంజన్ ఆనందన్ ఆల్ట్‌మన్‌ను ఓ ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. భారత్‌లో అంకుర సంస్థలకు అనువైన వాతావరణం ఉందని రంజన్ అన్నారు. వీటిలో ఏదైనా స్టార్టప్ చాట్‌జిపిటి తరహా 'ఫౌండేషనల్ మోడల్'ను అభివృద్ధి చేసే అవకాశం మీకేమైనా కనిపిస్తుందా? అని ఆర్ట్‌మన్‌ను రంజన్ ప్రశ్నించారు. దీనికి ఆయన బదులిస్తూ, ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేయడంలో తమతో పోటీ పడడం వృథా అని అభిప్రాయపడ్డారు. నిరాశజన ఫలితాలే అందుకుంటారంటూ ఒకరకంగా సవాల్ విసిరారు. పరోక్షంగా చాట్‌జిపిటి తరహా మోడల్స్‌ను అభివృద్ధి చేయడం భారత్ స్టార్టప్‌తో సాధ్యం కాకపోవచ్చునని వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా టెక్ మహీంద్రా సిఇఒ సి.పి.గుర్నానీ స్పందించారు. తమతో పోటీపడడం వల్ల భారత కంపెనీలు నిరాశాజనక ఫలితాలే అందుకుంటాయని ఆల్ట్‌మన్ అంటున్నారని అన్నారు. దీన్ని ఓ సిఇఒ విసిరిన సవాల్‌గా భావిస్తున్నానన్నారు. మరో సిఇఒనైన తాను ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నానని ట్వీట్ చేశారు. మరోవైపు రంజన్ ఆనందన్ కూడా ఆల్ట్‌మన్ వ్యాఖ్యలపై స్పందించారు. భారత పారిశ్రామికవేత్తలను ఎప్పటికీ తక్కువ అంచనా వేయొద్దని చరిత్ర చెబుతోందన్నారు.

# విస్తారా ఎయిర్‌లైన్స్‌కు యూనిఫాం కొరత



**ముంబై, జూన్ 10:** ప్రముఖ విమానయాన సంస్థ విస్తారా క్యాబిన్ క్రూ యూనిఫాంల కొరతను ఎదుర్కొంటోంది. మెటీరియల్ సరఫరాలో అనుకొని సమస్య కారణంగా క్యాబిన్ సిబ్బందికి సరిపడా యూనిఫాం అందుబాటులో లేదు. తాత్కాలికంగా కొంతమంది సిబ్బంది నలుపు రంగు యూనిఫాంను ధరిస్తున్నారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ మధ్య జాయింట్ వెంచర్ అయిన విస్తారా ఎయిర్‌లైన్ ఇటీవల కాలంలో తన విమానాల సంఖ్యతో పాటు సిబ్బందిని కూడా పెంచుకుంటుంది. రానున్న రోజుల్లో క్యాబిన్ సిబ్బందిలో కొందరు మా ప్రామాణిక వంకాయ యూనిఫామ్‌కు బదులుగా విస్తారా లోగోతో నలుపు రంగు ప్యాంటు, పోలో టీ షర్టులలో తమ విధులను నిర్వర్తించడాన్ని చూస్తారు అని ఎయిర్‌లైన్ ఒక ట్వీట్‌లో పేర్కొంది. విస్తారా సిఇఒ వినోద్ కణ్ణన్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10 విమానాలను అదనంగా చేర్చడంతో పాటు వెయ్యి మందికిపైగా ఉద్యోగులను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ 61 విమానాలు, 5,200 మంది సిబ్బందిని కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.